Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1471

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




| కాకినాడ KAKINADA | సంపుటి : 01 | సంచిక : 271 | ఆదివారం | నవంబర్ 16, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 01 | Issue No :271 | Sunday | 16 November 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakikinada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## భూములిస్తాం.. అభివృద్ధి తీర్చిదిద్దుతాం

- నాడు కియా కార్లు, స్పేస్, డ్రోన్ సిటీలు.. ఇప్పుడు రేమాండ్స్
- రేమాండ్ ప్రాజెక్టులకు శంకుస్థాపన, శ్రీసిటీలో కంపెనీల ప్రారంభోత్స సదస్సులో ముఖ్యమంత్రి
- రూ.1201 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేసే రేమాండ్ ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపన
- శ్రీసిటీలో 5 కంపెనీలను ప్రారంభించిన ముఖ్యమంత్రి
- శ్రీసిటీలో ఏర్పాటు చేసే 12 కంపెనీలతో సీఎం సమక్షంలో ఎంఓయూలు కుదర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు 2లో..





# కల్తీ నెయ్యి కథ కూటమి ఎమ్మెల్యేలకు చుట్టుకోనుందా..?









## టీటీడీ బోర్డు సభ్యులు, పర్చేజ్ కమిటీ సభ్యుల పాత్రపై విచారణ ఉంటుందా...!

(ముత్యాల పవన్ కుమార్

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి) : ఏడుకొండల స్వామి పవిత్రతకు భంగం కలిగించేలా విశ్వ వ్యాప్త ప్రచారంలో ఉన్న లడ్డు లో వాడిన కల్తీ నెయ్యి వ్యవవహారాలు ఒక్కొక్కరికి మెడకు ఉచ్చు. బిగియనుందా అంటే అవుననే సమాధానం వస్తోంది.సనాతన ధర్మాన్ని పరిరక్షణ కొరకు ఆర్ ఎస్ ఎస్ భావజాలం అణువణువునా నింపుకున్న రాజయోగి నరేంద్రుడు ప్రధాని గా ఉండగా ,ఎన్డీఏ కూటమి, కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరని కరుణ కటాక్షం తో మరో జన్మ ఎట్టి నవ్యాంధ్ర ప్రదేశ్ ప్రజల ఆశయ సాధనకు అనుక్షణం ఆరాటపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో సనాతన ధర్మాన్ని కించపరిస్తే సహించేది లేదంటున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల పరిపాలనలో ఏడుకొండల వాడి లడ్డు ప్రసాదం కల్తీ వ్యవహారం యావన్మంది

- మంత్రి పార్థసారథి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతికి పిలుపు వస్తుందా..?
- సిట్ విచారణ లో వాస్తవాలు వెల్లడి అవుతాయా...
- సిట్ పై కూటమి ప్రభుత్వ ప్రభావం ఉంటుందా ..
- నిష్పక్షపాత విచారణ కొనసాగితే...
- కల్తీ పాత్రల పై కూకటి వేళ్ళతో బైటికి వస్తుందా...
- ఏడు కొండల వాడికే ఎందుకిలా జరిగిందో...

2 పేజీలో..

భక్త లోకాన్ని బాధ పెట్టిస్తోంది. నిజంగా అలాంటి జరిగిందని సిట్ పూర్తి స్థాయిలో నిజ నిజాలు బైటికి తీస్తే అంతకంటే ఈ భూమండలం మీద అంతకంటే దుర్మార్గం ఇంకొకటి లేదని ఘంటా పథంగా చెప్పాల్సిందే .అయితే ఇదంతా ఒక ఎత్తయితే ఇక్కడ ప్రధానంగా కూటమి ప్రభుత్వానికి కూడా ఒక సవాల్ ఎదురుకాక తప్పదేమో అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది.

# ఇంధన రంగంలో సైబర్ రక్షణ అత్యవసరం



- ఏఐ ద్వారా విద్యుత్ పంపిణీ, సరఫరా నష్టాలు తగ్గించే చర్యలు - ఎక్కడికక్కడే విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు
- ప్రజలకు లబ్ది కలిగేలా విద్యుత్ వ్యవస్థలను తీర్చిదిద్దుతాం
- సెంటర్ ఫర్ ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్-CECRC ఏర్పాటుపై ఎంఓయూ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ఇంధన భద్రత, టెక్నాలజీ వినియోగం కోసం CECRC ఏర్పాటుకు ఎంఓయూ కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- సీఎం చంద్రబాబు సమక్షంలో వరల్డ్ ఎకనమిక ఫోరంతో రాష్ట్రం కీలక ఒప్పందం
- తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తే లక్ష్యంగా పని చేస్తున్నాం: మంత్రి నారా లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్టణం :

ఇంధన భద్రత కోసం మెరుగైన రక్షణ విధానాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదే సమయంలో టెక్నాలజీని వినియోగించి... ప్రజలకు లబ్ది కలిగేలా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలు ఉండాలని అభిప్రాయపడ్డారు. శనివారం సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా ఇంధన భద్రత, విద్యుత్ రంగంలో అధునాతన టెక్నాలజీ వినియోగం కోసం రాష్ట్ర ప్రభుత్వం వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో ఒప్పందం కుదుర్చుకుంది.

2 లో

సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటుపై WEFతో ప్రభుత్వం ఎంఓయూ చేసుకుంది. సీఎం చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...'ఇంధన రంగంలో అవసరమైన సైబర్ రక్షణ వ్యవస్థలను కూడా తయారు చేసుకోవాలి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు WEF ముందుకు రావడం సంతోషం. ప్రపంచం అంతా గ్రీన్ ఎనర్జీ వినియోగం గురించే ఆలోచన చేస్తోంది.




## ఎర్ర చందనం రక్షణకు సంకల్పం తీసుకుందాం

### అమూల్యమైన సంపదను భావి తరాలకు అందించాలి

- గత ప్రభుత్వ హయాంలో వన సంపదనూ వదల్లేదు
- లక్షలాది ఎర్రచందనం చెట్లను నరికేశారు
- అక్రమ రవాణా నిరోధానికి డ్రోన్లతో పహారా
- ఎర్ర చందనం ద్వారా వచ్చే ఆదాయంలో నిర్దేశిత శాతం ఎర్ర చందనం వనాల అభివృద్ధి, సంరక్షణకు కేటాయింపు
- ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక ప్రత్యేక టాస్క్ ఫోర్సుకు జీవం
- పోలీసు-అటవీ శాఖల సమన్వయం ప్రధానం
- ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధంపై అటవీ అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

'ఎర్రచందనం అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సంపద. పర్యావరణపరంగానూ, ఆధ్యాత్మికంగానూ, ఆర్థికంగానూ దీనికి ఉన్న ప్రాధాన్యం అపారమైంది. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలి. ఎర్ర చందనం విక్రయాల ద్వారా సమకూరే ఆదాయంలో నిర్దేశిత శాతం ఎర్ర చందనం విత్తనాలు జల్లడం, ఎర్ర చందనం వనాలు అభివృద్ధి, సంరక్షణకు కేటాయించే ఆలోచన చేస్తున్నాము' అని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.



2 పేజీలో..

శేషాచలం అడవుల నుంచి ఒక్క ఎర్రచందనం దుంగ కూడా అక్రమంగా బయటకు వెళ్లకూడదనీ, దీని కోసం ఓ పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు.



## నేడు విజయవాడకు సుప్రీంకోర్టు

- సీజేఐ జస్టిస్ గవాయ్ రాక
- భారత రాజ్యాంగంపై ప్రసంగం

విజయవాడ, ప్రజాభూమి ప్రతినిధి :

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదివారం విజయవాడకు రానున్నారు. ఉదయం 11 గంటలకు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని 'ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ ఎట్ 75 ఇయర్స్' అనే అంశంపై ప్రసంగిస్తారు.

- మిగతా 2లో..



# అయ్యో ఖాకీలు

(వల్లిపి విద్యాసాగర్ ప్రజాభూమి రీజనల్ బ్యూరో తిరుపతి) :

రెండు వర్గాలు పంతాలు మధ్య నలిగిపోతున్న ఖాకిలు పరిస్థితులు తెలుసుకునే ముందు ఓ చిన్న పొడుపు కథ తెలుసుకుందాం పూర్వకాలంలో మిక్కిలి ఈశ్వరుడు భక్తి కలిగిన ఒక కప్ప శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అని ఎంతో శివ భక్తి కలిగిన నన్ను ఆ పరమశివుడే కాపాడుతాడని చాలా ధీమాగా బ్రతికేది. అలాంటి సమయంలో శివుడు మెడలో ఉండే నాగుపాము జాతికి చెందిన ఒక పాము తన ఆకలి తీర్చుకోవడానికి ఈ కప్పని వేటాడి మింగ పోయింది. ఆ సమయంలో కప్ప శివ నువ్వే దిక్కు నన్ను కాపాడు అని ఆ పరమశివుడిని శరణు కోరింది.కానీ పరమశివుడు వదలమంటే తనకి ఎంతో ఇష్టమైన పాముకి కోపం కరవమంటే తన భక్తుడైన కప్పకి పాపంలా ఆ పరమశివుడికి ఏమి చెప్పలేని పరిస్థితి ఏర్పడింది.

2 పేజీలో..



- అధికార పార్టి రెండు వర్గాల మధ్యలో పోలిసులు నిందలు పాలు
- వదలమంటే పాముకు కోపం కరవమంటే కప్పకి పాపం
- ఇసుక తోలకం అడ్డుకున్న ఒక వర్గం
- సిసి రోడ్డుకు తోలకం అడ్డుకున్నారు అంటూ మరో వర్గం పోలిసులకు పిర్యాదు
- ఉచిత ఇసుక అది కాకుండా సిసి రోడ్లకు తోలకం
- గ్రామస్థులకు నచ్చ చెప్పిన పోలిసులు
- పోన్ లో పోలిస్ అధికారితో రెచ్చగొట్టే విధంగా మాట్లాడి రికార్డ్ చేసిన ఆ వర్గం
- రెండు వర్గాలు పంతాలకు వెళ్ళి అధికారులకు అగచాట్లు



## ఎన్నికల కమిషన్ ప్రతిష్ట దిగజారింది : స్టాలిన్

చెన్నై : భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ) ప్రతిష్ట దిగజారిందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వ్యాఖ్యానించారు. బీహార్ ఎన్నికల ఫలితంపై ఆయన శనివారం ఎక్స్‌లో స్పందించారు. ఈ ఫలితం ఇసిఐ దుష్ప్రవర్తన మరియు నిర్లక్ష్యపు చర్యలను కప్పిపుచ్చలేదని అన్నారు. "ఇసిఐ ఖ్యాతి దిగజారింది. ఈ దేశ పౌరులు సమర్థవంతమైన మరియు మరింత నిష్పాక్షికమైన ఇసిఐకి అర్హులు. ఓటమిపాలైన వారిలో కూడా విశ్వాసాన్ని నింపేలా ఇసిఐ ఉండాలి " అని పేర్కొన్నారు.

- మిగతా 2లో..

# సంపాదకీయం

## రాహుల్ రాజకీయ అపరిపక్వత



బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పులో విపక్షం పట్ల విముఖత ప్రతిబింబించింది. అధికార కూటమికి 202 సీట్లు లభించడం అన్నది లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ప్రతిపక్ష కూటమి మహాగర్ బంధన్‌కు కేవలం 35 సీట్లు మాత్రమే లభించం ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించినా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. ప్రక్రియ మొత్తం తప్పుగా సాగిందన్నారు. బిహార్ ఎన్నికల వార్తలు, ఎన్నికల పరిణామాల విశ్లేషణలు, కథనాలు నివేదించడంలో మీడియా ఎప్పటికప్పుడు వివరిస్తున్నా రాహుల్ మాత్రం మాయలో న ఉంచి బయటపడడం లేదు.

కులాభిమానాల ప్రాతిపదికన ప్రజలు ఓటు వేస్తారనడానికి లేదు. నితీశ్ కుమార్‌కు నష్టదాయకమయ్యేలా ప్రభుత్వ వ్యతిరేకత కనిపించలేదు. జన్ సురాజ్ నాయకుడు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నాలు కూడా ఫలించలేదు. అయితే ఓటర్లు ఆయన్ను కొత్తగా రంగంలోకి వచ్చిన నాయకుడు గా మాత్రమే పరిగణించారు. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజల విషయాలను ప్రస్తావించడంలో కరాహుల్ విఫలం అయ్యారు. ఇరవై సంవత్సరాల నితీశ్ కుమార్ ప్రభుత్వ పాలనను కూడా గుర్తు చేసుకున్నారు. అయితే అనేక రంగాలలో నితీశ్ పాలనా తీరును కూడా ప్రజలు గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బిహారీలు ఓటు వేసిన తీరుతెన్నులకు ఎవరూ సహేతుకమైన వివరణ ఇవ్వలేకపోతున్నారు. బిహార్ ప్రజలను ఒక ప్రత్యామ్నాయ దార్శనికతతో ఉత్తేజితులను చేయడంలోను, మార్పునకై ఒక ప్రగాఢ ఆకాంక్షను వారి మనసుల్లో నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ఓటర్లను పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చేలా కార్యకర్తలను పురిగొల్పకపోతే ప్రయోజనమేముంది. బిహార్‌లో భారతీయ జనతాపార్టీకి, జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి అటువంటి సంస్థాగత దన్ను ఉన్నదని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తిరుగులేని రీతిలో రుజువు చేశాయి. ఎన్నికలు సమీపించిన తరుణంలో బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇకపోతే హామీలు కూడా బాగా పనిచేశాయి. రూ.10వేల నగదు బదిలీ ఓటర్లకు లంచంగా ఇవ్వడమే, సందేహం లేదు. అధికార కూటమి అనేక హామీలు ఇచ్చింది. కొత్త ప్రభుత్వం ఆ వాగ్దానాలు అన్నిటినీ నెరవేరుస్తుందా? చూడాలి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మహిళలు, అత్యంత వెనుకబడిన వర్గాల ఓట్లు పెద్ద ఎత్తున పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో పురుషులతో (62.8) పోలిస్తే ఓటేసిన మహిళల శాతం (71.6) దాదాపు 9 శాతం ఎక్కువ. ఏవీటిలో ఎక్కువ శాతం ఎన్డీయే కూటమి అభ్యర్థులకే పడ్డాయి.

ముఖ్యంగా.. ఎన్నికలకు ముందు ఆగస్టు 29న నితీశ్ సర్కారు ప్రకటించిన 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను గేమ్ చేంజర్‌గా చెప్పొచ్చు. ఆ పథకం కింద.. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు వ్యాపారం చేసుకోవడానికి సీడ్‌మనీ కింద రూ.10 వేలు చొప్పున పంపిణీ చేశారు. 1.4 కోట్ల మంది బిహారీ మహిళలకు ఈ సొమ్ము సరిగ్గా ఎన్నికలకు ముందు అందింది. అలాగే.. బాలికలకు ఉచిత విద్య, సైకిళ్లు, యూనిఫారాల వంటి పథకాలు, వితంతు పింఛన్ల పెంపు వంటి పథకాలతో మహిళల ఓట్లు పెద్ద ఎత్తున ఎన్డీయేకిపడ్డాయి. ముస్లింలు, యాదవుల(ఎంవై) ఓట్లపై కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి గట్టిగా నమ్మకం పెట్టుకుంటే.. వారికి దీటుగా ఎన్డీయే కూటమి మహిళలు-ఈబీసీలు మంత్రాన్ని పఠించింది. బీజేపీ ఒకవైపు సంప్రదాయ అగ్రకులాలవారి ఓట్లపై దృష్టి సారించగా.. జేడీయూ కుర్మీలు, ఈబీసీల ఓట్లపై దృష్టి సారించిందిమరోవైపు.. కూటమిలోని లోక్‌జనశక్తి, రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందుస్థానీ అవామ్ మోర్చా పార్టీలు దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లను రాబట్టడంలో కీలకపాత్ర పోషించాయి. సీమాంచల్ ప్రాంతంలో ముస్లింల ఓట్లు అత్యధికంగా మజ్లిస్ పార్టీకే పడ్డాయి. ముస్లిం ఓట్లలో చీలిక.. మహాగఠ్‌బంధన్ కు బలమైన పట్టున్న ప్రాంతాల్లో కూడా ఓటమికి కారణమైంది. ఆర్జేడీకి కోర్ ఓట్ బ్యాంకు అయిన యాదవుల ఓట్లు సైతం ఈసారి చీలి.. కొందరు ఎన్డీయేవైపు మొగ్గుచూపినట్టు సమాచారం.

తొలగని జంగిల్‌రాజ్ భయం: బిహార్ ఓటర్లలో చాలామందికి.. ఒకప్పటి జంగిల్ రాజ్ భయం ఇంకా తొలగిపోలేదు. బిహారీలనగానే ఇతరప్రాంతాల్లో ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి ఉండేదని.. నితీశ్ పాలనతో ఆ మరక పోయి, బిహార్‌ను గౌరవంగా చూస్తున్నారనే భావన చాలా మంది బిహారీల్లో ఉంది.

ఎప్పటిలాగానే ఈసారి కూడా బిహార్‌లో మోదీ మ్యాజిక్ కొనసాగింది. ఆయన సభలు, సంక్షేమ పథకాలు.. తటస్థంగా ఉన్న ఓటర్లను ఎన్డీయే వైపు సంఘటితం చేయడంలో కీలకపాత్ర పోషించాయి. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 13 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పట్నాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. చొరబాటుదారులకు ఆర్జేడీ-కాంగ్రెస్ మద్దతు ఉందని.. ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దోచుకుతిన్నాయని, ఆటవిక పాలన కొనసాగించాయని పదేపదే గుర్తుచేశారు. రాష్ట్రంలోని పెద్దలందరూ ఆర్జేడీ పాలనలో సాగిన అరాచకాల గురించి ఈ తరం యువతకు తెలపాలని పిలుపునిచ్చారు. దీనిపై విస్తృతంగా జరిగిన చర్చ ఓటర్లపై బాగా ప్రభావం చూపింది. ఇవన్నీ విశ్లేషించని రాహుల్ తనదైన ర ఈతిలో విమర్శలు చేయడం ఆయన రాజకీయ అపరిపక్వతను సూచించింది.

# కల్తీ నెయ్యి కథ కూటమి ఎమ్మెల్యేలకు చుట్టుకోనుందా..?


మొదటి పేజీ తరువాయి


**అదేమిటంటే..** వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన కల్తీ నెయ్యి కుంభకోణం లో, అప్పటి టీటీడీ బోర్డు సభ్యులైన ప్రస్తుత టీడీపీ మంత్రి కొలుసు పార్థసారథి, టీడీపీ మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ల ను త్వరలో "సిట్" పిలవటం ఖాయమని, మాజీ ఇన్ ఛార్జ్ ఈవో ఏ వి ధర్మారెడ్డి ఇచ్చిన స్టేట్మెంట్ బట్టి స్పష్టమవుతోంది. ఈ ఇద్దరు అప్పుడు వైసిపి లో ఉండటమే కాకుండా, టీటీడీ బోర్డు సభ్యులు గా కూడా నియమింప బడ్డారు.. అంతే కాకుండా పర్చేజ్ కమిటీ సభ్యులుగా కూడా పనిచేసారు.. కల్తీ నెయ్యి ను సరఫరా చేసిన కంపినీల ఎంపిక లో కూడా వీరిద్దరు సభ్యులే.. ప్రస్తుతం ధర్మారెడ్డి , నెల్లూరు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి కి సంబంధించిన ఒక కంపినీలో పెద్ద పోస్టులో పనిచేస్తున్నారట..!అప్పటి టీటీడీ బోర్డు సభ్యురాలు, అప్పటి టీటీడీ పర్చేజ్ కమిటీ సభ్యురాలైన ప్రస్తుత టీడీపీ మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి స్వయాన భార్య. అప్పట్లో ఈ భార్యభర్తలు వైసిపి లో అగ్రస్థానంలో వున్నారు. కల్తీ నెయ్యిని సరఫరా చేసిన కంపెనీ ల ఎంపిక లో, మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ల పాత్ర ఎంత వరకు వుందో "సిట్ " విచారిస్తే గానీ బయట పడదు.. అప్పట్లో నెయ్యి సరఫరా చేసే కొత్త కంపినీల ఎంపికను, అప్పటి టీటీడీ పర్చేజ్ కమిటీ సిపార్సులు ఏమిటో, సిట్ తేల్చాల్సిందే.. అప్పట్లో కొత్త కంపినీ ల ఎంపిక పై పర్చేజ్ కమిటీ సమావేశం జరిగిందా??.. ఈ కమిటీ లో ఈ ఇద్దరు తో పాటు,ఇంకా ఎంత మంది టీటీడీ బోర్డు సభ్యులు వున్నారు.. ఇవన్నీ బయట పడాలంటే " సిట్ " అధికారులు జరిపే విచారణ లో మాత్రమే సాధ్యపడుతుంది.. అప్పటి టీటీడీ అదనపు ఈవో ఏవి ధర్మారెడ్డి ఏ మన్నా,అప్పటి పర్చేజ్ కమిటీ పాత్ర పై"సిట్ " అధికారులు కు చెప్పారా?? అసలు ఈ విషయం పై "సిట్ " అధికారులుకు అవగాహన ఉందా?? వారి దృష్టికి ఎవ్వరైన తీసుకెళ్ళారా?? ఇదంతాకూడా త్వరలో సిట్ విచారణలో తేల నుంధి!

# ఎర్ర చందనం రక్షణకు సంకల్పం తీసుకుందాం

వ్యవస్థలన్నీ సమన్వయంతో పని చేస్తే అక్రమార్కుల ఆటకట్టించడం అసాధ్యం కాదన్నారు.

ఎర్రచందనం అక్రమ రవాణాను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకొన్న కింగ్ పిన్స్ ను చట్టం ముందు నిలపడానికి ప్రత్యేక బృందాలను పోలీసు-అటవీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెట్లను నరకడానికి వస్తున్న కూలీలు, మేస్త్రీలు, సూపర్ వైజర్లు, గోదాము కీపర్లు వంటి కిందిస్థాయి వారిని గుర్తించి, వారికి చట్టంపై అవగాహన కల్పించి కౌన్సిలింగ్ చేసి, ఇతర ఉపాధి మార్గాలు చూపించాల్సిన అవసరం ఉందన్నారు. పవన్ కళ్యాణ్ శనివారం మధ్యాహ్నం అటవీశాఖ ఉన్నతాధికారులతో ఎర్ర చందనం పరిరక్షణ, అక్రమ రవాణా నిరోధానికి ఉన్న మార్గాలపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "2015లో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం చొరవ తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పట్లోనే దీని కోసం ప్రత్యేకంగా ఆలోచించి రెడ్ సాండర్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్సును ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేశారు. కార్యకలాపాలను విస్తృతం చేశారు. ఐజీ స్థాయి అధికారిని టాస్క్ ఫోర్స్ కు నియమించి, అటవీ-పోలీసు అధికారులతో ప్రత్యేకంగా దళం ఏర్పాటు చేయించి ముందుకు వెళ్లారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత టాస్క్ ఫోర్సును ఓ పద్ధతి ప్రకారం నిర్వీర్యం చేశారు. తత్ఫలితంగా అక్రమ రవాణాకు ద్వారాలు తెరిచినట్లయింది. ఫలితంగానే 2019-24 మధ్య లక్షలాది ఎర్రచందనం చెట్లను నరికి అక్రమంగా తరలించారు. నేను ఇటీవల సందర్శించిన తిరుపతిలోని 8 గోదాముల్లో 2,63,267 ఎర్రచందనం దుంగలున్నాయి. కేవలం పట్టుబడిన దుంగలను బట్టి చూస్తేనే సుమారు 2 లక్షల చెట్లు నరికినట్లు అర్థమవుతోంది. మరి అక్రమ మార్గాల్లో ఎన్ని లక్షల చెట్లను నరికివేశారో ఊహకు అందటం లేదు.

ఎర్రచందనం అనేది పర్యావరణహితమైన చెట్టు. అత్యంత పటిష్టంగా శేషాచలం అడవుల్లో మాత్రమే పెరిగే అరుదైన వృక్షం. ఇక నుంచి ఎర్రచందనం ఒక్క దుంగ కూడా బయటకుపోకుండా చేయాలి. దీనికి మన ముందున్న దారులన్నీ వినియోగించుకుందాం. మళ్లీ టాస్క్ ఫోర్సుకు జీవం పోసి, అక్రమ రవాణా నిరోధించే ప్రణాళికపై ముఖ్యమంత్రి తో మాట్లాడుతాను. స్మగ్లర్లపై పెట్టిన కేసుల్లోనూ న్యాయస్థానాల నుంచి వేగంగా తీర్పులు రావడం శుభసూచకం. అటవీ శాఖ సిబ్బంది ఎర్ర చందనం సంరక్షణను ఒక సంకల్పంలా తీసుకోవాలి.

**కేంద్ర సాయంతో ఎర్రచందనం వెనక్కు వస్తోంది**

వైసీపీ హయాంలో అంతర్రాష్ట్ర ఒప్పందాలను పట్టించుకోలేదు. ఫలితంగా ఎర్రచందనం సరిహద్దులు దాటి వేర్వేరు ప్రాంతాల్లో పట్టుకున్నా, దాన్ని వెనక్కు తీసుకురాలేకపోయారు. ఇటీవల కర్ణాటకకు వెళ్లినపుడు రూ.140 కోట్ల ఎర్రచందనం వారు పట్టుకొని, అమ్ముకున్నట్లు చెప్పడం నన్ను ఆలోచింప చేసింది. అంతర్రాష్ట్ర ఒప్పందాలను పటిష్టంగా అమలు చేసి ఉంటే, ఆ సంపద మనకు దక్కేది. ఈ అంశంపై కేంద్ర అటవీశాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ తో చర్చించాను. కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. మన రాష్ట్రం నుంచి అక్రమంగా రవాణా అయిన ఎర్రచందనం దుంగలు దేశంలో ఎక్కడ దొరికినా మనకు చెందేలా ప్రత్యేకంగా ఆదేశాలను ఇప్పించాం. దీంతోనే ఇటీవల గుజరాత్ లో 5 టన్నులు, తమిళనాడు, రాజస్థాన్ ప్రాంతాల్లో 7 టన్నులు, కర్ణాటకలో 6 టన్నులు, ఢిల్లీలో 10 టన్నులు సీజ్ చేశాం. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే నేపాల్ లో ఉన్న 173 టన్నుల ఎర్రచందనం తిరిగి రాష్ట్రానికి రప్పించే ప్రక్రియ మొదలైంది. దీంతోపాటు వివిధ రాష్ట్రాల్లో 2019-24 ప్రాంతాల్లో పట్టుబడిన 407 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం కూడా తిరిగి రప్పించే ప్రయత్నం చేస్తున్నాం.

**సాంకేతికతకు తోడు మానవ కృషి అవసరం**

ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి అందుబాటులో ఉన్న సాంకేతిక వినియోగానికి తోడు సిబ్బంది కృషి చాలా అవసరం. టెక్నాలజీతోపాటు సంకల్పం తోడైతేనే ఎర్రచందనం అక్రమ రవాణాను నిరోధించగలం. పోలీసు-అటవీ అధికారుల ఆధ్వర్యంలో నిరంతరం ఎర్రచందనం స్మగ్లింగు జరిగే అవకాశం ఉన్న ఎగ్జిట్, ఎంట్రీ పాయింట్ల వద్ద థర్మల్ డ్రోన్లతో నిఘాను పెంచాలి. అటవీ చెక్ పోస్టులను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు సీసీ కెమెరాలను అమర్చి, నిత్యం పర్యవేక్షణ చేయాలి. సరికొత్త బ్యారికేడ్లను చెక్ పోస్టుల వద్ద అమర్చి, బేస్ క్యాంపులు, వాచ్ టవర్లలో గస్తీ ముమ్మరం చేయాలి.

వన సంరక్షణ సమితి వాలంటీర్ల ఆధ్వర్యంలో చైతన్య సదస్సులను శేషాచలానికి ఆనుకొని ఉన్న అన్ని గ్రామాల్లో నిర్వహించాలి. గ్రామస్థులకు అక్రమ రవాణా నిరోధానికి సహకరించాలని ప్రత్యేక సదస్సుల ద్వారా విన్నవించాలి. పాత కేసుల్లో ఉన్న వారి వివరాలను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని, వారి కదలికలను రికార్డు చేయాలి. ఎర్రచందనం కేసుల పరిష్కారానికి వేగం పెంచాలి. 60 రోజుల్లోగా ఛార్జిషీటు దాఖలు చేయాలి. ఆర్మ్డ్ బేస్ క్యాంపులను విస్తృతం చేయాలి. ఎక్కువగా అక్రమ రవాణా జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక కూంబింగ్ లను నిర్వహించాలి. అడవిలో ఎలాంటి అలికిడి, అలజడి గుర్తించినా, రక్షణ దళాలు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలి. అక్రమార్కుల ఆట కట్టించాలి. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధం విషయంలో సమన్వయం అనేది ప్రధానం. పోలీసు-అటవీ అధికారులు ఈగోలకు తావు లేకుండా జాతి సంపదను రక్షించాలనే అంకిత భావంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. ఇంటి దొంగలను ఈశ్వరుడు కూడా పట్టలేడు కాని ప్రత్యేక నిఘా ద్వారా వారిని పట్టుకుంటాం. ప్రత్యేక ఇంటిలిజెన్స్ ఏర్పాటు చేసి, సమాచారాన్ని అక్రమార్కులకు చేరవేసేవారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.

## నేడు విజయవాడకు సుప్రీంకోర్టు

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో సీఎం చంద్రబాబు కూడా పాల్గొననున్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, పలువురు న్యాయవాదులు పాల్గొంటారు.

## ఎన్నికల కమిషన్ ప్రతిష్ఠ దిగజారింది : స్టాలిన్

నితీష్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు. ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్ మరియు ఇతర కూటమి నేతలు అవిశ్రాంతంగా ప్రచారం నిర్వహించారని ప్రశంసించారు. ఈ ఫలితంతో ఇండియా కూటమి ఎంతో నేర్చుకోవాలన్నారు. సంక్షేమాలు, సామాజిక, సైద్ధాంతిక సంకీర్ణాలు, స్థిరమైన ప్రచారంపై ఎన్నికల ఫలితాలు ఆధారపడి ఉంటాయన్నారు. ఇండియా కూటమిలో అనుభవజ్ఞులైన రాజకీయ నాయకులు ఉన్నారన్నారు. భవిష్యత్తులో వచ్చే కొత్త రాజకీయ సవాళ్లను పరిష్కరించేందుకు వ్యూహాత్మక ప్రణాళిక వేయగలరన్నారు.




## అయ్యో ఖాకీలు

ఇలా తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం పోలీస్ అధికారుల పరిస్థితి వదలమంటే పాముకి కోపం కరవమంటే కప్పకి పాపంలా మండల పరిధిలోని వేటగిరిపాళెం ఇసుక పంచాయతీ పాము నోట్లు ఇరుక్కున్న కప్పల దావరించింది.

గత ప్రభుత్వంలో ఇసుక విషయంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పథకం ప్రవేశపెట్టింది. కానీ ఆ ఉచిత ఇసుక సూళ్లూరుపేట నియోజకవర్గంలో రెండు వర్గాల మధ్య పంతాలు దొరవారిసత్రం పోలీసులకు నిందలపాలు చేసిన పరిస్థితి ఏర్పడింది. వివరాల్లోకెళితే దొరవారిసత్రం మండల పరిధిలోని వేటగిరిపాళెం గ్రామం సమీపంలోని కళాంగి నది నుండి ప్రజలు వారి ఇంటి కట్టడాలు కోసం, సిసి రోడ్లు నిర్మిస్తున్న కొందరు కాంట్రాక్టర్లు ఉచిత ఇసుకని తరలించి తీసుకుని వెళుతున్నారు. కానీ గత రెండు రోజుల నుండి దొరవారిసత్రం మండలం వేటగిరిపాళెం గ్రామంలో ఇసుక తరలింపు విషయంలో రెండు వర్గాల మధ్య వర్గ పోరు స్థానికంగా ప్రజలను ఒక వర్గం రెచ్చగొట్టి మరో వర్గం ఇసుక ట్రాక్టర్లను ఆపడంతో ఆ రచ్చ అటు ఇటు పోయి పోలీసుల మెడకు చుట్టుకుంది. వేటగారిపాళెం గ్రామ సమీపంలో కళాంగి నది నుండి సిసి రోడ్ల నిర్మాణం కొరకు అధికారి పార్టీ చెందిన ఒక కాంట్రాక్టర్ ఇసుక తరలించడంతో స్థానికంగా ఆ గ్రామంలో అనుచర వర్గం కలిగిన మరో అధికార పార్టీ వర్గం పంతాలకు వెళ్ళి వాళ్లే ఇసుక తరలించాలని, వారే ఇసుక దందా జరపాలని ఉద్దేశంతో మరో అధికారి పార్టీ వర్గం ఇసుక ట్రాక్టర్లను స్థానికులు సహకారంతో అడ్డుకున్నారు. ఆ రచ్చా అటు పోయి ఇటు పోయి దొరవారిసత్రం పోలీసుల వరకు చేరడంతో దొరవారిసత్రం పోలీసులు గ్రామానికి చేరుకుని గ్రామస్తులకు నచ్చచెప్పే ప్రయత్నాలు చేశారు. కానీ ఎలాగైనా మరో వర్గం ఇసుక తరలింపులను అడ్డుకోవాలని పంతం పట్టి ఉండడంతో విషయం పెద్దది చేయాలని ఫోటోలు తీసి మీడియాకు సమాచారం అందించి కావాలనే పోలీస్ అధికారితో రెచ్చగొట్టేలా మాట్లాడి ఆ రికార్డులను బయటపెట్టి వాళ్ళు అనుకున్నట్లు విషయం పెద్దది చేసి అధికారి పార్టీ మరో వర్గం తరలిస్తున్న ఇసుక తోలకం ఆపారు. కానీ సిసి రోడ్లకు ఉచిత ఇసుకని తీసుకుపోవడం అభ్యంతరం ఏమి కాదని గ్రామస్తులకు నచ్చజెప్పడానికి వెళ్లిన పోలీస్ అధికారులను ముద్దాయిలుగా మరో వర్గం చిత్రికిరించి అధికార పార్టీలో ఉన్న వాళ్ళ వర్గ పోరు మధ్యలో పోలీస్ అధికారులను లాగడం ఎంతవరకు సమంజసం అని స్థానికంగా చర్చ మొదలయ్యింది. అధికారి పార్టీ వర్గ పోరు మధ్య అధికారులు నలిగిపోతున్నారని నియోజవర్గ పరిధిలవర్గానికి ప్రస్తుతం వినిపిస్తున్న మాటలు.

**ఒక వర్గం ఇసుక వ్యాపారం కోసం రేపిన రచ్చ**

దొరవారిసత్రం మండలం వేటగిరిపాళెం గ్రామంలో అధికారి పార్టీకి చెందిన ఒక నాయకుడు వర్గం వారే ఇసుక వ్యాపారం చేసుకోవడానికి ఇసుక దందా నడపడానికి కావాలనే ఈ రచ్చ లేపి గందరగోళ పరిస్థితిని తీసుకుని వచ్చారని స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగానే ఆ వర్గానికి చెందిన పక్క మండల ఒక నాయకుడు పోలీస్ అధికారికి ఫోన్ చేసి రెచ్చగొట్టేలా మాట్లాడి ఆ మాటలు రికార్డ్ చేసి కావాలని విషయం పెద్దది చేసినట్టు వినికిడి. కానీ ఒక పోలీస్ అధికారితో అలా మాట్లాడడం సమంజసం కాదని నాయకులలో ప్రజలలో ప్రస్తుతం వినిపిస్తమాటలు. మాటలు

## ఇంధన రంగంలో సైబర్ రక్షణ అత్యవసరం

160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జిని ఏపీలో ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు చేసి వినియోగాన్ని పెంచగలిగాం. ఏఐ లాంటి టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు, సరఫరా వ్యయం తగ్గించాలి. అప్పుడే ఇంధన రంగంలో సుస్థిరత సాధ్యం అవుతుంది. వ్యవసాయం, వాణిజ్యం, పరిశ్రమలు, గృహాలు ఇలా అన్నిటికీ ఇలా ప్రతి రంగానికీ విద్యుత్ అవసరమే. ఈ మేరకు విద్యుత్ డిమాండ్ ను తట్టుకునేందుకు... మరింత విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా ప్రజలకు లాభాలు కల్గించేలా...మరింత మేలు జరిగేలా...ఎక్కడికక్కడే విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా విధానాలను కూడా తయారు చేసుకుంటున్నాం. ట్రాన్స్ మిషన్ నష్టాలను కూడా గణనీయంగా తగ్గించుకునేందుకు చర్యలు చేపట్టాం. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ప్రజలకు ప్రయోజనాలు కలిగేలా వ్యవస్థలు ఉండాలి. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద ఏపీలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టును వేగంగా చేపట్టాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**డేటా సెంటర్లకు విద్యుత్ తక్కువ ఖర్చులో ఇవ్వగలగాలి: నారా లోకేష్**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ..."ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి దిశగా దూసుకువెళ్తోంది. 6 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ విశాఖకు తీసుకురావాలని ఆలోచన చేశాం. ఇప్పుడది సాకారం అయ్యింది. ఇలాంటి డేటా సెంటర్లు వినియోగించే విద్యుత్ తయారు చేయటం ఓ సవాలు. అలాగే తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ తయారు చేయటం కూడా ముఖ్యమైన అంశం. అధిక ధరలకు విద్యుత్ ఉత్పత్తి చేసి డేటా సెంటర్లకు సరఫరా చేస్తే ఖర్చులు పెరిగిపోతాయి. అందుకే ఆధునిక టెక్నాలజీలపై ఆలోచన చేసిన సీఎం చంద్రబాబు వాటిని నిజం చేస్తున్నారు. సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియన్స్ సెంటర్ అనేది విద్యుత్ వ్యవస్థల రక్షణకు పనిచేస్తుంది. సీఎం ఆలోచన చేస్తే దానిని తక్షణం అమలు చేయాలని ఆదేశిస్తారు. అందుకే మంత్రులుగా మేమూ... అధికారులు అంతా వాటిని సాకారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను." అని లోకేష్ చెప్పారు.

**గ్రీన్ ఎనర్జీలో ఏపీకి భారీగా పెట్టుబడులు : మంత్రి గొట్టిపాటి**

ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... టెక్నాలజీ కోసం మాత్రమే కాకుండా... ఇంధన వ్యవస్థల రక్షణ కోసం **CECRC** ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపీ 160 గిగావాట్ల గ్రీన్ విద్యుత్ ఉత్పత్తి దిశగా భారీ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. ఈ సమయంలో విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యమని మంత్రి గొట్టిపాటి అభిప్రాయపడ్డారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జేరేమీ జర్గన్స్ మాట్లాడుతూ... ఏఐ ట్రాన్సిషన్ సమయంలో ఇంధన వ్యవస్థల భద్రత అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పారు. ఏపీలో ఇంధన భద్రత, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవటం అభినందనీయమని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తి, ఇంధన భద్రత విషయంలో భారత్‌లో వేగంగా నిర్ణయాలు జరుగుతున్నాయని... ఇలాంటి సమయంలో వ్యవస్థల రక్షణ అత్యంత కీలకమైన అంశమని వివరించారు. సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే ఈ తరహా కేంద్రాలు అవసరమవుతాయని జేరేమీ సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్ పాల్గొన్నారు.

# భూములిస్తాం..అభివృద్ధి తీర్చిదిద్దుతాం

**ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం:** శ్రీసిటీకి 6 వేల ఎకరాల భూమిని కేటాయించనున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అలాగే శ్రీసిటీని అభివృద్ధికి మోడల్ గా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు రెండో రోజైన శనివారం నాడు ముఖ్యమంత్రి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భాగస్వామ్య సదస్సు నుంచి రేమాండ్ ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. అలాగే శ్రీసిటీలోని ఏర్పాటైన 5 కంపెనీలను ప్రారంభించారు. దీంతోపాటే... శ్రీసిటీలో కంపెనీలను ఏర్పాటు చేసేందుకు వివిధ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకునే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."భారత దేశంలో అత్యుత్తమ పారిశ్రామిక టౌన్ షిప్ శ్రీసిటి. శ్రీసిటి నుంచే డైకెన్, ఇసుజూ, క్యాడ్బరీ లాంటి ప్రముఖ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రపంచానికి అందిస్తున్నాయి. వివిధ దేశాలకు చెందిన పరిశ్రమలు ఈ శ్రీసిటీ పారిశ్రామిక టౌన్ షిప్ కు రావాలి. ఇప్పటికే బెల్జియం, జపాన్, యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా లాంటి దేశాలకు చెందిన హెల్త్ కేర్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, మెడికల్ డివైసెస్ కంపెనీలకు రూ.8.87 లక్షల కోట్ల పెట్టుబడులకు అనుమతులిచ్చాం. గడచిన రెండు రోజులుగా రూ.13 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయి. మొత్తంగా గడచిన 18 నెలల్లోనే రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. త్వరలోనే శ్రీసిటీకి 6 వేల ఎకరాల భూమిని అందుబాటులోకి తెస్తాం. 50 దేశాలకు పైగా కంపెనీలు శ్రీసిటీ నుంచి పనిచేస్తాయి. 1.50 లక్షల మంది ఉద్యోగాలతో శ్రీ సిటీ అభివృద్ధి మోడల్ గా మారుతుంది. శ్రీసిటీ సమీపంలోనే ఎయిర్ స్ట్రిప్ నిర్మించే దిశగా ఆలోచన చేస్తున్నాం. ఉద్యోగ ఉపాధి అవకాశాలకు శ్రీ సిటీ తరహా మోడల్స్ మరిన్ని రావాల్సి ఉంది. ఒక సంస్థ తయారు చేసిన ఉత్పత్తులు మరో సంస్థకు ముడిసరుకుగా మారతాయి. దీంతో ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం దేశంలోనే తొలిసారిగా ఏపీ ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తోంది. పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనకు భారీ ప్రణాళికలు వేస్తున్నాం. 2028 నాటికి శ్రీ సిటినీ ఓ బెస్ట్ పారిశ్రామిక ప్రాజెక్టుగా మారుస్తాం."అని ముఖ్యమంత్రి అన్నారు.

**20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యాన్ని త్వరలోనే చేరుకుంటాం**

"రాయలసీమలో ఇప్పటికే చాలా పరిశ్రమలు వచ్చాయి. 2014-2019 మధ్యకాలంలోనే కియా కార్ల ఫ్యాక్టరీని తెచ్చాం. ఇక రాయలసీమ ప్రాంతంలోనే డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వంటివి ఏర్పాటు చేస్తున్నాం. ఏరోస్పేస్, డిఫెన్స్ కారిడార్లు వస్తున్నాయి. ఇప్పుడు అనంతపురం జిల్లాకు రేమాండ్స్ సంస్థ వచ్చింది.. పెట్టుబడులు పెడుతోంది. కియా దగ్గర్లోనే రేమాండ్స్ సంస్థ ఆటో కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంటును రేమాండ్స్ ఏర్పాటు చేయబోతోంది. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న లక్ష్యాన్ని వచ్చే 3-4 ఏళ్లలోనే చేరుకుంటాం. అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. 2027 నాటికి ప్రస్తుతం శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను ప్రారంభిస్తామని రేమాండ్ హామీ ఇచ్చింది. మొత్తంగా రూ.1201 కోట్ల పెట్టుబడులతో మూడు వేర్వేరు పరిశ్రమల్ని ద్వారా 6500 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు వస్తాయి. విమానాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా వాటి ఉత్పత్తి కూడా మరింత పెరగాలి. రేమాండ్ గ్రూప్ ఏరోస్పేస్, రక్షణ అవసరాలను తీర్చేలా ఉత్పత్తులు తయారు చేయటం అభినందనీయం." అని ముఖ్యమంత్రి అన్నారు.

**ఏపీలో అనుమతులు వేగంగా వస్తున్నాయి... పాలసీలు బాగున్నాయి**

రేమాండ్ సంస్థకు చెందిన మూడు కంపెనీల శంకుస్థాపనల కార్యక్రమంలో పాల్గొన్న రేమాండ్స్ గ్రూప్ గౌతమ్ మైనీ మాట్లాడుతూ... ఏపీలో పరిశ్రమలకు వేగంగా అనుమతులు వస్తున్నాయని అన్నారు. అలాగే వివిధ పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన పాలసీలు బాగున్నాయని గౌతమ్ మైనీ కితాబిచ్చారు. ఏపీ అభివృద్ధిలో భాగంగా తాము ఏరోస్పేస్, డిఫెన్స్ సెక్టార్ రంగాల్లో అడుగు పెట్టామన్నారు. తాము 25 ఏళ్ల నుంచి ఎయిరో స్పేస్ రంగంలో ఉన్నామని.. డిఫెన్స్ రంగంలో కూడా బలోపేతం అయ్యేలా తమ గ్రూప్ ప్రణాళికాబద్దంగా పని చేస్తుందని గౌతమ్ వివరించారు. భాగస్వామ్య సదస్సు వేదికగా జరిగిన ఈ కార్యక్రమాల్లో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ కె.విజయానంద్, రేమాండ్స్ గ్రూప్ కార్పొరేట్ డెవలప్మెంట్ హెడ్ జతిన్ ఖన్నా, శ్రీసిటీ ఎండీ రవిసానారెడ్డి, సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**రేమాండ్స్ గ్రూప్ పెట్టుబడులు... శ్రీ సిటీలో మరిన్ని కంపెనీలకు ఎంఓయూలు**

రేమాండ్స్ గ్రూప్ రాష్ట్రంలో రూ.1201 కోట్ల పెట్టుబడితో మూడు ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. సిల్వర్ స్పార్క్ అపారెల్ పార్క్, జేకే మైనీ గ్లోబల్ ఏరోస్పేస్ లిమిటెడ్, జేకే మైనీ గ్లోబల్ ప్రెసిషన్ లిమిటెడ్ యూనిట్లకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే ఈ సంస్థలు ఏర్పాటు కాబోతున్నాయి. రాప్తాడులో రూ.497 కోట్ల వ్యయంతో సిల్వర్ స్పార్క్ అప్పారెల్ మాన్యుఫాక్చరింగ్ పార్క్, గుడిపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్, టెకులోదు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్ ను రేమాండ్ గ్రూప్ ఏర్పాటు చేయనుంది. ఈ పరిశ్రమల ఏర్పాటు ద్వారా 6500 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు కలగనుంది. ఇక శ్రీసిటీలో మొత్తంగా 12 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2320 కోట్ల విలువైన పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి. శ్రీసిటీలో ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా ఉత్పత్తుల ప్రాజెక్టుల ఏర్పాటుకు ఈ ఎంఓయూలను రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంది. ఈ పెట్టుబడుల ద్వారా 12,365 మందికి ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశముంది.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి..

**కలెక్టరేట్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ.. ఉద్యోగులతో కలిసి పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలను శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్.. సైకిల్ పై విధులకు హాజరైన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం

జిల్లాలో ప్రతి తమ పరిసరాలను శుభ్రం చేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు.శనివారం ఉదయం ఆయన కలెక్టరేట్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని ఎంచుకున్న పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ క్రమంలో ఆయన జిల్లా ఖజానాధికారి కార్యాలయ భవనాల స్థితిగతులు పరిశీలించారు. పనికిరాని పాత కంప్యూటర్లు, పేపర్లు, ఇతర అనవసర వస్తువులను తొలగించి కార్యాలయాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిమిత్తం గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, నెలలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత (పర్సనల్ అండ్ కమ్యూనిటీ హైజీన్) అనే ఇతివృత్తంతో ఈ నెలకు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడానికి, వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి వ్యక్తిగత పరిశుభ్రత పద్ధతులు స్నానం చేయడం, చేతులు కడుక్కోవడం వంటివి ప్రోత్సహించడం, అదేవిధంగా బహిరంగ మలమూత్ర విసర్జన రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతి నెల ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని శుభ్రం చేసే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ దిశగా క్రితం సారి పశుసంవర్ధక శాఖ కార్యాలయం, ప్రస్తుతం కలెక్టరేట్ లోని పలు కార్యాలయాలు శుభ్రం చేసుకుంటూ లక్ష్యం చేరుకునే విధంగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు.ప్రతి శనివారం నాడు నడక లేదా సైకిల్పై రావాలని ఉద్యోగులకు సూచించడం జరిగిందని, దీనివల్ల వ్యక్తిగత ఆరోగ్య ప్రయోజనం చేకూరడంతో పాటు వాయు శబ్ద కాలుష్య నివారణతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేసిన వారవుతారని, బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అదేవిధంగా ప్లాస్టిక్ నివారణకు తమ వంతు కృషి చేయాలని, ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా డిమాండ్ ను తగ్గుతుందని తద్వారా ఉత్పత్తి ఆగిపోయి పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. పక్క రాష్ట్రాల నుంచి రావడం మినహాయించి ఆంధ్ర రాష్ట్రంలో ప్లాస్టిక్ బ్యాగుల ఉత్పత్తి నిలిచిపోయిన అంశాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిఆర్ఓ మాట్లాడు తూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలలో మూడవ శనివారంలో ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని ఎంపిక చేసుకుని మిగతా శాఖల ఉద్యోగులు సమిష్టిగా ఆ కార్యాల య ప్రాంగణాన్ని శుభ్రం చేసే ప్రక్రియ ఒక వినూత్నమైన కార్యక్రమంగా పేర్కొన్నారు. దీన్ని రూపకల్పన చేసిన జిల్లా కలెక్టర్ కృషి అభినందనీయమన్నారు.

ప్రకృతిని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.కార్యాలయ విధులకు సైకిల్ పై హాజరైన జిల్లా కలెక్టర్..శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ యధావిధిగా సైకిల్పై కార్యాలయ విధులకు హాజరై ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖరరావు, జెడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు షేక్ షాహిద్ బాబు, ఫణి ధూర్జటి, జీ రమేష్, విద్య, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు పివిజే రామారావు, జె జ్యోతి, ఎన్ పద్మావతి తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బిర్సా ముండా జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

గిరిజన హక్కుల కోసం పోరాడిన ఆదివాసీ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం కలెక్టరేట్ లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.బిర్సా ముండా బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా గొప్ప తిరుగుబాటు నడిపాడని, జల్, జంగిల్, జమీన్' (నీరు, అడవి, భూమి) నినాదంతో ఆదివాసీలను ఐక్యం చేసి వారి హక్కుల కోసం పోరాడాడని, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖరరావు, జెడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు ఫణి ధూర్జటి, జీ రమేష్, విద్య, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు పివిజే రామారావు, జె జ్యోతి, ఎన్ పద్మావతి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## డైరెక్టర్లకు ఘన సన్మానం

ప్రతి ఒక్కరికి సాయం అందిస్తాం: కార్పొరేషన్ డైరెక్టర్ కోరాడ శ్రీనివాసరావు

ప్రజాభూమి ప్రతినిధి:-

విశాఖపట్నం :- ఎంపిపి కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం గుర్తించబడిన కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ విశాఖ జిల్లా చెందిన ప్రభుత్వం నియమించబడిన రాష్ట్ర కళింగ వైశ్య ప్రధాన కార్యదర్శి మరియు విశాఖ జిల్లా కళింగ వైశ్య అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పొట్నూరు అప్పారావు సాగర్ నగర్ సంఘం అధ్యక్షులు తంగుడు సంతోష్ కుమార్, వారికి ఎంపీపీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. కోరాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంపీపీ సంగం ఆధ్వర్యంలో మాకు సన్మానం చేయడం సంఘం లో ఉన్న ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలిపారు.

కళింగ వైశ్యుల మాకిచ్చే బాధ్యత కూడా మాకు ఇచ్చిన పదవి ని వినియోగించుకొని ప్రతి ఒక్కరికి సాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్య క్రమంలో గౌరవ అధ్యక్షులు ఎం పి పి కళింగ వైశ్య సంగం గౌరవ అధ్యక్షులు పెంట చంద్రభూషణరావు, అధ్యక్షులు పొట్నూరు సురేష్ కుమార్, అడ్వైజరీ మెంబెర్ జామి బోజ రాజు, సెక్రటరీ సంక మన్మధరావు, ఉపాధ్యక్షులు వైశ్యరాజు భద్రగిరి రాజు, రాష్ట్ర కళింగ వైశ్య మీడియా కోఆర్డినేటర్ పొట్నూరు గణేష్, ఎంపిపి సంగం సభ్యులు మరియు ప్రాంతీయ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆర్డీవో బాలకృష్ణ పలువురు అధికారులుపాల్గొన్నారు.ఈ ర్యాలీ సందర్భంగాఎన్టీఆర్ సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర లక్ష్యంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోనిముక్త్యాల రోడ్డులో ఉన్న పురపాలక సంఘ డంపింగ్ యార్డ్ ను స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి పరిశీలించారు.జగ్గయ్యపేట బాలుర ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు "వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రత" పై నిర్వహించిన సదస్సులో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి ప్రసంగించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, చైర్మన్ రాఘవేంద్ర లు పట్టాభిరామ్ కు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో బాలకృష్ణ, తాసిల్దార్ మనోహర్, మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణారావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు, కౌన్సిల్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.జగ్గయ్యపేట పై వరాల జల్లు కురిపించిన స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి జగ్గయ్యపేట పర్యటనలో భాగంగా స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ జగ్గయ్యపేట పై వరాల జల్లు కురిపించారు. జగ్గయ్యపేటలో మూడు కోట్ల రూపాయలతో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులతో సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అలానే చెత్త సేకరణకు 10 ఎలక్ట్రిక్ ఆటో లను అందజేస్తామని హామీ ఇచ్చారు. 50 శాతం సబ్సిడీతో రెండు కంపాక్టర్లు అందించేందుకు హామీ ఇచ్చారు. జగ్గయ్యపేట కంపోస్ట్ యార్డును ఏపీ స్టేట్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ద్వారా పార్కుగా మార్చేందుకు హామీ ఇచ్చారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో 73వ ర్యాంకులో ఉన్న జగ్గయ్యపేటను 50వ లోపు ర్యాంకుకుతీసుకురావాలని అధికారులను ఆదేశించారు. లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్కు మంజూరైన రెండు ఎస్ జి పి లను త్వరలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని పట్టాభిరామ్ హామీ ఇచ్చారు



## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత - టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి



ప్రజాభూమి,వేంపల్లె

పరిసరాల పరిశుభ్రత అనేది మనందరి బాధ్యత కాబట్టి ప్రతి ఒక్కరూ చెత్తను రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వేయకుండా బాధ్యత తీసుకోవాలని టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక పట్టణంలో చేపట్టిన స్వఛ్చాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. అలాగే రోడ్లపై ఉన్న చెత్తను పారిశుద్ధ్య కార్మికులతో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం - పరిశుభ్రత అనేది ఉద్యమం మాత్రమే కాదు ప్రజా శేయస్సుకు ఇదోక కొత్త మార్గం అని అన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు విజయవంతం కోసం ప్రజలు కూడ సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చి దిద్దాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం కూడ బాగుంటుందని చెప్పారు. రోడ్లపై చెత్తను వేయకుండా వీధుల్లోకి వచ్చే పంచాయితీ వాహనాల్లోనే చెత్తను వేయాలని కోరారు. ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రత అనేది ముఖ్యం అన్నారు. ప్రతి నెల మూడవ శనివారం చేపట్టే స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్రలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. అలాగే స్థానిక బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడ స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్రలో భాగంగా పాఠశాల ఆవరణంలోని చెత్తను విద్యార్థులతో కలిసి జిల్లా పంచాయతీ అధికారి రాజ్య లక్ష్మి తొలగించారు. అలాగే పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడిఓ కుళాయమ్మ, డిప్యూటీ ఎంపీడీవో రామమోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, టిడిపి నేతలు మహమ్మద్ ఇనాయతుల్లా, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, జబిబుల్లా, దక్కా రమేష్, శ్రీనివాసులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దోబీ ఘాట్ లో బోరుకు 7,50,000 వ్యయంతో కొత్త మోటర్ పైపులు మంజూరు

కలెక్టర్ తో మాట్లాడి సమస్యకు వెంటనే పరిష్కారం చూపిన కమిషనర్ రాముడు



ప్రజాభూమి,పులివెందుల

బ్రాహ్మణపల్లి గ్రామంలోని రజక సోదరులకు ధోబి ఘాట్ దగ్గర మోటర్ కాలిపోయి రజకులు చాలా ఇబ్బందులు గురువుతున్నామని వార్డ్ కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి కి తెలియజేశారు. కౌన్సిలర్ మహేశ్వర రెడ్డి శనివారం మున్సిపల్ కమిషనర్ రాముడుతో మాట్లాడి రజక సోదరులకు 7,50,000 రూపాయలు వెచ్చించి మోటర్, పంపు , పైపులు స్టాటరు అన్ని కొత్తవి కావాలని ఆయనకు తెలియజేశారు. అడిగిన వెంటనే కమిషన్ రాముడు కలెక్టర్ తో మాట్లాడి కొత్త మోటర్ పైపులు స్టార్టర్ ఏర్పాటు చేయించి,సిబ్బం దితో మోటరు ను బిగించారు .ఈ సందర్భంగా రజక సోదరులు మాట్లాడుతూ అడిగిన వెంటనే మోటారు పైపులు మంజూరు చేసిన మున్సిపల్ కమిషనర్ కు డిఈ ,ఏఈ లకు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ కౌన్సిలర్ గా నా పదవి కాలంలో ఎటువంటి అడ్డంకులు లేకుండా మా గ్రామానికి అడిగిన వెంటనే ఒక మంచి పని జరిగినందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. మా గ్రామ ప్రజల కోసం ఎన్నో అడగడం జరిగింది కానీ ఎన్నో రాజకీయ అడ్డంకుల వల్ల నేను అనుకున్న ఏ పని చేయలేకపోయాను అని ఆయన అన్నారు. కానీ ఈరోజు అడిగిన వెంటనే మంజూరు చేసిన కమిషనర్ రాముడు కి నా తరపున, రజక సోదరుల తరపున గ్రామ ప్రజల తరపున మున్సిప ల్ డిఈ కి ఏఈ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సెంట్రల్ కిచెన్ షెడ్డు స్థలాన్ని పరిశీలించిన టిడిపి నాయకులు

- సింగారెడ్డి జయచంద్రారెడ్డి, కొండూరు చైతన్య కుమార్

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద సెంట్రల్ కిచెన్ షెడ్ నిర్మాణం చేపట్టేందుకు పంచాయతీ రాజ్ అధికారులు శనివారం స్థలానికి మార్కింగ్ ఇచ్చారు. ఈ స్థలాన్ని టిడిపి నాయకులు శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రా రెడ్డి, అఖిల భారత రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండూరు చైతన్య కుమార్ లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు మంచి బోజనం అందించాలనే ఉద్దేశంతో సెంట్రల్ కిచెన్ షెడ్లు నిర్మించేందుకు అక్షయ పాత్ర సంస్థకు ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.



అక్షయ పాత్ర సంస్థ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వం శ్రద్ద వహిస్తోందని అన్నారు. నాణ్యమైన విద్య, నాణ్యమైన భోజనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వారు తెలిపారు.

## ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి వారి 12వ వార్షికోత్సవ అన్న సమారాధన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి ,అనకాపల్లి:



79 వ వార్డు లంకెలపాలెం జంక్షన్ లోని అభయాంజనేయ స్వామి వారి ఆలయ 12వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. వార్షికోత్సవ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం నుండి వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కమిటీ వారి ఆధ్వర్యంలో ఆలయం వద్ద ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, స్థానిక కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, స్థానిక అన్ని పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక సీఐ మల్లికార్జునరావు ఏర్పాట్లను పరివేక్షించారు. అన్న సమారాధన కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాసరావు వైస్ చైర్మన్ పచ్చికోరు రమణమూర్తి ప్రధాన కార్యదర్శి మడక రమేష్ నాయుడు కోశాధికారి రాఘవా పురపు శ్రీనివాస్ కుమార్, సూరపనేని శ్రీనివాసరావు, పున్నాన వాసుదేవరావు, బలివాడ మహేశ్వరరావు, లింగమల్లు సాయి తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ పట్టాభిరామ్ పర్యటన



పట్టాభిరామ్ తో సమీక్ష సమావేశంలో పాల్గొన్న కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేటను అగ్రస్థానంలో నిలిపేందుకు సహకరించాలని స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ ను కే డి సి సి బ్యాంక్ చైర్మన్ నె ట్టెం రఘురాం కోరారు.స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర (సా సా) కార్యక్రమం కింద "మన పరిశుభ్రత – మన ఆరోగ్యం" అనే శ్లోగన్‌తో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమం లో భాగంగా, స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మ రెడ్డి పట్టాభిరాం శనివారం జగ్గయ్యపేట పట్టణాన్ని సందర్శించారు. పరిశుభ్రతలో నవీన మార్పులు, ఆధునిక వేస్ట్ మేనేజ్మెంట్ పద్ధతుల అమలు, సామాజిక భాగస్వామ్యం వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకుఈ పర్యటన చేపట్టారు.జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో పట్టాభిరాం తో పాటు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి మరియు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

స్థానిక సమస్యలు, మున్సిపాలిటీ పనితీరు, పరిశుభ్రత చర్యలు, కాలుష్య నిర్మూలన పథకాలు, డ్రెయినేజ్ నిర్వహణ వంటి అంశాలపై ఇద్దరు నేతలు సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా స్వస్చాంద్రా కార్పొరేషన్ చైర్మన్పట్టాభిరాం మాట్లాడుతూ —జగ్గయ్యపేట పట్టణం పరిశుభ్రతలో ఇత ర పట్టణాలకు ఆదర్శంగా నిలవాలంటే మున్సిపల్ యంత్రాంగం మరింత చురుకుదనంతో పని చేయాలని, స్వచ్ఛంద కార్పొరేషన్ తరపున అవసరమైన సాంకేతిక సహాయం, నిధులు, పరికరాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రజల్లో పరిశుభ్రతపై శాశ్వత అవగాహన పెంపు కోసం పాఠశాలలు, సంఘాలు, సాయుధ దళాలు, సమూహాలతో కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూపట్టణ అభివృద్ధి, పరిశుభ్రత అనేవి ప్రజా ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యమైన అంశాలని, ప్రభుత్వంమున్సిపాలిటీ—ప్రజా ప్రతినిధులు—ప్రజలు కలిసి పనిచేస్తేనే పట్టణాన్ని పూర్తిగా శుభ్రమైన మోడల్ టౌన్‌గా మార్చగలమని పేర్కొన్నారు. జగ్గయ్యపేటలో దీర్ఘకాలిక శానిటేషన్ ప్రణాళిక రూపొందించేందుకు ప్రత్యేక బృందం అవసరమని సూచించారు. పట్టాభిరాం సందర్శన పట్టణ అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ తులసి వెంకట కృష్ణారావు, కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పట్టణంలో రానున్న వారాల్లో సాసా కార్యక్రమం మరింత వేగవంతం కానుందని అధికారులు తెలిపారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమ గోదావరి 4

ఆదివారం 16, నవంబర్ 2025


చింతలపూడి ఏపీ రెసిడెన్షియల్

## బాలుర పాఠశాలలో విద్యార్థుల ఘర్షణ

ఒక విద్యార్థి గొంతుపై గాయం

రాత్రి నిద్రలో ఉండగా జరిగిన సంఘటన

వివరాలు సేకరిస్తున్న అధికారులు



**ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి**

చింతలపూడి ఏపీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో గత అర్ధరాత్రి విద్యార్థులు నిద్దరలో ఉండగా ఒక బాలుని గుర్తుతెలియని మరో విద్యార్థి గొంతు కోసినట్లు సంఘటన చోటుచేసుకుంది. బాలుని ఒకటవటిన స్థానిక ఏరియా హాస్పిటల్ కి వైద్య నిమిత్తం తరలించారు .విషయం తెలుసుకున్న చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ హుటాహుటిన చింతలపూడి ఏరియా హాస్పిటల్ కు చేరుకుని,విద్యార్థి ఆరోగ్య పరిస్థితి పై వైద్యులను అడిగి తెల్సుకున్నారు, గాయపడిన విద్యార్థికి మెరుగైన వైద్యాసేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు, జరిగిన ఘటన పై విద్యాశాఖ డిప్యూటీ డిఇఒ, స్థానిక విద్యాశాఖ, పోలీస్ శాఖ సమీక్షించారు, ఇలాంటి ఘటనలు మళ్ళీ మళ్ళీ పునరావృతం కాకుండా విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, విద్యార్థుల వద్ద పదునైన వస్తువులు లేకుండా చూడాలని మరియు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. సంఘటన సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకుని చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు. బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

## పెదపాడులో గ్రంథాలయ వారోత్సవాలు "2" వ రోజు



**ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు**

పెదపాడు శాఖా గ్రంధాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో శనివారం "పుస్తక ప్రదర్శన" ఏర్పాటు చేయడం జరిగినది. ఈ పుస్తక ప్రదర్శన పెదపాడు జెడ్ .పి. హెచ్ హెచ్.ఎమ్ పి. వెంకటేశ్వరరావు ప్రారంభించినారు. ఈ సందర్భంగా పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయంలో పుస్తకాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించి, గ్రంథాలయంలోని పుస్తకాలు ప్రతి ఒక్కరూ చదివి విజ్ఞానవంతులు కావాలని కోరినారు. తరువాత "మాదకద్రవ్యాల నిర్మూలనపై" అవగాహన కార్యక్రమం పెదపాడు జెడ్.పి.హెచ్ స్కూల్ సోషల్ మాస్టారు బి. నాగరాజు విద్యార్థిని విద్యార్థులకు చుట్ట, బీడీ ,సిగరెట్, పాన్ పరాగ్,గుట్కా వంటి మారకద్రవ్యాల జోలికి పోకూడదు వాటి వల్ల నష్టాలు గురించి విపులంగా అర్థమయ్యే రీతిగా తెలియపరిచినారు. అనంతరం నాలుగు, ఐదు తరగతుల వారికి "చిత్రలేఖనా పోటీలు" ఎం.పీ.పీ స్కూల్ హెచ్.ఎమ్ పి. అంజనాదేవి, గురుకుల పాఠశాల హెచ్.ఎమ్ ఆర్. బెంజిమెన్ నిర్వహించినారు.ఈ కార్యక్రమం పెదపాడు గ్రంథాలయాధికారి దుగ్గిపోగు జాన్ బాబు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు కృతజ్ఞతలు తెలియజేసినారు. పాల్గొనిన విద్యార్థిని, విద్యార్థులకు స్నాక్స్ అందించారు.

## దెందులూరు గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన

- యాదవ సోదర సోదరీమణులు కార్తీక వనసమరాధనకు కుటుంబ సమేతంగా అందరూ తరలి రావాలి
- మహేష్ యాదవ్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్



**ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు**

దెందులూరు మండలం దెందులూరు గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో యాదవ సోదర సోదరీమణులు కార్తీక వన సమారాధనకు కుటుంబ సమేతంగా తరలిరావాలని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ యాదవ్ పిలుపునిచ్చారు.ఏలూరు జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున దెందులూరు మండలం గోపన్నపాలెం పీఈటి కాలేజ్ గ్రౌండ్ లో ఆదివారం ఏలూరు జిల్లా యాదవ కార్తీక వన సమారాధన నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్నటువంటి యాదవ ప్రముఖులు, రాష్ట్రంలో ఉన్నటువంటి యాదవ ప్రముఖులు హాజరవుతున్నారని అలాగే యాదవ కుటుంబ సభ్యులందరూ హాజరవ్వాలని, ఉదయం పూజా కార్యక్రమం మరియు సాంస్కృతిక కార్యక్రమాలు, యాదవ యువత నీ చైతన్య పరచడానికి ప్రముఖులచే ప్రసంగాలు మరియు ఆటపాటలతో కార్యక్రమం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని తెలియజేశారు. జిల్లా యాదవ సంఘం నాయకులు ఇప్పిలి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆదివారం జరిగే యాదవ కార్తీక వన సమారాధనకి అందరూ కుటుంబ సభ్యులతో హాజరవ్వాలని అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రముఖులు ఆకుల రామకృష్ణ, నెరుసు సత్యనారాయణ, ఆకుల కొండ, పంది వెంకన్న, పంది శివ, తట్టుకోల చంద్ర వంశీ,ఆకుల వాసు, నెరుసు మారేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం

### ఏఆర్ డిఎస్పి చంద్రశేఖర్



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

స్వచ్ఛ భారత్ – స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్' కార్యక్రమంలో భాగంగా, ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం (ఏ.ఆర్. హెడ్ క్వార్టర్స్) పరిసర ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించార.పోలీస్ సిబ్బంది నివాస గృహాల పరిసరాల్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, చెత్త చెదారా లను పూర్తిగా తొలగించి, ఆ ప్రాంతాన్ని పరిశుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఏ.ఆర్. డీఎస్పీ చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిశుభ్రత యొక్క ఆవశ్యకతను గురించి తెలియ చేస్తూ, నివసించే ప్రాంతాలలో పరిశుభ్రతను పాటిస్తే ఎటువంటి రోగాలు దరిచేరవని అన్నారు. నివాస, కార్యాలయ ప్రాంతాల లో పరిశుభ్రత లేకపోవడం వలన ప్రాణాంతకమైన మలేరియా, డెంగ్యూ వంటి అంటు వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందడానికి కారణమవుతాయని హెచ్చరించారు. పరిశుభ్రమైన వాతావరణంలో పనిచేసినా, నివసించిన చదువుకున్నా పిల్లలకు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఎటువంటి అంటు రోగాలకు గురికాకుండా ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.డీఎస్పీ చంద్రశేఖర్ ఈ పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది ప్రజలకు ఆదర్శంగా నిలవాలని హితవు పలికారు. అనంతరం సందర్భంగా సిబ్బంది అందరితో పరి శుభ్రత పై ప్రతిజ్ఞ కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సతీష్, ఏఆర్ఎస్ఐలు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారామ ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన

పాల్గొన్న మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

ప్రభుత్వ నిధుల మంజూరుకు హామీ



**ప్రజాభూమి ప్రతి నిధి-పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం గగ్గిపర్రు (రామాపురం) గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామ ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమం శనివారం ఉదయం అత్యంత వైభవంగా జరిగింది. బోనం నాగమల్లేశ్వరరావు, శ్రీదేవి దంపతులు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు హాజరై శంకుస్థాపన పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాలయం పునర్నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి వెంట బోనం నాని, మామిడి శెట్టి పెద్దిరాజు, కడలి గోపీ పాల్గొన్నారు.అదేవిధంగా ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడి విజయభాస్కర్, కన్నేన గౌరు నాయుడు, గుడాల గోపి, ఎడ్ల తాతాజీ, గుణ్ణం నాగబాబు, చేగొండి సూర్య ప్రకాష్, ఉన్నమట్ల కపర్తి,బోనం వెంకట నరసయ్య, తుల రామలింగేశ్వరరావు, కె వి ఎస్ ఎల్ నరసింహ రావు, మన్నే కుమార్ స్వామి, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాయకుడే సేవకుడై....

### స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో చింతమనేని





**ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు**

గ్రామాల్లో స్వచ్ఛత మరియు పరిశుభ్రతను సమర్థవంతంగా అమలు చేసినప్పుడే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమ లక్ష్యం చేకూరుతుందని, గ్రామాల్లో స్వచ్ఛత పరిశుభ్రత అమలుపై సంబంధిత అధికారులు మరింతగా కృషి చేయాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలో జరిగిన స్వచ్ఛ దెందులూరు కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని స్వయంగా గ్రామాల్లో ఉన్న చెత్తను సేకరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు.గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో పడేసి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్తను స్వయంగా తొలగిస్తూ స్థానిక గ్రామస్తులకు స్వచ్ఛత, పరిశుభ్రత అమలుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అయినా, స్థానిక గ్రామాల్లో అయినా అభివృద్ధితో పాటు గ్రామ స్వచ్ఛత పరిశుభ్రత వంటి అంశాలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని, వాటిలో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని అన్నారు.. వాటిలో భాగంగానే ప్రతినెల మూడవ శనివారం నాడు దెందులూరు నియోజకవర్గ వ్యాప్తంగా స్వచ్ఛ దెందులూరు స్వచ్ఛ గ్రామాలు కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు సైతం గ్రామ స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అయితే వీధుల్లోనూ గ్రామాల్లోనూ బహిరంగ ప్రదేశాల్లో ఇప్పటికీ కొంత మంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ చెత్తను పారవేయడం సమంజసం కాదని , ఈ అంశంపై ఇప్పటికే గ్రామాల్లో వీధి వ్యాపారులకు, హోటల్లు , దుకాణాల నిర్వాహకులకు అదే విధంగా స్థానిక గ్రామస్తులకు సైతం పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి స్వచ్ఛతను పాటించాలని చెప్పడం జరిగిందని అయితే గ్రామాల్లో స్వచ్ఛత అంశం సమర్థవంతంగా అమలయ్యేందుకు సంబంధిత పంచాయతీ , సచివాలయ సిబ్బంది సైతం ప్రత్యేక కృషి చేయాలని, గ్రామాలు స్వచ్ఛతగా ఉంటే ప్రజలు కూడా ఎటువంటి అనారోగ్యాలు, విషజ్వరాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండగలుగుతారని, తద్వారా గ్రామాలు, నియోజకవర్గం మరింత ఆరోగ్యవంతమైన సమాజంగా తీర్చిదిద్దబడతాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఫ్)

## స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన శ్రీ సూర్య విద్యార్థి



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్ జి ఫ్) స్విమ్మింగ్ పోటీలకు తమ పాఠశాల విద్యార్థి బలగ స్వామి నాయుడు ఎంపికయ్యారని శ్రీ సూర్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ కొండపల్లి చంద్రశేఖర రావు నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 8వ తారీఖున విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో బి స్వామి నాయుడు అద్భుత ప్రతిభ చూప 2బంగారు పతకాలను, 1 వెండి పతకమును సాధించి జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికయ్యాడని ఆయన తెలిపారు.జాతీయస్థాయి పోటీలలో కూడా బంగారు పతకం సాధించి స్వామి నాయుడు భవిష్యత్తులో అంతర్జాతీయస్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. చిన్న తనంలోనే తన ప్రతిభతో జాతీయస్థాయికి చేరుకున్న బి స్వామి నాయుడు ని, కోచ్, తండ్రి అయిన బలగ గణేష్ ని ఆయన అభినందించారు.

## ఉమ్మడి పశ్చిమ గోదావరి మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా యు.రవిచంద్ర



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఉమ్మడి పశ్చిమ గోదావరి మహిళా పోలీస్ స్టేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాల మేరకు, యు. రవి చంద్ర , ఉమ్మడి పశ్చిమ గోదావరి మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా పదవి బాధ్యతలను స్వీకరించారు. మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర పోలీస్ శాఖ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. మహిళలు, బాలికల రక్షణ, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, మహిళలపై జరిగే నేరాల విషయంలో వేగవంతమైన, పారదర్శకమైన విచారణకు కృషి చేస్తామని పేర్కొన్నారు.మహిళా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి ఫిర్యాదుదారుని కి సమర్థవంతంగా, సానుకూలంగా న్యాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పోలీస్ స్టేషన్లు, మహిళా కౌన్సిలింగ్ సెంటర్లు, ఇతర మహిళా రక్షణ విభాగాలతో పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో మహిళా భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, శక్తి టీం సభ్యులతో జిల్లాలోని అన్ని పాఠశాలలు కాలేజీలు వద్ద మహిళలు బాలికలపై ఆకతాయి వేధింపులకు గురి చేయకుండగా గస్తీ ను నిర్వహిస్తామని డ్రోన్ కెమెరా ద్వారా ఆకతాయిల యొక్క అసాంఘిక కార్యకలాపాల నివారణ కొరకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఇతర ఉన్నతాధికారులు యు. రవిచంద్రకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మధ్యాహ్న భోజనం నాణ్యత ఉపాధ్యాయులు పరిశీలించిన తరవాతే విద్యార్థులకు పెట్టాలి

- మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండాల్సిందే.. ఎటువంటి రాజీ పడొద్దు
- నాణ్యత విషయంలో విద్యార్థులు, తల్లితండ్రుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోండి
- తరచూ ఆకస్మిక తనిఖీలు చేస్తా...పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటా-జిల్లా కలెక్టర్ హెచ్చరిక
- స్థానిక అశోక్ నగర్ లోని కె.పి.డి టి హైస్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి
- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను ఉపాధ్యాయులు పరిశీలించిన తరవాతే విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విద్యాశాఖాధికారులను ఆదేశించారు. స్థానిక అశోక్ నగర్ లోని కె.పి. డి టి హైస్కూల్ ని శనివారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం నాణ్యత , విద్యా బోధనల స్థాయిలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి కలెక్టర్, డీఈఓ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఏజెన్సీ వారు, ఉపాధ్యాయులు ఎటువంటి రాజీ పడవద్దన్నారు. విద్యార్థులు, వారి తల్లి తండ్రుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోవాలని, మధ్యాహ్న భోజనం రుచి, శుచి తప్పనిసరిగా ఉండేలా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు. కె.పి. డి టి హైస్కూల్ లో భోజనం నాణ్యతను విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొంతమంది విద్యార్థులు ఇంటివద్దనుండి బాక్స్ లలో భోజనాన్ని తీసుకురావడంపై కలెక్టర్ వారిని పిలిచి అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి, నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను సమస్యలను గురించి కలెక్టర్ అడుగగా, పాఠశాలలో ఫ్యాన్లు తక్కువగా ఉన్నాయని, విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా ఫ్యాన్లు ఏర్పాటుచేయాలని విద్యార్థులు కోరారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ లలో అందించే మధ్యాహ్న భోజనం పూర్తి నాణ్యతతో ఉండాలని, ఎంఈఓలు, సంబంధిత ప్రతీరోజు భోజనాన్ని తనిఖీ చేయడం, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, భోజనం నాణ్యతను పర్యవేక్షించడం తమ పర్యటన లో ఒక భాగం చేసుకోవాలన్నారు.



### విద్యార్థుల విద్యా సామర్ధ్యాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

పాఠశాల తనిఖీలో భాగంగా 8వ తరగతిలో విద్యార్థినులను కలెక్టర్ కొన్ని ప్రశ్నలు వేశారు. ఇంగ్లీష్ పాఠ్యాంశాన్ని చదవవలసిందిగా కలెక్టర్ విద్యార్థినులను కోరగా, చదవలేకపోవడం, ఉపాధ్యాయులను ప్రశ్నించగా వారు కూడా సక్రమంగా జవాబు ఇవ్వకపోవడంపై కలెక్టర్ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను వారి చదివే తరగతి కి తగ్గట్టుగా విద్యా సామర్ధ్యాలను కలిగి ఉండాలని, వారికి ఆవిధంగా విద్యా బోధన అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మరింత పెంచే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని కలెక్టర్ హితవు పలికారు.జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ, ఎంఈఓ వి. అరుణ్ కుమార్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోధ్యాయుడు నాగమునేశ్వర రావు, ఉపాధ్యాయులు, ప్రభృతులు పాల్గొన్నారు

# పోరాట యోధుడు... భగవాన్ బిర్సా ముండా

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

భారత స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించడమే కాకుండా గిరిజనుల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు భగవాన్ బిర్సా ముండా అని జిల్లారెవెన్యూ అధికారి కే మాధవి పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి డిఆర్ఓ కలెక్టరేట్ ఏవో విశ్వేశ్వరరావు, సెక్షన్ సూపరింటెండెంట్లు సుబ్బరాజు రమణకు మారి ,జిల్లా ఎస్టీ సంక్షేమ, సాధికారిత అధి కారి శిరీష ఇతర అధికారులు పూల మాలలు అలంకరించి పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లా డుతూ 19 వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్, ఝార్ఖండ్ ఆటవిక ప్రాంతాల్లో బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి భగవాన్ బిర్సా ముండా సారథ్యం వహించారన్నారు. ఆయన 22 ఏళ్ల వయసులోనే బ్రిటీషర్లపై తిరుగుబా టు చేయడం భారత స్వా తంత్ర్యోద్యమ చరిత్రలో ప్రముఖ వ్యక్తిగా నిలిచారని కొనియాడారు. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు పురస్కరించుకుని గిరిజన సమాజ చరిత్ర, వారసత్వం, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా గత పక్షం రోజుల నుండి ఉత్సవాలు యువతకు స్ఫూర్తినిచ్చేలా నిర్వహించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని జాతీయ గౌరవ దినోత్సవ సందర్భంగా నవంబర్ 01 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. అడవి, భూమి, నీరు ఆదివాసులదేననీ బిర్సా ముండా స్ఫూర్తితో ఆదివాసీ హక్కులు చట్టాల రక్షణకై పోరాటాలు సాగించారన్నారు. భారతీయ భూస్వాములను ఆధిపత్య కులాలను అత్యంత సాహస ధీరత్వంతో ఎదిరించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడిన వీరుడన్నారు. బిర్సా ముండాస్వేచ్ఛా పోరాట యోధుడు అన్నారు. నవంబర్ 15, 2025 అనేది వలసవాద బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన గిరిజన సమాజానికి గొప్ప పోరాట యోధుడన్నారు. ముండా తెగకు చెందిన బిర్సా ముండా తన వీరోచిత తిరుగుబాటు ద్వారా తెగ తో సంబంధం లేకుండా మొత్తం గిరిజన జనాభాకు తండ్రి అయ్యాడన్నారు. బ్రిటిష్ వారి భూ ఆక్రమణ ప్రతి గిరిజన సమాజాన్ని దెబ్బ తీస్తున్నందున ముండా తెగను సేకరించి, నిజమైన శత్రువులైన బ్రిటిష్ వారిపై బహిరంగంగా యుద్ధం ప్రకటించాడన్నారు. బిర్సా ఒక బలమైన యువకుడిగా, తెలివిగలవాడిగా, దోపిడీ చేసే



బ్రిటిష్ వారి నుండి అడవులపై వారి సహజ హక్కులను కాపాడుకోవాల్సిన అవసరాన్ని నేర్పించే తెగల సహజ నాయకుడిగా ఎదిగాడన్నారు. గిరిజనుల భూముల హక్కులను తిరిగి పొందడానికి పోరాటాలు సాగించారన్నారు. బిర్సా గిరిజన తెగలలో ప్రాచుర్యం పొంది బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాడాలని నిర్ణయించు కున్నారన్నారు. భారత మాత కోసం ప్రాణాలు కోల్పోయిన గిరిజన యోధులను గౌరవించ డానికి కేంద్ర ప్రభుత్వం ధర్తీ ఆబా జన్మదినాన్ని జన జాతీయ గౌరవ్ దివస్గా ప్రకటించడం ద్వారా గిరిజన పోరాట యోధుడుగా బిర్సా ముండా వారసత్వాన్ని పునరుద్ధరించిందన్నారు.
జాతి గౌరవాన్ని, దేశ సం స్కృతి సాంప్రదాయాలను భారత స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన సమాజాన్ని ఏకం చేసి, బ్రిటిష్ పాలకులపై అలు పెరగని పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయ కమన్నారు ఆయన జీవితమంతా గిరిజన సమాజ సంక్షేమానికి, స్వాతంత్ర్య పోరాటానికి, సామాజిక న్యాయానికి అంకితమైందన్నారు. గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఆయన ధైర్య, త్యాగం, ఆదర్శాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం "జంజాతీయ గౌరవ్ దివస్"గా ప్రతి సంవత్సరం నవంబర్ 15న జయంతి వేడుకలు నిర్వహిస్తోందనీ గిరిజన సంక్షేమ అధికారిని శిరీష తెలిపారు. ఆయన స్ఫూర్తితోగిరిజన సమాజ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. నూతన తరం వారికి ఆయన పోరాటాన్ని, త్యాగాలను తెలియజేయాలనే ఉద్దేశంతో విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయన్నారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ గిరిజన సమాజ మరియు ప్రజలు అందరూ కుటుంబ సమేతం గా పాల్గొని ఆయన ఆశ యాలు నెరవేర్చగలుగుతారని ఆకాంక్షిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ కలెక్టరేట్ సిబ్బంది భరత్ వంశీ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోటి తలంబ్రాల సేకరణ కి శ్రీకారం



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

భద్రాచలం రామయ్య కళ్యాణానికి అవసరమయ్యే తలంబ్రాల కు అవసరమైన ధాన్యం సేకరణ ఈ సారి తాళ్లపూడి మండలం రావూరుపాడు రామయ్య భక్తునికి దొరికింది. తన పొలంలో పండించిన పంట నుండి అవసరమైన ధాన్యాన్ని ముందుగా స్వామి వారి కార్యానికి కేటాయించే కార్యక్రమాన్ని రైతు రేకపల్లి సత్య నారాయణ దంపతులు శాస్త్రోక్తంగా ప్రారంభించారు. మలకపల్లి గ్రామనికి చెందిన ముళ్ళపూడి సత్యనారాయణ అనే ప్రసాద్ అనే శ్రీరామ భక్తుడు గత కొన్ని సంవత్సరాలుగా పశ్చిమ (తూర్పు) గోదావరి జిల్లా నుంచి గోటితో వలిచిన బియ్యాన్ని తలంబ్రాలుగా వాడేందుకు తీసుకు వెళుతున్నామన్నారు. సిద్ధం చేసిన బియ్యాన్ని ఒక 6చోటకు చేర్చి ఒక బృందంగా కాలినడకన శ్రీరామ నవమి నాటికి భద్రాచలం చేర్చుతూ తరిస్తున్నారు. 19 మంది తో ప్రారంభమైన కాలినడక నేడు 10 వేల మంది బృందంగా మారిందన్నారు. గతం లో చిట్యాల పరిసర ప్రాంతాల్లో ధాన్యం సేకరించి రామయ్యా భక్తుల ఇళ్లకు చేర్చారు. అక్కడ మహిళలు వాటిని కేవలం గోటి తో ఒలిచి అన్నిటినీ ఒక చోటకు చేర్చుతారు. ఈ క్రమం లోనే ఈ దఫా ధాన్యం కంకులు సేకరణ రావూరుపాడు గ్రామానికి చెందిన రేకపల్లి సత్యనారాయణ అనే రైతు దంపతులు కి అవకాశం కలిగింది. ఏకాదశి పర్వదినాన్ని ముందుగా పూజలు చేసి కంకులు కోయటం ప్రారంభించారు. కత్తులతో కాకుండా భక్తులు మహిళలు సైతం రామ నామాన్ని జపిస్తూ ధాన్యం కంకులు సేకరణకు శ్రీకారం చుట్టారు. శ్రీ రామ ఆధ్యాత్మిక సేవ సంఘం అద్వర్యం లో మూడు జిల్లాలకు చెందిన భక్తులు ఈ కార్యక్రమం లో భాగస్వామ్యులుగా ఉన్నామని అప్పలరాజుగుడెంకి చెందిన భక్తుడు తెలిపారు. మరో భక్తురాలు ముళ్ళపూడి ప్రసాద్ స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం జోరుగా సాగు తుందన్నారు. రైతు సత్తిబాబు దంపతులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ముళ్ళపూడి సత్యనారాయణ, జి ప్రసాద్, కరుటూరి అమరావతి, బలుసు ప్రసాద్, రేకపల్లి సత్య నారాయణ, బలుసు సత్యనారాయణ కొఠారి గోపాల కృష్ణ, అరిగెల సోమరాజు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి ఎంపీ పురందేశ్వరికి మోడరన్ ఫౌండేషన్ ప్రజాబంధు పురస్కారం

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రాజమండ్రి ఎంపీ,బిజెపి అగ్రనాయకురాలు దగ్గుపాటి పురందేశ్వరికి రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు శనివారం మోడరన్ ఫౌండేషన్ తరపున అనకాపల్లి బిజెపి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు సమక్షంలో ప్రజాబంధు పురస్కారాన్ని అందజేసారు. ఈ సందర్భంగా జి.వి రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్.టి.రామారావు కుమార్తెగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తన వాణి వినిపించిన ఎంపీ పురందేశ్వరి తెలుగు వారందరికీ గర్వకారణం అన్నారు. మోడరన్ ఫౌండేషన్ తరపున ఎంపీ పురందేశ్వరికి పురస్కారం అందజేయడం ఆనందంగా ఉందని ఆయన ఈసంధర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జి. వి. రావుతో ఎన్టీఆర్ ట్రస్టుకు గల అనుబంధాన్ని ఎంపీ పురందేశ్వరి గుర్తుతెచ్చుకున్నారు. అనంతరం ఎంపీ పురందేశ్వరి



మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యాప్తికి విశేషమైన కృషి చేస్తున్న మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి. రావు పలువురికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు . విద్యారంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో జి.వి రావు మోడరన్ ఫౌండేషన్ తరపున పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మోడరన్ ఫౌండేషన్ తరపున త్వరలో ప్రారంభించనున్న యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ హ్యూమానిటీ క్లబ్ వివరాలను జి.వి.రావు ఎంపీ పురందేశ్వరికి వివరించారు. హ్యూమానిటీ క్లబ్ కు సంబంధించి ప్రతి విషయాన్ని ఎంపీ పురందేశ్వరి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. మంచి సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జి. వి.రావును ఎంపీ పురందేశ్వరి ఈ సందర్భంగా అభినందించారు. అలాగే గత నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యేకించి బాలిక విద్యా వ్యాప్తికి మోడరన్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి హర్షణీయమని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు.

## పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత

- స్వచ్ఛత ప్రతిజ్ఞను అనుసరించాలి
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం

పరిశుభ్రతను ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం జీ అండ్ టీ రోడ్డులోని ఈట్ స్ట్రీట్ వద్ద నిర్వహించిన పరిశుభ్రత ఫోటో ఎగ్జిబిషన్‌లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో చేతుల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని, నిత్యం చేతులు శుభ్రం చేసుకోవడం ద్వారా 80 శాతం వ్యాధులను నివారించవచ్చునన్నారు. ప్రతి నెల మూడవ శనివారాన్ని 'స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర' దినోత్సవంగా నిర్వహిస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా మార్చే దిశగా



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం నగరంలో చేపడుతున్న ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో శుభ్రత కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం–ప్రజలు చేతులు కలిపితే స్వచ్ఛత ఉద్యమం విజయవంతమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం, చిత్రలేఖన పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్, సెక్రటరీ శైలజవల్లి, ఎంహెచ్ఓ వినూత్న, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఈఈ మాధవి, సీఎంఎం రామలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎక్కువ ధరలకు విక్రయిస్తే... చట్టపరమయిన చర్యలు

### జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

రైతు బజార్లలో బోర్డుపై ప్రదర్శించిన ధరల కన్నా ఎక్కువ ధరలకు రైతులు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ హెచ్చరించారు. శనివారం స్థానిక రైతు బజార్ నందు జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం ఇటీవల పలు ప్రచార మాధ్యమాలలో వస్తున్న ఫిర్యాదుల పట్ల తనిఖీ నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఆయన రైతులు వినియోగ దారులతో మాట్లాడుతూ ఫిర్యాదుల పట్ల నిత్యవసర ధరలు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా దుకాణదారులు నిబంధనలు విరుద్ధంగా ధరలు పెంచితే చట్టపరంగా చర్యలు గైకొనడం జరుగుతుందన్నారు ప్రధానంగా రైతుల హక్కులను కాపాడడానికి, వినియోగదారులకు తాజా కూరగాయలు అందించేలా న్యాయ మైన కనీస మద్దతు ధరలకు విక్రయించాలన్నారు. ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర వ్యవస్థను అమలు చేస్తోందని. ఇది రైతుకు కనీస హామీ ధరగా సహాయం అందిస్తుందన్నా రు. కనీస మద్దతు ధర కంటే



ఎక్కువ ధరకు అమ్మ డం చట్ట రీత్యా నేరమన్నారు రైతు బజార్లలో నిర్ణయించిన లేదా ప్రదర్శించిన ధరలకు మాత్రమే విని యోగ దారులకు విక్రయించాలని ఆయన స్పష్టం చేశారు. లేనిపక్షంలో నిత్యవసర ధరల చట్టాల ప్రకారం చర్యలు గైకొనడం జరుగు తుందని హెచ్చరించారు. అధిక ధరలకు అమ్మే రైతులు వ్యాపారులపై సంబంధిత అధికారులు లైసెన్సులు రద్దు చేయడం, జరిమానా విధించడం వంటి చర్యలు గైకొనడం జరుగు తుందన్నారు రైతులకు నష్టాలు కలిగించే, ధరల లోపభూ యిష్టత సృష్టించే మధ్యవర్తులు, దళారులపై నోటీసులు, జారీ చేస్తూ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతు బజార్ల లో ధరల పర్యవేక్షణ, డిస్ప్లేబోర్డులు, స్మార్ట్ యాప్‌లు ద్వారా ధరల సమాచారాన్ని రైతులకు వినియోగదారులకు అందు బాటులో ఉంచాలని అదే ధరకు రైతులు వినియోగదారులకు విక్రయించాలని ఆయన స్పష్టం చేశారు రైతు బజార్లలో ధరల వ్యవస్థ మార్కెట్ యార్డ్ రెగ్యులేషన్ వ్యవస్థ ప్రకారం నియంత్రితమవుతుందనీ, ఇందుకు వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తులపై లైసెన్స్ రద్దు, జరిమానాలు విధించబడతాయన్నారు. రైతు బజార్లలో ప్రదర్శిత ధరలు మరియు విక్రయ ధరల మధ్య వ్యత్యాసంపై ప్రభుత్వం, అధికారులు చట్టబద్ధ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ధరలు మారినట్లయితే వెంటనే బోర్డులపై అప్డేట్ చేయాలని ఎస్టేట్ అధికారిని ఆదేశించారు.

## కాలువల సుందరీకరణకు ప్రణాళిక



ప్రజాభూమి ప్రతినిధి–రాజోలు

రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ అధ్యక్షతన కాలువల సుందరీకరణ కొరకు ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులతో క్యాంపు కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ మన కాలువలకు రోడ్లకు మధ్య ఉన్నటువంటి ప్రదేశాన్ని సుందరభరితంగా తీర్చిదిద్దుకోవాలి అని అన్నారు. మొదటి దశలో టేకిశెట్టిపాలెం నుండి సఖినేటిపల్లిలంక వరకు ఉన్నటువంటి కాలువను సుందరీకరణ చేపట్టాలని సూచించారు. అదే విధంగా ఏటిగట్ల పక్కన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికా రూపొందించాలని ఆదేశించారు. NGOలను భాగస్వామ్యం చేసి ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళదామని అన్నారు. అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణానికి ముందు ఈ కార్యక్రమం పూర్తయ్యే విధంగా చూడాలని తెలిపారు. పంచాయతీలు అదే విధంగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సమన్వయంతో ఈ సుందరీకరణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తంటికొండ వెంకన్నను దర్శించుకున్న జగ్గంపేట ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు.




ప్రజాభూమి ప్రతినిధి–జగ్గంపేట

జగ్గంపేట నియోజవర్గ ఆత్మ (జగ్గంపేట బ్లాక్ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పైడిపాల సూరిబాబు మొదటగా తంటికొండ శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కార్తీకమాసం నాలుగో శనివారం పురస్కరించుకొని టిడిపి నాయకులతో ఆయన వెంకన్న మొక్కు చెల్లించుకున్నారు. తంటికొండ దేవస్థాన చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర , ఆలయ అధికారులు సూరిబాబుకు సాదరంగా ఆహ్వానం పలికారు. వేదమంత్రోచనాల మధ్య వేద పండితులు స్వామివారికి పూజలు నిర్వహించడం జరిగింది. కార్తీకమాసం చివరి శనివారం కావడంతో వేలాదిగా వెంకన్న భక్తులు కొండకు పోటెత్తారు. భక్తులందరికీ చైర్మన్ అచ్చన్న దొర ,కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు సౌకర్యాలు అందించారు, శనివారం సందర్భంగా కొండపై గొప్ప అన్నదానం నిర్వహించడం జరిగింది. ఎంతో ప్రసిద్ధిగాంచిన వెంకన్న దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పైడిపాల సూరిబాబు తెలిపారు. గోకవరం మండల అధ్యక్షులు పిల్లా అర్జున సారధి(చంటిబాబు), మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, దేవస్థానం డైరెక్టర్ బొట్టా రామకృష్ణ, సర్వసిద్ధి లక్ష్మణ రావు ,పల్లికొండ భద్రం, తొగర ఏసుబాబు, ముంద్రు ఎర్రబాబు, బద్ది సురేష్ ,సర్వసిద్ధి రాము, బొమ్మిడి చక్రం, గండి వెంకన్న, గుమ్మాల అనంత, గీసాల సతీష్ ,జొన్నాడ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఆదివాసి బిర్సాముండా జయంతి.

–బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది.



ప్రజాభూమి ప్రతినిధి –కాజులూరు

చిన్న వయసు నుండి నాయకత్వ లక్షణాలు కలిగి, ప్రజల పట్ల నిస్వార్థమైన ప్రేమ ఆప్యాయతలు గల బిర్సా ముండ ఆదివాసులు దైవం అని కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు అన్నారు. ఈమేరకు శనివారం ఆయన జయంతి సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గం ద్రాక్షారామంలో పలు చోట్ల జరిగిన కార్యక్రమాల్లో సలాది వీరబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చిరస్థాయిగా గుర్తింపు పొందిన ఆదివాసీ నాయకులు,బిర్సాముండా, జయంతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుమేరకు బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ద్రాక్షారామంలో మండల అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ అధ్యక్షతన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు హాజరయ్యారు. శ్రీకృష్ణ మాట్లాడుతూ అడవి ప్రజలైన గిరిజనులకు ఆధ్యాత్మిక, సామాజిక నాయకత్వాన్ని అందించిన మహానుభావుడని. అతని జీవితం, శక్తివంతమైన పోరాటమని, ఆ పోరాటం భారతదేశ ఉత్తర ప్రాంత ఆదివాసీల చరిత్రలో మహత్తరమైన అధ్యాయంగా నిలిచిందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు మాట్లాడుతూ బిర్సా ముండా 1875 నవంబర్ 15న ప్రస్తుత జారండ్ రాష్ట్రంలోని ఖుంటీ జిల్లా, ఉలిహత్ గ్రామంలో సుగుణా ముండా, కర్మీ దంపతులకు జన్మించారని అతని బాల్యం ఎంతో పేదరికంలో సాగిందని. అయితే, చిన్నప్పటి నుంచే అతనిలో నాయకత్వ లక్షణాలు, ప్రజల పట్ల నిస్వార్థమైన ప్రేమ కనిపించేవని ఆదిశగానే ఆయన తన పోరాటపటిమను చూపించి, ఆదివాసీలకు దైవంగా మారారని అలాంటి మహనీయుల చరిత్రను తెలుసుకుని మనం కూడా స్ఫూర్తిని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామం రూరల్ మండలం ప్రధాన కార్యదర్శిలు, బిజెపి శ్రేణులు,ప్రజలు పాల్గొని ఘన నివాళులర్పించారు.

## కసాపురం దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:
మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో రాజ గోపుర కలశాల ప్రతిష్టాపన కార్యక్రమం జరిగి 16 రోజులు పూర్తయిన సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాల ఉద్వాసన పూజ, హెూమము, పూర్ణాహుతి వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈఓ మేడిపల్లి విజయరాజు, అనువంశిక ధర్మకర్త కె. సుగుణమ్మ, ఏఈఓ ఓంకారం వెంకటేశ్వర్లు, ప్రధానార్చకులు కె. రాఘవాచార్యులు, వేద పండితులు, అర్చకులు, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:
పట్టణంలోని పాత గుత్తి రోడ్డులో ఉన్న డాక్టర్ సరోజినీ నాయుడు పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు కౌన్సిలరు ఆంజనేయులు, ఎస్.ఎం.సి చైర్మన్ హరిప్రియ బాయి పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్. శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిధులు మాట్లాడుతూ విద్యార్థినులు చదువులో బాగా రాణించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం ఈనెల 6,7 వ తేదీల్లో పులివెందులలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరచిన ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థిని మానసకు ముఖ్య అతిధులు జ్ఞాపికను బహుమతిగా అందజేశారు. అలాగే వార్డు కౌన్సిలరు ఆంజనేయులు విద్యార్థి మానసకు రూ.1000 నగదును ప్రోత్సాహకంగా అందజేశారు. అంతేకాకుండా మానసకు కబడ్డీ పోటీలకు తగిన తర్ఫీదునిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయినులు విజయ ప్రశాంతి, ఆశలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు లలిత శ్రీ బాయి, బి. ఎల్. జ్యోతి, సరస్వతి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## గుంతకల్లు నూతన ఎంపీడీఓగా దేవదాసు నియామకం



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:
గుంతకల్లు నూతన మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా యు. దేవదాసు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆయన ఇంచార్జి, డిప్యూటీ ఎంపీడీఓ నాగభూషణం నుండి పూర్తిస్థాయి ఎంపీడీఓ బాధ్యతలను స్వీకరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇప్పటివరకు పది మండలాల్లో ఎంపీడీఓ పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. ఇందులో గుంతకల్లు మండలం కూడా ఒకటి. ఇదివరకు గుంతకల్లు మండల ప్రజా పరిషత్ అధికారి (ఎంపీడీఓ)గా పనిచేస్తున్న శ్రీకాంత్ చౌదరి ఈ ఏడాది జూన్ 30 వ తేదీన పదవీ విరమణ పొందారు. దీంతో జిల్లా పరిషత్ అధికారులు ఇక్కడే డిప్యూటీ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న నాగభూషణంకు ఇంచార్జి ఎంపీడీఓ బాధ్యతలను అప్పగించారు. అప్పటినుంచి నాలుగున్నర నెలలుగా గుంతకల్లులో ఎంపీడీఓ పోస్టు ఖాళీగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో జడ్పీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ఏఓలుగా, డిప్యూటీ ఎంపీడీఓలుగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వం సీనియార్టీ ప్రాతిపదికన పదోన్నతి కల్పించింది. పదోన్నతి పొందిన వారికి వివిధ మండలాలకు ఎంపీడీఓ హెూదాలో బదిలీ చేస్తూ గురువారం జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జడ్పీ సీఈఓ శివ శంకర్ ఆ ఉత్తర్వులను అందజేశారు. ఇందులో భాగంగా రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీఓగా పనిచేస్తున్న యు. దేవదాసు గుంతకల్లు మండల ప్రజా పరిషత్ అధికారి(ఎంపీడీఓ)గా నియమితులయ్యారు. దీంతో ఆయన శనివారం గుంతకల్లు ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది నూతన ఎంపీడీఓగా బాధ్యత స్వీకరించిన దేవదాసుకు ఘన స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిరి వరంలో రచ్చబండ కార్యక్రమం

**స్థానికులకే అవకాశం కల్పించాలని ప్రజలకు సూచన.**
**40 ఏళ్లుగా బానిన బ్రతుకులు బ్రతుకుతున్నాం.**
**వైకాపా నియోజకవర్గ నేత వేణు రెడ్డి.**



ప్రజా భూమి, లేపాక్షి :
మండల పరిధిలోని సిరివరం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నిసార్ అహ్మద్ అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు గ్రామంలో కలియదిరిగారు. అనంతరం ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గ్రామంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో వైకాపా నియోజకవర్గ నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీలను వేయడం జరుగుతుందన్నారు. ఆ కమిటీల ద్వారానే గ్రామ సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారన్నారు. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అనంతమైన అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. హిందూపురం ప్రజలు గత 40 సంవత్సరాలుగా బానిసలుగా బ్రతుకుతున్నామన్నారు. హైదరాబాదులో కూర్చుని ఉన్న వారి క్రింద మనం బ్రతుకుతున్నామని ఎద్దేవా చేశారు. మనల్ని మనం పరిపాలించుకుందామన్నారు. ఎవడి కాళ్ళకుందో బ్రతకాల్సిన అవసరం మనకు లేదని ప్రజలకు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో స్థానికులకు అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. ప్రతి వైకాపా కార్యకర్త,నాయకులు సమిష్టిగా కృషి చేస్తే విజయం మనదేనన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అంతంత మాత్రమే అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బషీర్, రమేష్ రెడ్డి, జబీబుల్లా, గంగాధరప్ప, శేషాద్రి రెడ్డి, రవి, చలపతి, ఈడిగ శ్రీనివాసులు, తిప్పన్నా, అన్సార్ లతోపాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు.



ప్రజా భూమి,లేపాక్షి : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయ శాఖ అధికారి మల్లికార్జున పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం లేపాక్షి శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి మల్లికార్జున మాట్లాడుతూ, విద్యార్థులు సెల్ ఫోన్ లకు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని తరగతుల విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విజ్ఞానానికి సంబంధించిన పలు పుస్తకాలు గ్రంథాలయంలో ఉన్నాయని సూచించారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## “మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇంచార్జ్ హరీష్ బాబు పై వైసీపీ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ధర్మవరం బీజేపీ నాయకులు”

- “30 రోజుల్లో కేతిరెడ్డి రాజకీయ గ్రాఫ్‌ను జీరో చేసిన సత్యకుమార్” - బీజేపీ వ్యాఖ్య
- “దమ్ముంటే అవినీతి నిరూపించండి” - వైసీపీకి బీజేపీ నేతల సవాల్
- “సత్యకుమార్ యాదవ్‌ను విమర్శించే స్థాయి మీకుందా?” - బీజేపీ నేతల ఘాటు ప్రశ్నలు
- “భూ దందాలు, కబ్జా కథలను బయట పెట్టబోతున్నాం”- బీజేపీ నేతలు
- “నాయకత్వం నేర్చుకోవాలంటే సత్యకుమార్, హరీష్ బాబులనే చూడాలి” - బీజేపీ
- “కొత్త బిచ్చగాళ్లతో వైసీపీ రాజకీయాలు నడవవు” -బీజేపీ ఆగ్రహం
- “వైసీపీ కార్యకర్తల దూషణలకు ప్రజలే సమాధానం చెబుతారు” - బీజేపీ



ప్రజా భూమి, ధర్మవరం
మంత్రి సత్యకుమార్ యాదవ్, ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గారిపై వైయస్సార్సీపి నాయకులు చేసిన అసత్య, దారితప్పించిన, అనుచిత వ్యాఖ్యలను ధర్మవరం బీజేపీ నాయకులు శనివారం స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. బీజేపీ నాయకులు పోతుకుంట రాజు, రమేష్, బిల్లే శ్రీనివాసులు, పోతుల నాగేపల్లి లక్ష్మీనారాయణ, రాధమ్మ, నారప్ప, వరలక్ష్మి, తదితరులు మాట్లాడుతూ, మంత్రి సత్యకుమార్ యాదవ్ గాని, హరీష్ బాబు గాని అవినీతి జీవితంలో చేయని నాయకులు, వారిపై ఆరోపణలు చేస్తే దానికి ఆధారాలు చూపే దమ్ము వైసీపీ నాయకులకు ఉంటే నిరూపించాలన్నారు. నిరూపిస్తే వారే ప్రజల ముందు నిలబడి బేషరతుగా క్షమాపణ చెప్పి గుండు గీయించుకుంటామని, లేదంటే వైసీపీ చేసిన ఆరోపణలకు వారు ఎదుర్కొవాల్సిన పరిణామాలు తీవ్రమై ఉంటాయని హెచ్చరించారు. వైసీపీలో కొత్త బిచ్చగాళ్లుగా చేరిన కొందరు నాయకులు మంత్రి సత్యకుమార్ యాదవ్, హరీష్ బాబులపై చేయి దాటేలా మాట్లాడితే ఇక భరించేది లేదని వారు స్పష్టం చేశారు. చందమూరి నారాయణరెడ్డిని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఒక మగ్గంతో, రోజూ బతుకుదెరువు చూసుకునే స్థితి నుంచి అకస్మాత్తుగా కోట్లాది రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయో ధర్మవరం ప్రజలకు తెలియదనుకుంటున్నావా? నీవు కట్టిన పెద్ద భవంతి కబ్జా భూమి కాదా? మాస్టర్ ప్లాన్ రోడ్ల పేరుతో ప్రజలను బెదిరించి తక్కువ ధరల్లో భూములు దోచుకున్న నీ భూ దందాలు ప్రజలకు తెలియవా? బత్తలపల్లి ఆర్‌డిటి ఆస్పత్రి పరిసరాల్లో, పోతుకుంట ప్రాంతంలో జరిగిన అక్రమాలకు నీవే కేంద్రబిందువు అన్న సంగతి బయటకి రాకుండా చూసుకో అంటూ వారు గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఒరేయ్ మీరెంత మీ బతుకెంత ఓ చోట కార్యకర్తలు మీరు కాబోయే సీఎం సాయి వ్యక్తి సత్య కుమార్ యాదవ్ అటువంటి వ్యక్తిని విమర్శించే స్థాయి మీదా అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మీకు దమ్ముంటే మంత్రి సత్య కుమార్ యాదవ్, హరీష్ బాబులు ఇక్కడే కాదు రాష్ట్రంలో ఎక్కడైనా సరే అవినీతి చేస్తున్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. మరో పిచ్చోడు ఉన్నాడు వాన్ని పిచ్చి శీనా అనే పిలుస్తుంటారు తాగిన మద్యం మత్తులో మంత్రి సత్యకుమార్, హరీష్ బాబులపై బూతులు, పిచ్చికూతలు కూస్తున్న వారి పరిస్థితి త్వరలో చెప్పుల హారం వేసుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని నాయకులు విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి సత్యకుమార్ యాదవ్, హరీష్ బాబులను వీడు వాడు అని సంబోధిస్తే ప్రజలే గుడ్డలూడదీసి చెప్పులతో కొట్టే స్థితి వస్తుందని వారు హెచ్చరించారు. ఒక గల్లీ నాయకుడు వెంట గల్లీ కార్యకర్తలు తప్ప మరెవరు ఉండరని, అలాంటి వాళ్లు రాష్ట్ర రాజకీయాలు, మంత్రులను ఎవరూ అనవసరంగా దూషించవద్దని బీజేపీ నేతలు పేర్కొన్నారు. నాయకత్వం అంటే, నాయకులు అంటే ఎలా ఉండాలో మీ నాయకుడు కేతిరెడ్డి నేర్చుకోవాలంటే మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇన్చార్జ్ హరీష్ బాబుని చూసి నేర్చుకోవాలని వారు సలహా ఇచ్చారు. ధర్మవరం మున్సిపాలిటీలో పేరుకే బీసీ ఛైర్మన్‌లు ఉన్నా, అసలు పెత్తనం ఒకే సామాజిక వర్గానిదే కావడం వైసీపీ పాలనలో జరుగుతున్న కులపేప్పు రాజకీయాలకు మరో నిదర్శనం అని నాయకులు వ్యాఖ్యానించారు. మహిళలపై వైసీపీ కార్యకర్తలు మాట్లాడుతున్న ఘాతుక భాషపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మీ ఇంట్లో కూడా ఆడబిడ్డలు ఉన్నారు, అది గుర్తు పెట్టుకొని మాట్లాడితే మీకే మంచిదని హెచ్చరించారు. పుట్టుక గురించి మీ అమ్మని అడిగితేనే మహిళల విలువ అర్థమవుతుందని వారు స్పష్టం చేశారు. మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే లక్ష్యంతో పనిచేస్తున్న ఎన్డీఏ కూటమి ధర్మవరం నుండి అవినీతి, గూండా గిరి, బెదిరింపుల రాజకీయం పూర్తిగా జీరో చేయడమే 3.0 లక్ష్యం అని, 30 రోజుల్లోనే సత్యకుమార్ యాదవ్ కేతిరెడ్డి రాజకీయ చక్రాన్ని తిప్పేసిన విషయం ప్రజలందరికీ తెలిసిందే అని నేతలు పేర్కొన్నారు. ఇకపై మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇన్చార్జ్ హరీష్ బాబు పై ఎవరు అసత్య ఆరోపణలు చేసినా ధర్మవరం బీజేపీ తీవ్రస్థాయిలో ప్రత్యుత్తరం ఇస్తుందని స్పష్టం చేశారు.

## మైనార్టీలకు మంచి చేసింది.. చేసేది కూటమి ప్రభుత్వమే

- ఇమామ్, మౌజన్లకు వేతనాలు చెల్లింపు సందర్భంగా పరిటాల శ్రీరామ్
- ధర్మవరం నియోజకవర్గంలో 58మసీదులకు 1కోటి 4లక్షలు మంజూరు
- ముస్లింలతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన శ్రీరామ్
- శ్రీరామ్ తో మర్యాదపూర్వకంగా భేటి అయిన దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షరీఫ్



ప్రజాభూమి, ధర్మవరం
ముస్లిం, మైనార్టీలకు మంచి చేసింది.. చేసేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాష్ట్రంలో ఇమామ్, మౌజన్ లకు వేతనాలు చెల్లింపుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒకే సారి 2వ విడుతలో 90కోట్లు విడుదల చేసిన సందర్భంగా ముస్లిం, మైనార్టీలతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు మసీదులకు సంబంధించిన ఇమామ్ లు, మౌజన్ లు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. ఇమామ్ కు 10వేలు, మౌజన్ కు 5వేలు చెప్పున ఒక్కొక్క మజీద్ కి 15వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తోంది. ఇందులో 12 నెలలకు ఒక్క మసీదుకు లక్షా 80వేలు చొప్పున.. ధర్మవరం పట్టణంలోని 32 మసీదులకు 57లక్షల 60వేలు అందింది. నియోజకవర్గంలో ఉన్న 58 మసీదులకు గాను కోటి 4లక్షల రూపాయలు అందింది. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో తొలి విడుతలో ఇమామ్, మౌజన్లకు 45కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ముస్లిం మైనారిటీలకు హామీ ఇచ్చిన 24 గంటల్లోపే మాట నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు 2వ విడుతలో 90కోట్లు విడుదల చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే చూసిందన్నారు. మైనార్టీల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా.. ప్రజల సంక్షేమానికి ఏమాత్రం లోటు చేయడం లేదన్నారు. మరోవైపు దుదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షరీఫ్ పరిటాల శ్రీరామ్ తో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఇటీవల కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శ్రీరామ్ ను కలిశారు. దూదేకుల్లో చాలా మంది నిరుపేదలు ఉన్నారని.. అలాంటి వారిని గుర్తించి వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందేలా చూడాలన్నారు. దూదేకుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు...



## గౌరవ వేతనం అందుకున్న ఇమాంలు, మౌజన్లలో ఆనందోత్సాహం



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:
గత కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందజేయడంతో పట్టణంలోని పలు మసీదుల్లో పనిచేస్తున్న ఇమాంలు, మౌజన్ల లో ఆనం దోత్సాహం వెల్లి విరుస్తోంది. ఈ మేరకు శనివారంవారంతా కలిసి పట్టణంలోని ఈద్గా ఫంక్షన్ హాలులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇమామ్లు, మౌజన్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 11 నెలల గౌరవ వేతనం అందజేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా తమను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తమ ఆర్థిక స్థితి గతులను గుర్తించి తమ కష్టాలను చూసి చలించి 11 నెలల గౌరవ వేతనాన్ని ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా ఉండాలని దువా చేశారు. గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మౌజన్లను గుర్తించి గౌరవేతనాన్ని అందించి ఆదుకుందని గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్, స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం లకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఖాజీ రజాక్ పీర్ ఖాద్రి, అంజుమన్ కమిటీ సభ్యులు కె. వలిబాష, మజీద్ ఇమామ్లు , పట్టణ టిడిపి ముస్లిం నేతలు గుజరి మహమ్మద్ ఖాజా, షేక్ పజ్లు, సద్దాం హుస్సేన్, శంషుద్దీన్, ఫ్రూట్ మస్తాన్ ఫ్రూట్ మస్తాన్, పామిడి మస్తాన్, ఆటో ఖాజా, డిజె హుస్సేన్, బిల్వ మస్తాన్, పిఎస్ మస్తాన్, సమీర్, సీఎం ఫిరోజ్, అల్లా బకాష్, రహిమాన్, ట్యాంకర్ పజ్లు, జఫ్రుల్లా, ఫక్రుల్లా, రజాక్, జహీర్, దూత్ బాష, మహమ్మద్ రఫీ, ఎన్టీఆర్ షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఎంపిక -పట్టణ అధ్యక్షులుగా అన్సర్ అహ్మద్



ప్రజాభూమి, హిందూపురం టౌన్
ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ హిందూపురం శాఖ కార్యవర్గాన్ని ఏంటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట రెడ్డి శనివారం ప్రకటించారు. హిందూపురం పట్టణంలోని ఓరియంటల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించి సన్మానించారు. అధ్యక్షులుగా టి.ఎండి.అన్సర్ అహ్మద్, ఉపాధ్యక్షులుగా టి. బాలకృష్ణల ప్రధాన కార్యదర్శిగా యం.గోవర్ధన్, ఆర్థిక కార్యదర్శిగా కే.ఎన్ .సుదర్శన్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లను కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డీఎస్సీ 2025 లో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పాఠశాలలకు అన్యాయం జరిగిందని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో నూతనంగా ఉన్నతీకరించిన ఉన్నత పాఠశాలలు, మోడల్ ప్రైమరీ పాఠశాలలోనూ, ఉర్దూ పాఠశాలలోనూ ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తోందని పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థులు చదువుకునే మున్సిపల్ పాఠశాలలో ఉపాధ్యాయులు లేని లోటు పేద ప్రజల అభ్యున్నతికి చేటు అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఉన్నత పాఠశాల సీనియర్ ప్రధానోపాధ్యాయులకు అర్బన్ విద్యాశాఖ అధికారులుగా పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల కొరతను తీర్చడానికి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించడానికి ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేసి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటునివ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిద్దగిరి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెన్నోబులం,జిల్లా కార్యవర్గ సభ్యులు జనార్ధన్, బాలకృష్ణ, నాగప్ప, ఓబులరాజు, రామాంజనేయులు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని పాఠశాలల బస్సులపై చర్యలు తీసుకోవాలి-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా పాఠశాల బస్సులను నిర్వహిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ లోడ్ పరిమితికి మించి బస్సులలో విద్యార్థులను తరలిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిట్ నెస్ లేని బస్సులు నడుపుతూ ఆ బస్సులలో పరిమితికి మించి ఓవర్ లోడ్ గా విద్యార్థులను ఎక్కించుకొని వెళుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా 60 సంవత్సరాలు పైబడిన డ్రైవర్ల తో వాహనాలను నిర్వహిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు స్పందించి ఈ రకంగా పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆర్టీవో కార్యాలయంలో ఏవో ఇనాయతుల్లా కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహమ్మద్ అలీ, కిరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై పోరాటాలు

**-పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి**



ప్రజాభూమి, హిందూపురం టౌన్
విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను తీవ్రతరం చేయనున్నట్లు పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి పేర్కొన్నారు. శనివారం ఎన్జీవో హెూంలో పట్టణ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, హిందూపురం పట్టణ వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ఆ సమస్యలు పరిష్కారానికి పెద్ద ఎత్తున పోరాటాలు ఉద్ధృతం చేస్తామన్నారు. ఈ నెల 17వ తేదీ నుండి ప్రతి డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సమస్యల పైన సర్వే నిర్వహించి డిగ్రీ కళాశాలలో విద్యార్థి సంఘం కమిటీలు ఏర్పాటుచేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాగా డిగ్రీ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను, ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు నిత్యవసరాల ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కోరారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నందీష్, జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర, పట్టణ నాయకులు అనుదీప్, మహేష్, మహేంద్ర, బాబావలి, లిఖిత్, నాజీర్, ఫణింద్ర, ఆసిఫ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాన్ని ఆచరించి.దానధర్మాలు చేస్తే వారి సంపద ను దేవుడు దినదిన అభివృద్ధి చేస్తాడు : నూరుల్లా ట్రస్ట్ అధినేత. క్వారీ అబ్దుల్ సుహాన్

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట లోని మలకాటుపల్లి క్రాస్ లో వెలసిన నూరుల్లా ట్రస్ట్ నందు శనివారం నాడు. నూరుల్లా ట్రస్ట్ అధినేత. అబ్దుల్ క్వారీ సుహాన్ యధావిధిగా పింఛన్ కార్యక్రమం నిర్వహించారు . జనవరి 23 నుంచి 25 వరకు కడప లో దీని ఇజ్తిమా ఇరుగు పొరుగుకు చేతనైన సహాయం చేయాలి మానవత్వాన్ని కలిగి ధర్మాన్ని ఆచరించాలి. దానధర్మాలు చేస్తే సంపద మరింత వృద్ధి అవుతుంది. జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ ఛైర్మెన్ డా.క్వారీ అబ్దుల్ సుభాన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల దీని ఇజ్తిమా సమావేశాలు 2026 జనవరి 23,24,25వ తేదీలలో కడప నగరం సమీపంలోని కొప్పర్తి లో నిర్వహిస్తున్నట్లు జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యనిపుణులు డాక్టర్ క్వారీ అబ్దుల్ సుభాన్ తెలిపారు. శనివారం నూరాబాద్ లోని మదరసా జామియా నూరుల్ ఇస్లాం ఆవరణలో పేదలకు ఆర్థిక సహాయం, ఆయుర్వేద మందులు, పండ్లు,గోధుమ పిండి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ కడప జిల్లాలో నిర్వహిస్తున్న దీని ఇస్తిమాకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన అన్ని జిల్లాల నుంచి సుమారు 5 లక్షల మంది తరలి వస్తారని అంచనా ఉందన్నారు. ఇప్పటికే స్థలం చదును చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయన్నారు. దైవ మార్గంలో నడిచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ఇజ్తిమా కు డిల్లీ , హైదరాబాద్ నుంచి మత పెద్దలు వస్తారని తెలిపారు.ప్రతి ఒక్కరు ఇస్తిమాకు రావచ్చని, దైవ సందేశాన్ని వినవచ్చని తెలిపారు.మానవులు మానవత్వంతో జీవించాలని, సృష్టికర్తను ప్రార్థించాలని తెలిపారు. తమ ఇరుగు పొరుగు వారి పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలని సూచించారు. దానధర్మాలు ఎక్కువగా చేస్తే సంపద ఏమాత్రం తరిగిపోదని.. దేవుడు అలాంటి వారికి మరింత సంపదను ఇస్తాడన్నారు. అల్లా కృపతో జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ ద్వారా పేదలకు తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తున్నా మని వివరించారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో జీవించాలని,ధర్మ మార్గంలో నడవాలని హితవు పలికారు. సంపాదనలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తే, పేదల ఆకలి తీర్చడంతో పాటు అభాగ్యలను ఆదుకున్న వారము అవుతామని ఆయన వివరించారు. కడపకు చెందిన ముస్లిం ప్రముఖులు అక్బర్ మాట్లాడుతూ ఇస్తిమాలో ముస్లిం మత పెద్దలు బోధించే జీవిత సత్యాలను తెలుసుకోవాలంటే తప్పనిసరిగా రావాలని కోరారు. ప్రతి ఒక్కరిలోనూ భక్తి భావం పెంపొందాలని అప్పుడే మానవజాతి అంతా సుఖ సంతోషాలతో ఉంటుందన్నారు. మన కడపలో భారీ స్థాయిలో ఇస్తిమా నిర్వహించడం మనందరికీ ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు,దివ్యాంగులు,ఇమామ్ లు, మౌజన్లు పాల్గొన్నారు.

# సురేంద్రనగర్ జూనియర్ కళాశాలలో కీటకజన్య వ్యాధులపై అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి ఒంటిమిట్ట:

బద్వేలు పట్టణంలోని సురేంద్రనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో శనివారం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కీటకజన్య వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాలేజీ ప్రిన్సిపల్ ఎం. లక్ష్మీనారాయణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. వై. శ్రీనివాసులు, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు విద్యార్థులకు కీలక సూచనలు అందించారు.డా. వై. శ్రీనివాసులు మాట్లాడుతూ దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరిస్తూ, రెండేళ్లలోపు చిన్నారుల్లో ఎక్కువగా కనిపించే నిమోనియా లక్షణాలు, ప్రమాదాలు, నివారణ చర్యలను వివరించారు.ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రతి శుక్రవారం “ఫ్రైడే ఫ్రైడే” కార్యక్రమాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. నీళ్లవిషజ్వరాలు, వాంతులు వచ్చినప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, ఇంటి వద్ద చేయగల ప్రాథమిక చికిత్సలపై అవగాహన కల్పించారు.ప్రిన్సిపాల్ ఎం. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలి అని విద్యార్థులకు సందేశం ఇచ్చారు హెల్త్ అసిస్టెంట్ శ్రీరామయ్య మాట్లాడుతూ ఆరోగ్యం అంటే మానసికంగా, శారీరకంగా, సామాజికంగా దృఢంగా ఉండడం అని పేర్కొన్నారు. మత్తుపదార్థాలు, బీడి, సిగరెట్, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను నివారించవచ్చని తెలిపారు హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ భోజనం ముందు-తర్వాత చేతులు కడుక్కోవడం, కాచి చల్లార్చిన నీరు తాగడం వంటి అలవాట్లు వాంతులు, విరోచనాలు, నీటివల్ల వచ్చే వ్యాధులను సమర్థంగా అరికడతాయని వివరించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్స్ ఆర్. లక్ష్మీదేవి, జి. గురమ్మ, ఆశా కార్యకర్తలు డి. వరలక్ష్మి, పి. రేణుకతో పాటు వైద్యబృందం మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

- వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- జీవో నెంబర్ 590 ను వెంటనే రద్దు చెయ్యాలి
- పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెల్లూరు శంకర్ డిమాండ్

ప్రజాభూమి,పులివెందుల

పబ్లిక్, ప్రైవేటు, పార్ట్నర్షిప్ పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని, పిపిపి విధానంతో బడుగు, బలహీన, వర్గాల పేద వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దని ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, శనివారం పులివెందుల పట్టణం లోని స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ చిన్నయ్య కు ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పులి వెందుల, మార్కాపురం, ఆదోని, మదనపల్లి, నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, బాపట్ల, పెనుగొం డ,పార్వతీపురం, 10 ప్రభుత్వ మెడికల్ కళాశాల లను కూటమి ఎన్డీఏ ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రైవేటికరణ చేసి రాష్ట్రంలోని బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలో భాగంగా వైద్య విద్య ను నిర్వీర్యం చేస్తూ, జీవో నెంబర్ 590 తీసుకొచ్చి బడుగు,బలహీన పేద వర్గాలకు చెందిన విద్యార్థు లకు వైద్య విద్య దూరం చేస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజి పద్దు కింద, కేంద్ర ప్రాయోజిత పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు సాధించకుండా, రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని నెపంతో పిపిపి విధానంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 10 మెడికల్ కళాశాలలను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని మాయ మాటలు చెబుతూ, వైద్య విద్యను కార్పొరేట్ కబంద హస్తాలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.దీని ద్వారా ప్రజా ఆరోగ్యం కూడా అస్తవ్యస్తంగా మారుతుందని వారు విచారణ వ్యక్తం చేశారు.పిపిపి విధానంతో 10 మెడికల్ కళాశాలలను పూర్తి చేస్తే వైద్య విద్య బడుగు బలహీన పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు అందని ద్రాక్షాల మారుతుందని, అంగట్లో సరుకు లాగా వైద్య విద్య మారే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జీవో నెంబర్ 590 ను రద్దు చేసి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆలో చనను ఉపసంహరించుకోని, పూర్తిస్థాయిలో ప్రభుత్వ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలను పూర్తిచేసి, కొనసాగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని యెడల ఆందో ళనలను తీవ్రస్థాయిలోకి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు, పులివెందుల పిఆర్ఎస్ వైఎఫ్ పట్టణ నాయకులు ఠాగూర్ నాయక్, అఖిల్, మహమ్మద్ సమీర్, వంశీ,సమెనాయక్ పాల్గొన్నారు.




# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పడి పూజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :

కాశినాయన మండలంలోని ఇటుగు పాడుగ్రామంలో ముచుకుందరస్వామి శివాలయ ఆవరణలో వైభవంగా అయ్యప్ప స్వామి పడి పూజ భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈసందర్భంగా శివాలయం ప్రాంగణం అయ్యప్ప శరణుగోషతో మార్మోగింది. గ్రామస్థులు, అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవంజరిగింది. మొదటఅయ్యప్పస్వామిఆలయంలోఏవిధంగా18మెట్లుఉన్నాయో అలాగే అరటి మట్టలతోతయారుచేసి,రంగురంగులపూలతోఅందంగాఅలంకరణచేసిమంత్రోచ్చారణ మధ్య సాగింది. శివాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రత్యేక వేదికపై అయ్యప్ప,గణపతి, సుబ్రమణ్యం కలిశంఉత్తవ మూర్తు లకుప్రత్యేకపూజలనునిర్వహించారు. పంచామృత అభిషేకంనిర్వహిం చి అర్చన, అష్టోత్తర శతనావలి జరి పారు.పదునెట్టాంబడిపిప్రత్యేకపూజ లను నిర్వహించిన గురుస్వామి అయ్యప్ప స్వాములచే కర్పూర హరతులను అందించారు. ఈసంద ర్భంగా అయ్యప్పస్వాములుచేసిన భజనలతో ఆప్రాతం భక్తి గీతాలతో మారుమోగింది. అయ్యప్పస్వాములకు భిక్ష పడిపూజ లో దాదాపు కాశినాయన పోరుమామిళ్లమండలాలకుసంబంధించి 500మందిఅయ్యప్పస్వాము లు,2వేల మందికిపైగాబయటిగ్రామ స్తులు పాల్గొన్నారు.వీరికి ల్యాబ్ రామమోహన్ రెడ్డి రాత్రికి వచ్చిన అందరికిఅన్నదానంచేశారు.అందరూ భక్తి పారవశ్యంలో మునిగిపో యారు.ఈకార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంతోనే విద్యార్థులకు నాణ్యమైన బోజనం

## - టిడిపి నాయకులు జయచంద్రా రెడ్డి, చైతన్య కుమార్

ప్రజాభూమి, వేంపల్లె



కూటమి ప్రభుత్వం విధ్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తోందని టిడిపి నాయకులు శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర స్వామి దేవస్థాన కమిటీ మాజీ ఛైర్మన్ సింగారెడ్డి జయచంద్రా రెడ్డి, అఖిల భారత రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండూరు చైతన్యకుమార్ లు తెలిపారు. ఈ మేరకు వారు శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న బోజన పథకం ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి భోజన నాణ్యత, రుచి, శుభ్రత, పరిమాణం వంటి అభిప్రాయాలు సేకరించారు. పర్యవేక్షణలో భాగంగా వంటశాలను పరిశీలించి అక్కడి పరిశుభ్రత, భోజనం తయారీ విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులు ప్రభుత్వంపై నమ్మకం పెరిగేలా నాణ్యమైన ఆహారం అందించడంలో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం సంతోషకరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పదవిలోకి వచ్చిన తర్వాత విద్యారంగంలో విస్తృతమైన మార్పులు తీసుకొస్తోందని, పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఆహార నాణ్యతపై కఠినమైన పర్యవేక్షణ వంటి చర్యలను వేగవంతం చేసిందని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే నాణ్యమైన భోజనం అత్యంత కీలకమని, ఈ విషయంలో ఏ విధమైన రాజీ లేకుండా ప్రభుత్వం పనిచేస్తోందని వారు పేర్కొన్నారు.

# సచివాలయ సొమ్ముతో ఉడాయించిన విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ అరెస్ట్.. లక్షా,పదివేలు సొమ్ము రికవరీ

## వివరాలు వెల్లడించిన డి. ఎస్. పి మురళి నాయక్

ప్రజాభూమి,పులివెందుల



వృద్ధాప్య వితంతు పింఛన్ల సొమ్ము, రైతులు సచివాలయంలో ప్రభుత్వానికి చెల్లించిన ఎరువులు, విత్తనాలకి సంబంధించిన డబ్బులతో ఉడాయించిన హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ని అరెస్టు చేసినట్లు డిఎస్పీ మురళి నాయక్ తెలిపారు శనివారం స్థానిక డిఎస్పి కార్యాలయంలో ఆయన వివరాలు వెల్ల డించారు. సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు సచివాలయంలో పనిచేస్తున్న విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆన్లైన్ బెట్టింగులకు బానిసై అప్పులు చేస్తూ ఉండేవా రన్నారు. బెట్టింగ్లకు అప్పులు ఎవరు ఇవ్వకపో వడంతో వృద్ధాప్య, వితంతు ఫించన్ పంపిణీ చేయకుండా 6,25,000 రూపాయలను, అలాగే అదేవిధంగా రైతుల వద్ద నుండి సబ్సిడీ శనిగ విత్తనాల రిజిస్ట్రేషన్ పేరుతో 10,74,000 రూపాయలు, ఎరువులకు అని రైతుల వద్ద నుంచి 7, 27,000 రూపాయలను వసూలు చేసి ప్రభుత్వా నికి అప్పజెప్పకుండా తన అవసరాల కోసం వాడు కొని పరారైనట్లు ఆయన తెలిపారు.రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రూరల్ సీఐ రమణ, సింహాద్రి పురం ఎస్ఐ రవికుమార్ లు పట్టణంలోని చందమామ డాబా వద్ద ప్రవీణ్ కుమార్ రెడ్డిని అదుపులోకి తీసుకుని 1,10,000 రూపాయల నగదు, ఆన్లైన్ గేమ్ కోసం ఉపయోగించిన ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రవీణ్ కుమార్ రెడ్డి ని కోర్టు ముందు హాజరు పరుస్తున్నట్టు డిఎస్పి మురళి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా నిందితుని అరెస్ట్ చేసిన సీఐ రమణ, ఎస్ఐ రవికుమార్ లను డిఎస్పి అభినందించారు.

# ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి. వజన్మదిన సందర్భంగా గొప్ప అన్నదాన కార్యక్రమం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఏకశిలా నగరం ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఒంటిమిట్టచెరువు కట్టమీద వెలిసిన శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం నాడు. అయ్యప్ప స్వాములకు. బాటసారులకు. అనాధలకు అభాగ్యుల కోసం గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అయ్యప్ప స్వాముల గురు స్వామి నిత్యానంద రెడ్డి, శివాలయ ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య, ప్రణయ్ కుమార్ రెడ్డికి శాలువా కప్పి అయ్యప్ప స్వాముల తరఫున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి శనివారం కట్టమీద వెలసిన శ్రీ శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం నందు దాతలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని అందరి ఆకలి తీర్చే పుణ్యకార్యాన్ని ప్రతి వారం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు. మరియు బాటసరులు ఎక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఏడాదిన్నర కూటమి పాలనలో బాధల్లో రాష్ట్రం.. నిర్లక్ష్యంలో ప్రభుత్వం

ప్రజాభూమి, పులివెందుల



ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని ప్రతి వర్గం తీవ్ర ఇబ్బందులు పడుతోందని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు ఎరువులు, మద్దతు ధర, తుఫాన్ సాయం కోసం తిరుగుతుంటే ప్రభుత్వం మాత్రం బాధ్యతారాహిత్య వ్యాఖ్యలతో వారిని అవమానించడం ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తోందన్నారు. పులివెందుల, సింహాద్రిపురం మండలాల రైతులు ఎరువుల కోసం ప్రభుత్వానికి చెల్లించిన డబ్బును సచివాలయ ఉద్యోగి జమ చేయకుండా దుర్వినియోగం చేసినా ఇప్పటివరకు న్యాయం జరగలేదన్నారు.అదే నియోజకవర్గంలోని లింగాల మండలంలో పొలాల వద్ద కరెంటు వైర్లు, మోటార్ వైర్లు తరచూ దొంగిలించబడుతూ రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యారంగంలో ఫీజు రీయింబర్స్మెంట్ నిలిపివేత, నాసిరకం హాస్టల్ భోజనం కారణంగా గిరిజన విద్యార్థులు జ్వరాలు,వ్యాధులతో బాధపడుతు న్నా సరైన చర్యలు తీసుకోకపోవడం ఆందోళనకరమన్నారు.నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఇచ్చిన నిర్లక్ష్య వ్యాఖ్యలు కూడా ప్రజల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ నిలిపి వేత, వైద్య సేవల లోపాలు, ఆహార భద్రత సమస్యలు ఇవన్నీ ప్రజల్లో భయాన్ని పెంచుతున్నాయన్నా రు. ప్రజల అభిప్రాయం, రైతులు, విద్యార్థులు, యువత, పేదలు, ప్రతి వర్గం సమస్యల్లో అల్లాడు తున్నప్పుడు ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తోందని ప్రజలు తీవ్రంగా అభిప్రాయ పడుతు న్నారన్నారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారా లు, బాధ్యతాయుత నిర్ణయాలు తీసుకోవాలన్నది ప్రజల ఆకాంక్ష అన్నారు.

# మన ఇంటితో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


ప్రజాభూమి, పులివెందుల



మన ఇంటి తో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ పాఠశాల (రవణప్ప సత్రం) లో మున్సిపల్ కమిష నర్ డి.రాముడు ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత, సమాజ పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మండల విద్యాధికారి రామానాయుడు,కౌన్సిలర్ కిషోర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనము పరిశుభ్రంగా ఉండటమే కాకుండా మన ఇల్లు, పాఠశాల, సమాజము కూడా శుభ్రంగా ఉంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే బహిరంగ మల,మూత్ర విసర్జనను నిషే ధించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ చంద్రమౌళి, కౌన్సిలర్ ఖాదర్,పురుషోత్తం,టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్, మానవతా సంస్థ డి.వి. కొండారెడ్డి, బ్లడ్ బ్యాంక్ రాజు, పాఠశాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలో అధిక సంఖ్యలో పాల్గొన్న యువతీ యువకులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో వైఎస్సార్ జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించుటకై జరిగిన శనివారం పోరుమామిళ్ళలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి ఆధ్వర్యంలో “జాబ్ మేళా” జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్ మాట్లాడతూ ప్రతినెలలో జాబ్ మేళా జిల్లాలోని అన్ని ప్రాంతాలలో జాబ్ మేళా నివర్వహిచడం జరుగుతుందని, విద్యార్హతలకు అనుగుణంగా ఈ జాబ్ మేళాకు హాజరై మీకు నచ్చిన ఉద్యోగంలో స్థిరపడాలని అన్నారు. జిల్లా నైపుణ్యాధికారి విజయ్ వినయ్ కుమార్ హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నిరుద్యోగ యువతి యువకులకు ప్రభుత్వం జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని అందరూ సద్వినియోగం చేసుకోవలని తెలిపారు. ప్రిన్సిపాల్ రామిరెడ్డి మాట్లాడుతూ జాబ్ మేళాలో 12 కంపెనీలు పాల్గొన్నాయని దాదాపు 315 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో మొత్తం 136 మంది ఎన్నికయ్యారని, ఎన్నికైన వారికి ఆయా కంపెనీల ప్రతినిధులు నియామక పత్రాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యామరియు స్కిల్ సెంటర్ శిక్షకులు మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# శైవ పుణ్యక్షేత్రాలకు అదనపు బస్సు సర్వీసులు

ప్రజాభూమి,పులివెందుల



ఈనెల 17న కార్తీక సోమవారం పురస్కరించుకొని శైవ పుణ్యక్షేత్రాలకు అదనపు బస్సు సర్వీసులు ఏర్పాటు చేయనున్నట్లు డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్తీక మాసం నాలుగవ సోమవారం సందర్భంగా పులివెందుల డిపో నుంచి శ్రీశైలం , భానుకోట, గురజాల( గునికుంట్ల), మోపురుదేవలాలకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మోహన్‌నాయుడుకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పరామర్శ..!



ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి: చంద్రగిరి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మోహన్ నాయుడును రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యం తో ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకుని వచ్చిన ఆయనను కల్‌రోడ్డుపల్లిలోని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వైఎస్ఆర్‌సీపీ చంద్రగిరి నియోజక వర్గ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితో మోహన్ నాయుడును హర్షిత్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడించగా మోహిత్‌రెడ్డి కూడా ఆరోగ్యం కుదుట పడేంత వరకు విశ్రాంతి తీసుకోవాలని, అత్యవసరంగా ఏ అవసరం వచ్చినా తమకు సమాచారం అందించాలన్నారు. మోహన్ నాయుడును పరామర్శించిన వారిలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి,వైస్ యంపిపి బొజ్జా వెంకటరత్నం, మండల పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి,అగరాల దేవారెడ్డి, చెంగల్రాయులు,కోటిరెడ్డి,ఆనంద, నాగరాజు, రమేష్,అమాస పవన్,భార్గవ్,తదితరులు వున్నారు.

## బీహార్‌లో బిజెపి అఖండ మెజారిటీ పై చంద్రగిరిలో బిజెపి నాయకులు సంబరాలు..!



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి: బీహార్ రాష్ట్రంలో బిజెపి అఖండ మెజార్టీతో గెలవడంతో చంద్రగిరి మండలబిజెపి పార్టీ ఆధ్వర్యంలో చంద్రగిరి బస్టాండ్ నందు టపాసులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. వెంకటముని మాట్లాడుతూ భారతదేశంలో ప్రధాని మంత్రినరేంద్ర మోడీ పాలనలో అభివృద్ధి ఫలాలు గ్రామీణ స్థాయికి తీసుకెళ్లడం , బీహార్ నందుడబుల్ ఇంజన్ ప్రభుత్వం కావాలని ప్రజల కోరి,బిజెపిని అఖండ మెజార్టీతో గెలిపించడం శుభ పరిణామం అని చెప్పారు. ఈ కార్యక్రమం లోభారతీయ జనతా పార్టీ మండల ప్రెసిడెంట్ కాకిమాను ముని రాజ్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు టి.సుబ్రహ్మణ్య యాదవ్,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్ముల లక్ష్మమ్మ , జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ కుమార్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు శశి కుమార్, ఇందుశేఖర్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు సంగీతం దొరస్వామి, పుష్పలత, చంద్రకళ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో చైర్మన్ కొట్టే.సాయి ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు

### అధిక రుసుముల పై నిఘా.. భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యం, పారదర్శకతను మెరుగు పరచాలనే లక్ష్యంతో శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ కొట్టే సాయిప్రసాద్



ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అన్నప్రసాద క్యాంటీన్ ప్రాంతం, భద్రత సిబ్బంది విధులు, క్యూ లైన్ వ్యవస్థతో పాటు ఫోన్-బ్యాగ్ భద్రపరచే కౌంటర్లు వంటి కీలక ప్రాంతాలను స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఇటీవలి కాలంలో ఫోన్ - బ్యాగ్ భద్రపరచే కేంద్రాల్లో అధిక రుసుములు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు రావడంతో చైర్మన్ అక్కడికే వెళ్లి వివరాలను సేకరించారు. భక్తులతో నేరుగా మాట్లాడి ఎలాంటి అసౌకర్యాలు ఎదురవుతున్నాయో తెలుసుకున్నారు.

**నిఘా కేంద్రాలు కూడా పరిశీలన :** ఆలయంలో ఏర్పాటు చేసిన నిఘా కేంద్రాలను కూడా చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ తనిఖీ చేశారు. భద్రత, క్రమశిక్షణ, క్యూ లైన్ నియంత్రణ, మరియు దళారుల దూకుడును అరికట్టడంలో ఈ నిఘా కేంద్రాల పాత్రను సమీక్షిస్తూ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి అసౌక్యం కలగకుండా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. అధిక రుసుములు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు అని చైర్మన్ భక్తులకు హామీ ఇచ్చారు. ఆలయ పరిసరాల్లో పారదర్శకత, భక్తుల భద్రత, సౌకర్యం, సేవా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు...

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ



ప్రజాభూమిప్రతినిధి - సూళ్లూరుపేటటౌన్ సూళ్లూరుపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతుల మీదుగా 84 మంది లబ్ధిదారులకు 79,31,605/- రూపాయలువిలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు అండగా నిలబడే ప్రభుత్వమని



రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా అభివృద్ధి, ప్రజాసంక్షేమంలో విషయంలో వెనుకంజ వేసింది లేదని అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చే విషయంలో గట్టి ప్రయత్నాలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా మన నాయకుడు పనిచేస్తున్నాడని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విషయంలో అహర్నిశలు శ్రమిస్తుంటారని తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నాయుడుపేట, సూళ్లూరుపేట, మున్సిపాలిటీలు ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. నియోజకవర్గంలో ఏ చిన్న సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకుని రావాలి తెలిపారు. పై కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, నాయుడుపేట టౌన్ ప్రెసిడెంట్ రఫీ, బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, ఆరు మండలాల అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చంద్రగిరి ప్రభుత్వ బాలికల పాఠశాలలోస్వర్ణ ఆంధ్రా....స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమం ..!

- ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని..
- విద్యార్థినిలతో కలసి పాఠశాల ప్రాంగణంలో స్వర్ణ ఆంధ్రా..స్వచ్ఛ ఆంధ్రా పై ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే ..
- పాఠశాలఆవరణలోవిద్యార్థినిలు, అధికారులతో కలిసి మొక్కలను నాటిన ఎమ్మెల్యే..






ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి: నియోజకవర్గ కేంద్రమైనచంద్రగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి మండల స్థాయి అధికారులు, పాఠశాల సిబ్బంది, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం"స్వర్ణ ఆంధ్రా....స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు."స్వర్ణ ఆంధ్రా....స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమం అన్ని వర్గాల వారు మండలంలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు తదితర విభాగాలలో అంకిత భావంతో ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పులివర్తి నానితెలిపారు. ఇందులో భాగంగా చంద్రగిరి పట్టణంలోని బాలికల పాఠశాలలో స్వర్ణ ఆంధ్రా.... స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం మండల స్థాయి అధికారులు,



స్థానిక నాయకులు తోకలసివిద్యార్థినుల చేత ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారణ చర్యలు భాగంగా ప్రతి పంచాయతీలోని ప్రజలకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. తడి పొడి చెత్తంతా కలిపి ఒకే దాంట్లో వేస్తే వాటిని విడదీయడానికి చాలా ఇబ్బంది అవుతుందని, ప్లాస్టిక్ కవర్లు వాడితే అవి మట్టిలో కలవడానికి సంవత్సరాల తరబడి భూమి పొరల్లో ఉండిపోతాయని, తద్వారా పర్యావరణం దెబ్బ తింటుందని అన్నారు. ప్లాస్టిక్ వల్ల క్యాన్సర్ ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. పాఠశాల మనకు దేవాలయం తో సమానమని,మన పాఠశాలను శుభ్రంగా పెట్టుకోవాలని, విద్యార్థులకు, బోధన సిబ్బందికితెలియజేశారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకుండా ఉంటే చెత్త పేరుకుపోయి దోమలు, ఈగలు పెరుగుతాయని, దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ ,కలరా వంటి రోగాలు ప్రబలుతాయని తెలిపారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థులు,అధికారులతో కలిసి మొక్కలనునాటారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాల,కళాశాలలోని సమస్యలను ప్రిన్సిపాల్, ఎంఈఓలుఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.అలాగే కళాశాల ప్రాంగణంలోని బాలికల బీసీ హాస్టల్ శిథిలావస్థకు చేరుకున్న విషయంహాస్టల్ వార్డెన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే అధికారులతో కలసి బిల్డింగ్ నుఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారదిశగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఛాయా మార్తాండ శనీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు







ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రృత్తంగా శని నివారణ, శాంతి హోమం, గణపతి హోమం, నవగ్రహ శాంతి నివారణ హోమంచేయించారు. ఆలయ ప్రాంగణంలో వెలిసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.భక్తులచే గోపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని ప్రభావంకలిగిఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమశని, ఏనాటి శని, శాంతి హోమం,నవగ్రహ దోష నివారణ హోమం, గణపతి హోమం, చండీహోమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యంకల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన వితరణ చేశారు.

## ఆపదలో ఉన్న వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం చంద్రబాబు



ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ పేదరికంతో ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇబ్బందుల్లో ఉన్న వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం.ఆర్.ఎఫ్ ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా అందిస్తున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. సూళ్లూరుపేట పట్టణంలోని సత్యసాయి కళ్యాణమండపంలో శుక్రవారం ఎమ్మెల్యే కూటమి పార్టీ నాయకులతో కలిసి 84 మంది లబ్ధిదారులకు రూ 79,31,605 విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 230 మంది లబ్ధిదారులకు రూ 2,88,32,581 విలువైన చెక్కులను పంపిణీ చేశామని తెలియజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంతో పాటు అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని తెలియజేశారు. పేదరికంతో ఇబ్బందులు పడుతూ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న వారికి వైద్య ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యంగా సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలియజేశారు. నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలువలు తాగునీటి పథకాల అమలకు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కూటమి పార్టీల నాయకులు, అధికారుల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసి చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్.రఫీ, బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సంచి.కృష్ణయ్య విజయ్ కుమార్ నాయుడు, పొట్లపూడి.రాజేష్, కందల కృష్ణారెడ్డి, పేరం.మధు నాయుడు. కాపులూరు.చక్రపాణి, వేలూరు చంద్రయ్య పరసా.రాజా, పలువురు నాయకులు పాల్గొన్నారు...

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా...

## పనపాకంలో 2 వేల సంతకాలు సేకరణ..

- స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేసిన ప్రజలు
- చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అందజేసిన పూర్తయిన ప్రతులు



ప్రజా భూమి ప్రతినిధిచంద్రగిరి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణకు గ్రామాల్లో భారీ స్పందన లభిస్తోంది. అందులో భాగంగానే చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీలో చేపట్టిన సంతకాల సేకరణకు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేశారు. ప్రతి గ్రామంలో మహిళలు, యువత ముందుకు వచ్చి ప్రభుత్వమే మెడికల్ కాలేజీలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇచ్చారు. పనపాకంలో చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంకు భారీ స్పందన రావడంతో పక్క గ్రామాల ప్రజలు కూడా తమ వ్యతిరేకతను తెలియపరచడానికి ముందుకు వస్తున్నారు. ప్రజా ఉద్యమంలో సంతకాలు పూర్తి చేసిన ప్రతులను రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అందజేశారు. పనపాకం లో కోటిసంతకాలు ఉధ్యమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన వారిలో కసా గోపాల్,అమాస నాగేశ్వరరావు, చెంగల్ పండు ,శేషాద్రి, సుదర్శన్, శివనాధం, సురేష్,హిమగిరి, రాము, సుబ్రమణ్యం,లు ఉన్నారు.వీరందరినీ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అభినందించారు. మండల పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి చేతులు మీదుగా హర్షిత్‌రెడ్డికి స్థానిక నేతలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బొజ్జా వెంకటరత్నం,పార్టీ నేతలు అగరాల దేవారెడ్డి, చెంగల్రాయులు, కోటీశ్వర్ రెడ్డి,బొజ్జా ఆనంద, అమాస పవన్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిమెట్టు మార్గంలో 9 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు - దుంగలను రవాణా చేస్తున్న కారు సీజ్



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి తిరుపతి జిల్లా చంద్రగిరి- శ్రీవారిమెట్టు మార్గంలో కారులో అక్రమంగా రవాణా చేస్తున్న 9ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. రవాణాకు ఉపయోగించిన కారును సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ టీ.విష్ణువర్ధన్ కుమార్ టీమ్ శుక్రవారం నుంచి శ్రీవారిమెట్టు పరిసరాల్లో కూంబింగ్ చేపట్టింది. శనివారం తెల్లవారుజామున చంద్రగిరి-శ్రీవారిమెట్టు మార్గంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ మార్గంలో వేగంగా వస్తున్న ఒక కారు పోలీసులను చూసి, కొద్దిదూరంలోనే ఆగింది, పోలీసులు కారును సమీపించే లోపు కొందరు వ్యక్తులు దిగి పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే టాస్క్ ఫోర్స్ టీమ్ వారిని వెంబడించి, ఇద్దరిని పట్టుకోగలిగారు. వారిని తమిళనాడులోని కృష్ణగిరి, ధర్మపురి జిల్లాలకు చెందిన వారిగా గుర్తించారు. కారులో తనిఖీ చేయగా 9ఎర్రచందనం దుంగలు లభించాయి. దుంగలతో సహా, ఇద్దరు స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన వారిని డీఎస్పీ వీ.శ్రీనివాస్ రెడ్డి, ఎసీఎఫ్ జె.శ్రీనివాస్ లు విచారించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రగిరి మండలంలో పెరటి కోళ్ళు పై అవగాహన సదస్సు..!

### చంద్రగిరి మండలంకు 34యూనిట్లు మంజూరు..



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి: మండల కేంద్రమైన చంద్రగిరి పట్టణంలోని వెలుగు ఆఫీసు కార్యాలయం వద్ద పెరటి కోళ్ళు నుమహిళ సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే పులివర్తి నాని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఒక్కొక్క యూనిట్ లో 8 పెట్టలు, 3 పుంజులను మొత్తం 11 కోళ్లు చొప్పున ఉంటాయి.ఒక్కొక్క యూనిట్ ఖరీదు 3100/-చెల్లించి ,అందరూ వినియోగించుకోవాలని సూచించారు.



భవిష్యత్ లో సబ్సిడీ ద్వారా పశు వైద్యాది కారులు, వెలుగు సిబ్బంది కలిసి వెయ్యి మందికి పంపిణీ చేయాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నదని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.స్థానిక మహిళల సంఘాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న సమస్యలను మండల స్థాయి అధికారులు, ఏపీఎం ద్వారా పరిష్కారమయ్యే విధంగా చొరవ చూపుతా అని తెలిపారు.పెద్ద సమస్యలు ఉంటే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఎన్ మురళీమోహన్ కు ఘన సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రాపురం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కమిటీ సభ్యులుగా నూతనంగా నియమితులైన ఎన్.మురళీమోహన్( చిన్న బాబు) ను పలువురు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. శనివారం ఉదయం రామచంద్రపురం మండలం కమ్మపల్లి లోని ఆయన స్వగృహం నందు అనుపల్లి పంచాయతీకి చెందిన టిడిపి యువత కలసి దుశ్శాలువులతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు పంతల వెంకటేష్ నాయుడు, ఆకా. దేవరాజులు టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు బండి రమణారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, పంతుల చిట్టిబాబు, బండి లీలా ప్రకాష్ రెడ్డి, కే నరసింహారెడ్డి, కే మధుసూదన్ రెడ్డి, బి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష - రూ.6లక్షల జరిమానా

## తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి- కోర్టుకు హాజరు కాకపోవడంతో ఎన్బీడబ్ల్యూ జారీ చేసిన న్యాయమూర్తి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నేర విభాగం

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శనివారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ్ శ్రీ ఎల్ సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యాయి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 22/2017 కేసులో ఈ ముద్దాయి తిరుపతి జిల్లా టీఎన్ పాళెం బీటు పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, తిరువన్నామలై జిల్లా కు చెందిన అన్నామలై విజయకుమార్. కాగా ఇతను కోర్టుకు హాజరు కాకపోవడంతో న్యాయమూర్తి నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ చేశారు. దీంతో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి తీసుకుని వచ్చి కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో ఇతని నేరం రుజువు కావడంతో న్యాయ మూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం. అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు...

# వెంకన్నపాళెంలోని గురునాథ స్వామి ఆలయ ప్రాంగణంలో 500 మందికి పైగా అన్నదానం

- ఆశ్రయ ఫౌండేషన్ చైర్మన్ కనుపూరు.జగదీష్ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు భారీ అన్నదానం
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించిన కనుపూరు జగదీష్
- ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప, వెంకటేశ్వర స్వామి మాలధారులు, యువకులు, గ్రామస్తులు



ప్రజాభూమి ప్రతినిధి – కోట.

తిరుపతి జిల్లా కోట మండల వెంకన్నపాళెం గ్రామంలోని గురునాథ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆశ్రయ ఫౌండేషన్ చైర్మన్, మరియు రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కనుపూరు.జగదీష్ ఆధ్వర్యంలో 500 మందికి పైగా అన్నదానం నిర్వహించారు. ఆలయంలో అయ్యప్ప స్వామి పూజ, భజన, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కనుపూరు.జగదీష్ మీడియాతో మాట్లాడుతూ..మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియయాలతో దీక్ష చేస్తారనీ అలాంటి అయ్యప్ప భక్తుల కోసం పలువురు దాతల సహకారంతో గ్రామంలోని గురునాథ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అయ్యప్ప దీక్షలో ఉన్న భక్తులకు, పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. సుమారు 500 మందికి పైగా భక్తులు, పేదలకు అన్నదానం ఏర్పాటు చేసేందుకు పెద్ద మనసుతో సహకరించిన దాతలకు జగదీష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. అయ్యప్ప భక్తుల కోసం నిర్వహించిన ప్రత్యేక ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల నిర్వహణలో ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కనుపూరు.జగదీష్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ ప్రాంగణమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. దీక్షలో ఉన్న అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం గొప్ప పుణ్యకార్యమని ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ముందు కొచ్చి చొరవ చూపిన కనుపూరు.జగదీష్ ను వెంకన్నపాళెం గ్రామ ప్రజలు, అయ్యప్ప భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమాలలో కోట మండలంలోని చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన అయ్యప్ప భక్తులు, వెంకటేశ్వర స్వామి మాలధారులు, అత్యంత భక్తి శ్రద్ధలతో యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు...

# ఆరోగ్యం పై ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి

## - ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డా ప్రమీలదేవి





ప్రజాభూమి ప్రతినిధి –తిరుపతి కలెక్టరేట్:

ప్రస్తుత పరిస్థిలలో ఆరోగ్యం పై ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి అని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డా ప్రమీలదేవి తెలిపారు. శనివారం ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో స్టే హైజెనిక్, స్టే హెల్త్స్, స్టే హ్యాపీ ఈ కార్యక్రమంను వైద్య, ఆరోగ్య మరియు సెక్యూరిటీ, సానిటరీ సబ్బంది చే స్వచ్చాంధ్ర ప్రతిజ్ఞ చేయుంచి, వారికి ప్రభుత్వము తెలియచేసిన 10 అంశాలు పై అవగాహన పెంచికోవాలని ఆరోగ్యం పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్ఎంఓ సివిల్ సర్జన్ డా.రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో, సూపరింటెండెంట్ డా ప్రమీలదేవి వారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా సూపరింటెండెంట్ డా ప్రమీలదేవి మాట్లాడుతూ ఆరోగ్యము అనేది ముఖ్యంగా వ్యక్తి గత, పరిసరాల పరిశుభ్రత, త్రాగునీరు పై ఆధార పడి ఉంటుందని మనం క్వాలిటీ మైంటైన్ చేస్తే చక్కటి ఆరోగ్యం ఉ ఒంటుందన్నారు. న్యూట్రిషన్ కూరగాయలు, పండ్లు, విత్తనాలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని, డీప్ ఫ్రై ఆహారం చాలా తక్కువగా తీసుకోవాలని, అన్నం, మైదా, స్వీట్స్ చాలావరకు తగ్గించాలని, ఆరోగ్యకరమైన నూనెనే వంటలో వాడాలని, ప్రోటీన్ ఒక కిలో బరువుకు 1 నుండి 1.2 గ్రాములు మాత్రమే తీసుకోవాలని, అతిగా తినడం మానేయాలని, పొట్టకు ఆహారం 80% వరకు మాత్రమే తినాలని, కనీసం రోజులో 12-14 గంటలు ఇంటర్మిట్టెంట్ ఫాస్టింగ్ ఉంటే మెటబ్లోక్ హెల్త్ కు ఉ పయోగమన్నారు. ఫీజికల్ హెల్త్, శారీరక శ్రమ ప్రతి మనిషికి ఉండాలి, ప్రతి రోజూ ప్రతి వ్యక్తి 7 వేలు నుండి 10 వేలు అడుగులు నడవాలని, యోగా అభ్యాసం కనీసం 30 నిమిషాల నుండి 60 నిమిషాలు ప్రతి అరగంట లేదా 40 నిముషాలు కు ఒకసారి కూర్చున్న చోటు నుండి లేచి నడిస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. నిద్ర, ప్రతి మనిషి రోజులో 7 గంటల నుండి 9 గంటలు వరకు ప్రశాంతంగా నిద్రపోవాలని, నిద్రపోయే ఒక గంట ముందు టివి, సెల్ ఆఫ్ చేయాలని, పడుకొనే రూమ్ శుభ్రంగా, చల్లగా, చీకటిగా వుండాలన్నారు. స్ట్రెస్ కంట్రోల్, మెంటల్ హెల్త్ మానసిక ఒత్తడి లేకుండా చూచుట ఆరోగ్యానికి చాలా ముఖ్యం, ప్రతి రోజూ, ప్రతి వ్యక్తి కనీసం 10 నిముషాలు ధ్యానం చేయుట మంచిది, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రకృతి తో సమయాన్ని వెచ్చించాలని, స్మోకింగ్, మధ్యపానం మనేయాలన్నారు. ప్రెవెంటివ్ హెల్త్ చెకప్స్ ముందస్తుగా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సంవత్సరానికి ఒక సారి షుగర్, లిపిడ్స్, కిడ్నీ, లివర్, థైరాయిడ్, విటమిన్ -డి, పరీక్షలు, దగ్గరగా రక్తపోటు, వయస్సుకు తగినట్టు కాన్సర్ స్క్రీనింగ్ కోలన్, ప్రొస్టేట్, బ్రెస్ట్, సర్వీ్ఖ మొ నవి మరియు తరచుగా వైద్యులు సూచించిన మేరకు వాక్సినేషన్ వేసుకోవాలన్నారు. మైంటైన్ హెల్త్ బాడీ కంపోసిషన్ -వయసుకు తగ్గ బరువు ఉండాలి. ముక్యంగా బాడీ ఫ్యాట్, విస్కెరల్ (కడుపు /పొట్ట ) ఫ్యాట్ తగ్గాలి -బాడీ మాస్ ఇండెక్స్ 20-24 వరకు ఉండాలి. ఎన్విరాంన్మెంట్ పరిసరాలు పరిశుభ్రత ముఖ్యం. వాతావరణ కాలుష్యం,-పొగ, ప్లాస్టిక్,పేష్టిసిడ్స్ నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. త్రాగు నీరు పరిశుభ్రత, ఫిల్టర్డ్ అయి ఉండాలి, వీలైతే కాచి చల్లార్చి త్రాగడం మంచిది. మైండ్ సెట్, సోషల్ లైఫ్ సమాజ సభ్యులు తో మంచి సత్సంబంధాలు తో ఉంటే ఎక్కువ కాలం జీవించవచ్చు. స్నేహితులు, కమ్యూనిటీ వాకర్స్ తో కలసి, మెలసి జీవించుట ముఖ్య%శీ%. హెల్త్ హ్యాబిట్స్ ఫర్ ది బ్రెయిన్ మెదడు ఆరోగ్యం గా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ పేపర్, పజిల్స్, సంగీతం వినుట,కొత్తగా నేర్చుకొనుట, మానసికంగా ఊళ్ళసంగా ఉండుట చేయాలి. ఆప్షనల్ :ఎవిడెన్స్ బేస్డ్ సప్లీమెంట్స్ వైద్యులు సూచనలు మేరకు విటమిన్ - డి, ఒమేగా -3,బి 12,పసుపు, మేగ్నేషి యం మొదలుగునవి తీసుకోవాలని సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. డా. రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యాంగా వుండాలంటే ఎక్కువ దూరం నడవడం, పరిశుభ్రమైన ఆహారం, మంచి నిద్ర, యోగా, ధ్యానం, కండరాల కదలిక, తరచుగా వైద్య, ఆరోగ్య పరీక్షలు చేయుంచుకోవాలని, ఆహారం వండే ముందు, తినే ముందు, మరుగుదొడ్లుకి పోయిన తరువాత చేతుల శుభ్రత, వాష్ రూమ్, మరుగుదొడ్లు లోనే మూత్రం పోయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు, కుటుంబం సభ్యులు, స్నేహితులు, బంధువులు,ఇంటి చుట్టుపట్ల సభ్యులు తో సన్నిహితంగా, ఉండాలని, ఉంటే 10 సం. నుండి 20సం. వరకు వయస్సును పెంచుకోవచ్చని తెలిపారు.. ఈ కార్యక్రమం లో డా.ఠాగూర్, డా శ్రీనివాసులు, డా.శ్రీకర్ , నర్సింగ్ స్టాఫ్, సానిటరీ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి వీడ్కోలు పలికిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి –రేణిగుంట:

తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన ముగించుకుని నేటి శనివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగుపయనమైన గౌరవ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ సాదర వీడ్కోలు లభించింది. భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఏర్పేడు మండలంలో ప్రసిద్ధి గాంచిన మాధవమాల హ్యాండీ క్రాఫ్ట్ ఉడ్ కార్వింగ్ క్లస్టర్, శ్రీకాళహస్తి కలంకారీ క్లస్టర్ ప్రాశస్త్యాన్ని వివరించి శ్రీ వేంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందచేసిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్. హైకోర్టు రిజిస్ట్రార్ పార్థసారథి, చిత్తూరు జిల్లా ఉమ్మడి డిస్టిక్ జడ్జి అరుణ సారిక, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తదితరులు భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సాదర వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గారికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ గారు ఎంతో ప్రసిద్ధి గాంచిన ఏర్పేడు మండలం మాధవమాల ఉడ్ కార్వింగ్ ఆర్టిజాన్ క్లస్టర్ నందు తయారు చేయబడిన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమ జ్ఞాపికను అందించారు.

# విజ్ఞాన వికాసానికి గ్రంధాలయమే వేదిక



నారాయణవనం ప్రజాభూమి ప్రతినిధి

విజ్ఞాన వికాసానికి గ్రంధాలయమే వేదికని ఎంపీడీవో వి అరుణ అన్నారు. నారాయణవనం గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు లో భాగంగా రెండో రోజు శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు కేవలం పుస్తకాలు భద్రపరిచే బాండాగారాలు కాదని అవి విజ్ఞాన వికాసానికి వేదిక అని తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అందుబాటులో ఉన్నప్పటికీ వ్యక్తిగత విజ్ఞానాన్ని పెంపొందించే శక్తి ఒక పుస్తక పఠనానికి మాత్రమే ఉందన్నారు. ప్రతి విద్యార్థి విధిగా కొంత సమయాన్ని గ్రంథాలయంలో గడపాలని అన్నారు. చదువు యొక్క ప్రాముఖ్యతను పుస్తకాలు యొక్క విలువలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి యం జీవన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చికిత్సలో ఆవిష్కరణలకు ఎస్వీఐసిసిఏఆర్ వేదిక

## తిరుపతిలో నాల్కాన్ 2025 ఘనంగా ప్రారంభం

## లంగ్ క్యాన్సర్ అవగాహన



ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి (అమరనాథ్) – తిరుపతి.

శ్రీవెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ (ఎస్వీఐసిసిఏఆర్) ఆధ్వర్యంలో, ఇండియన్ సొసైటీ ఫర్ స్టడీ ఆఫ్ లంగ్ క్యాన్సర్ (ఐఎస్ఎస్ఎల్సి) 16వ వార్షిక సదస్సు నాల్కాన్ 2025 శనివారం తిరుపతి లోని ఫార్చ్యూన్ సెలెక్ట్ గ్రాండ్ రిడ్జ్‌లో ఘనంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా నుండి ప్రముఖ వైద్య నిపుణులు, పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మధ్యాహ్నం 12:10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పలువురు అతిథులు పాల్గొని లంగ్ క్యాన్సర్‌పై తాజా పరిస్థితులు, సవాళ్లు, అవసరాలపై కీలక సూచనలు చేశారు. టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ చీఫ్ అడ్వైజర్ డా. కైలాష్ శర్మ, దేశంలో పెరుగుతున్న లంగ్ క్యాన్సర్ భారాన్ని ప్రస్తావిస్తూ అధునాతన చికిత్సా కేంద్రాల అవసరాన్ని నొక్కిచెప్పారు. ఎస్వీఐసిసిఏఆర్ నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్‌ను అభినందించారు. ఫౌండేషన్ సిఎఫ్ఓ శ్రీ కుమార్ నందుల, టాటా ట్రస్టులు దేశవ్యాప్తంగా సరసమైన క్యాన్సర్ కేర్ అందుబాటుకు చేస్తున్న సేవలను వివరించారు. స్విమ్స్ డైరెక్టర్, చాన్సలర్ డా. ఆర్ వి. కుమార్, లంగ్ క్యాన్సర్ చికిత్స పరిణామాన్ని వివరించి ఎంబిబిఎస్ పాఠ్యాంశంలో లంగ్ క్యాన్సర్ కేర్‌ను చేర్చాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. ఐఎస్ఎస్ఎల్సి అధ్యక్షులు డా. దిగంబర్ బెహెరా, లంగ్ క్యాన్సర్‌లో ప్రారంభ దశ స్క్రీనింగ్ అత్యంత కీలకమని, ముందస్తు నిర్ధారణ చికిత్సా ఫలితాలను గణనీయంగా మెరుగుపరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. దివ్య ఖోస్లా (ఐఎస్ఎస్ఎల్సి), డా.నరేంద్ర హులికల్ (ఐఏఎస్ఓ) తదితరులు పాల్గొన్నారు. నాల్కాన్ 2025 ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. లక్ష్మీ సంధ్యా, సమయానికి స్క్రీనింగ్, అవగాహన కార్యక్రమాలు, కమ్యూనిటీ స్థాయి విద్య లంగ్ క్యాన్సర్ నియంత్రణలో కీలకమైనవని తెలిపారు. ఆర్గనైజింగ్ చైర్మన్ ప్రసాంత్ పెనుమాడు, సదస్సును విజయవంతం చేయడానికి సహకరించిన ఐఎస్ఎస్ఎల్సి, అధ్యాపకులు, నిపుణులు, ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంతో పాటు లంగ్ క్యాన్సర్ నివారణ, స్క్రీనింగ్, నిర్ధారణ, ఆధునిక చికిత్సా పద్ధతులు అనే అంశంపై శాస్త్రీయ సెషన్ కూడా నిర్వహించారు.

# కమ్మపల్లి ప్రభుత్వ పాఠశాల గిరిజన విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అభ్యసిస్తున్న ముగ్గురు గిరిజన బాల,బాలికలకు ఉచిత సైకిళ్లను ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ చినబా బు చేతుల మీదుగా రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్‌నాథ్ లింగుట్ల వారి సౌజన్యంతో పంపిణీ చేశారు. ఈ సందర్బంగా చినబాబు మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి పాఠశాలకు నడిచి వచ్చే విద్యార్థులకు సైకిళ్లు గొప్ప సహాయంగా నిలుస్తాయని విద్య అందరికీ చేరేలా దాతలు చేస్తున్న సహకారం అభినందనీయమని, ఇలాంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ప్రతిరోజూ బడికి హాజరై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు గర్వకారణం కావాలని సూచించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన విద్యా సంస్కరణలు దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొంటూ, విద్యార్థులు ఈ అవకాశాలను ఉపయోగించుకునిఉన్నత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.. చినబాబు ద్వారా అందిన ఈ సహాయానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శభాపతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్కుర్తి ప్రభుత్వ పాఠశాల గిరిజన విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిరూరల్

అక్కుర్తిలో గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదువుతున్న ఇద్దరు గిరిజన బాలబాలికలకు ప్రధానోపాధ్యాయురాలు జయకుమారి చేతుల మీదుగా రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల సౌజన్యంతో సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయకుమారి మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి పాఠశాలకు నడిచి వచ్చే విద్యార్థులకు సైకిళ్లు గొప్ప సహాయంగా నిలుస్తాయని విద్య అందరికీ చేరేలా దాతలు చేస్తున్న సహకారం అభినందనీయమని, ఇలాంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ప్రతి రోజూ బడికి హాజరై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు గర్వకారణం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాశం, రాజు, చెంగల్రాయులు, చంద్రయ్య, రమీజా, గోపి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు...

# శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల నాసా పరీక్షలో ప్రతిభ



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిటౌన్

స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో 6 వ తరగతి నుంచి 9 వ తరగతి వరకు గల అన్ని ఓరియంటేషన్ విద్యార్థులకు నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) సంస్థ వారు నిర్వహించిన పరీక్షలో 21 మంది విద్యార్థులుఎంపిక అవ్వడం జరిగింది. ఈ విద్యార్థులందరికీ నాసా వారి తరపున పాఠశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా కిట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. రూపాదేవి మాట్లాడుతూ నాసా వంటి ప్రపంచస్థాయి సంస్థల నుంచి గుర్తింపు పొందేలా గొప్పగా ఎంపిక అయిన విద్యార్థులు ప్రాజెక్టులను తయారు చేయాలని, అవి వారి ప్రతిభకు నిదర్శనంగా ఎంపిక కావాలని ఆశిస్తున్నామని తెలిపారు. నాసా సంస్థ వారు విద్యార్థులకు కేటాయించినటువంటి కిట్లను వారికి అందించడం నాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు.అనంతరం ఎ.జి.ఎం సురేష్ మాట్లాడుతూ ఈ గుర్తింపు మరందరో విద్యార్థులకు ప్రేరణగా నిలిచి గొప్ప లక్ష్యాల వైపు నడిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ త్రివేణి, ఎస్ -బ్యాచ్ ఇన్చార్జ్ శ్రీహరి. నాసా ఇంచార్జ్ కవిత పాల్గొన్నారు.

# శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షునిగా బాలు



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలంలో దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో పని చేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, కవి, రచయిత, మిమిక్రీ కళాకారులు కయ్యూరు.బాలసుబ్రమణ్యం అంతర్జాతీయ సాహితీ సంస్థ శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ నాగభూషణం ప్రకటించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ.. సాహిత్య, సాంస్కృతిక పరంగా తను సంస్థకు సేవలు అందిస్తానని వర్ధమాన కవులు, కళాకారులను సంస్థ వేదికగా ప్రోత్సాహిస్తానని తనకి ఈ అవకాశాన్ని ఇచ్చిన సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కత్తిమండ.ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు, ఈశ్వరీ నాగభూషణంకి ధన్యవాదాలు తెలిపారు...

# ప్రభుత్వ లక్ష్యంమే సామాజిక న్యాయం



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

ప్రభుత్వ లక్ష్యం సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే అందులో భాగమే స్వచ్ఛంద్రా – స్వచ్ఛ దివస్ కార్యక్రమం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని మండల టిడిపి అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి అన్నారు. తాసిల్దార్, ఎంపీడీవోలు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలను అధికారులతో సందర్శించారు. విద్యార్థిని, విద్యార్థులు చేతులు పరిశుభ్రం చేసుకునే విధానం పై అవగాహన కల్పించారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన మరుగు దొడ్లను పరిశీలించి మరుగు దొడ్లను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వాటిని ఉపయోగించుకునే విధంగా విద్యార్థిని, విద్యార్థులకు అలవాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఆవరణంలో మధుసూదన్ రెడ్డితో పాటు తాసిల్దార్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్, ఎంఈఓ ఆనందం, టిడిపి మైనార్టీ నాయకుడు రంతుల్లా, తదితరులు చెట్లు నాటారు. పాఠశాల నిర్వహణ పై అధికారులు ప్రధానోపాధ్యాయుడు మస్తానయ్యను ప్రశంసించారు...

# ఫ్లెక్సిబుల్, వేరబుల్ యాంటెన్నాస్ ఫర్ బయో మెడికల్

## - ఐ.ఓ.టి అప్లికేషన్స్ పేరుతో ఐదు రోజులు ఎఫ్.డి.పీ కార్యక్రమం






ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ లోని ఈ.సి.ఈ విభాగం ఆధ్వర్యంలో ఫ్లెక్సిబుల్ అండ్ వేరబుల్ యాంటెన్నాస్ ఫర్ బయోమెడికల్ అండ్ ఐ.ఓ.టి అప్లికేషన్స్ పేరుతో ఐదు రోజుల ఎఫ్.డి.పీ కార్యక్రమాన్ని నవంబర్ 11 నుండి 15, 2025 వరకు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధునిక యాంటెన్నా సాంకేతికతలు, ఫ్లెక్సిబుల్ యాంటెన్నాల రూపకల్పన, బయోమెడికల్ మరియు ఐ.ఓ.టి అనువర్తనాలు, పరిశోధన పరికరాలు మరియు సిమ్యులేషన్ సాధనాల పై విస్తృత శిక్షణ అందించబడింది. మొదటి రోజు ఉదయం డా.వై.నీరజ, ప్రొఫెసర్ అండ్ హెడ్, ఈ.సి.ఈ. ఆధునిక యాంటెన్నా సాంకేతికతలు మరియు యాంటెన్నా పారామీటర్లు అంశం పై మాట్లాడగా..మధ్యాహ్నం డా.బి. మాలకొండ రెడ్డి, ప్రొఫెసర్, ఈ.సి.ఈ. ఫ్లెక్సిబుల్ మరియు వేరబుల్ యాంటెన్నా పదార్థాలు, రూపకల్పన పరిమితులు మరియు సవాళ్లు గురించి వివరించారు. తదుపరి రోజుల్లో డా.పి. శ్రీనివాసులు, డా.వి.రవి ప్రసాద్ నాయుడు, డా.శక్తి మురుగన్, మరియు డా.పి.జనార్దన్ సై కుమార్ వంటి నిపుణులు ఎస్.ఎ.ఆర్ విశ్లేషణ, మైక్రోస్ట్రిప్ యాంటెన్నా రూపకల్పన, రీకాన్ఫిగరబుల్ యాంటెన్నాలు, ఐ.ఓ.టి వేరబుల్ ఇంటిగ్రేషన్లు, తాజా పరిశోధన ధోరణుల పై శిక్షణ అందించారు. ఈ ఎఫ్.డి.పీలో విభిన్న రాష్ట్రాల నుండి సుమారు 60 మంది అధ్యాపకులు మరియు పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పలు ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులు ఈ శిక్షణలో చురుకుగా పాల్గొని మేటి నైపుణ్యాలను పొందారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎఫ్.ఎస్.ఎస్ సాధనం పై ప్రత్యేక హ్యాండ్స్ – ఆన్ సెషన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో యాంటెన్నా సిమ్యులేషన్, విశ్లేషణ మరియు ప్రాయోగిక పరీక్షా విధానాలను నేర్చుకున్నారు. చివరి రోజు డా.శశి కుమార్, సి.ఈ.ఓ, నెక్స్టెరా వేవ్, బెంగళూరు, ఫ్లెక్సిబుల్ యాంటెన్నాల రూపకల్పన, సబ్‌స్ట్రేట్ ఎంపిక మరియు వి.ఎన్.ఏ పరీక్ష అంశాల పై అనుభవాత్మక శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా డా. వై. నీరజ, కోఆర్డినేటర్‌గా డా.పి. జనార్దన్ సాయి కుమార్, కో–కోఆర్డినేటర్‌గా చందలూరు మోహన్ వెంకట శివ ప్రసాద్, బాధ్యతలు నిర్వహించారు, కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ దత్తాత్రేయ శర్మ ల్, ప్రిన్సిపల్ డా.కే. విశ్వక్సేనా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు...

# అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయండి

## -ఆర్డిఓ కిరణ్మయి కోరిన ఎన్ ఎస్ ఆర్ కాలనీ వాసులు



ప్రజాభూమిప్రతినిధి నాయుడుపేట రూరల్

తిరుపతి జిల్లా నాయుడుపేట పురపాలక సంఘం పరిధిలోని రెండో,మూడో వార్డు లో ఉన్న స్థానిక ఎన్ఎస్ఆర్ కాలనీ లో కాలనీలో సుమారు 500 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. రైల్వే గేటు మరమ్మతుల పనుల పేర్లతో గుత్తేదారులు స్థానిక కాలనీ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సూళ్లూరుపేట రెవెన్యూ అధికారి ఆర్డీవో కిరణ్మయినీ ఎన్ఎస్ఆర్ కాలనీ వాసులు కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్ఎస్ఆర్ కాలనీ నందు గల 78 నెంబర్ రైల్వే గేటును గత మూడు నెలలుగా మరమ్మతుల పేర్లతో గేట్లను మూసి కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని ఎన్నో కుటుంబాలు ఆ గేటు ద్వారానే రాకపోకలు కొనసాగించాలని అదేవిధంగా ప్రతిరోజు తెల్లవారుజామున కూలి పనులకు విద్యార్థులు స్కూలుకి కాలేజీలకి వెళ్లడానికి మరియు ఎవరైనా మృతిచెందిన దేహాన్ని తీసుకువెళ్లడానికి చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న దారిని మూసివేయడం వల్ల విద్యార్థులు స్కూలుకి వెళ్లాలంటే సుమారు నాలుగు కిలోమీటర్లు నడిచిపోవాలని ఏదైనా ప్రమాదవశాత్తు మరణం జరిగినప్పుడు పాత తాసిల్దారు కార్యాలయం వద్ద మా స్మశానం దగ్గరకు తీసుకువెళ్లాలని. వృద్ధులు ఎవరైనా హాస్పిటల్ కి వెళ్ళాలి అన్న ఇబ్బందికరంగా మారింది. అంతేకాకుండా ఆ గ్రామానికి సంబంధించిన ఈ పని నిమిత్తం ఆ గేటు ద్వారానే వెళ్లాలని ఎన్ఎస్ఆర్ కాలనీ గ్రామస్తులు ఆర్డీవో కిరణ్ మొరపెట్టుకున్నారు. సమస్యను పై స్థాయి వారికి దృష్టికి తీసుకుని వెళ్లి మ గ్రామానికి అండర్ పాస్ ఏర్పాటు చేసే విధంగా సమస్యను త్వరలో పరిష్కరించాలని వారు కోరారు. అనంతరం ఆర్డిఓ కిరణ్మాయి మాట్లాడుతూ అండర్ పాస్ చేసే విధంగా మీకు కృషి చేస్తానని ఆమె గ్రామస్తులకు మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ.వెంకటేష్, మున స్వామి, వెంకటరమణయ్య, అశోక్, యువరాజ్, తులసిరామ్, పెంచలయ్య, వేంకటేశ్వర్లు, మోహన్, శివాజీ,మరియు తదితరుల పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట పురపాలక సంఘంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం







ప్రజాభూమి ప్రతినిధి – సూళ్లూరుపేట టౌన్

స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 15 తేదీ శనివారం సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్టే హైజెనిక్ వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత అనే కార్యక్రము నిర్వహించడం జరిగింది. సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలో గల అన్ని వార్డులలో చెట్లు నాటడం, డివైడర్లు మరియు కాలిబాట యందు పిచ్చి మొక్కలు శుభ్రం చేయించుట జరిగినది. పట్టణ వీధుల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో భాగముగా స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల జి.యన్.టి రోడ్డు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో షార్ రోడ్డు సూళ్లూరుపేట నందు విద్యార్థులుచే వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత ప్రతిజ్ఞ చెప్పించారు. పుర ప్రజలు కూడా కాలుష్య నియంత్రణ కోసం బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేయరాదు. ఇంటిలోని చెత్తా చెదారాలను రోడ్డు పైన వేయకుండా చెత్త బకెట్లో ఉంచుకొని మున్సిపాలిటీ సిబ్బంది వచ్చినప్పుడు వారికి తడి చెత్త పొడి చెత్త విడివిడిగా అందజేయాలని మరియు చుట్టూ పక్క ప్రదేశాలలో కూడా శుభ్రంగా ఉంచుకోవాలని సూళ్లూరుపేట పురపాలక సంఘం కమిషనర్ కె.చిన్నయ తెలియజేశారు. సూళ్లూరుపేట పురపాలక సంఘంలో ప్రతి సచివాలయం యందు సెక్రటర్లచే మరియు మెప్మ ఆర్.పి లతో స్టే హైజెనిక్ ప్రతిజ్ఞ మరియు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, వార్డు ఎన్విరాన్మెంట్ అండ్ శానిటేషన్ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, శానిటరీ మేస్త్రీలు, మెప్మ సిబ్బంది, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

# పేద విద్యార్థులకు పీ హెచ్ సీ వైద్య బృందం దాతృత్వం

## డాక్టర్ ధనుష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాద రక్షలు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి కేవీబి పురం

కేవీబి పురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడీ చిన్నారులకు పిచ్చాటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య బృందం పాదరక్షలు పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటుకుంది. శనివారం పిచ్చాటూరు పీ హెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ ధనుష్, మిత్రులు ఆధ్వర్యంలో వైద్య బృందం కేవీబి పురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చేరుకొని ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ ధనుష్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే భావి భారత పౌరులని.. వారు చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ధనంజయిలు, సీ హెచ్ ఓ శివయ్య, పిచ్చాటూరు వైద్య బృందం, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్త, హెల్పర్ పాల్గొన్నారు.

# రవి నగర్ రైతు భరోసా కేంద్రం లో రైతులకు యూరియా పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ మర్రి ప్రమీల చేతుల మీదుగా యూరియా పంపిణీ చేశారు. గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు డా.పాశిం సునీల్ కుమార్ గారి సహకారంతో..ఏఎంసి చైర్మన్ మర్రి ప్రమీల మాట్లాడుతూ.. సబ్సిడీ రేటుకు యూరియా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూరియా కొరకు కార్డులు తప్పనిసరిగా ఉపయోగించి యూరియా బస్తాలు పొందవచ్చని తెలియజేశారు. భూమి కలిగి వరి పంట సాగు చేసే ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వము పారదర్శకంగా తగిన మోతాదులో యూరియా పంపిణీ చేయబడుతుందని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పలగాటి భాస్కర్ రెడ్డి తెలియజేశారు. కూటమి ప్రభుత్వము రైతుల పక్షపాతి ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పలగాటి.శ్యామసుందర రెడ్డి, యారటపల్లి.వసంత కుమార్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దారా.సురేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మర్రి.పోలయ్య, చిరంజీవి, మీజూరు. చంద్ర ప్రకాష్, రైతులు, అగ్రికల్చర్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు...

# నేత్రప్రదాయణిగా దేశమ్మ

**• అమ్మవారి తీర్థంలో కంటిలో కల్లడం ఇక్కడ ప్రత్యేకం • పలు రాష్ట్రాల నుంచి విచ్చేస్తున్న భక్తులు**

**• దేవాదాయ శాఖ ఆద్వర్యంలో ఆలయ నిర్వహణ • అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతున్న ఆలయం**





ప్రజాభూమి ప్రతినిధి – నగరి:

సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నది అందరికీ తెలిసిందే. మనిషి అవయవాల అన్నింటిలో కళ్లకు చాలా ప్రాముఖ్యత ఉంది.అలాంటి కనులకు సంబంధించి ప్రత్యేక ఆలయం తిరుమల రాజుకండ్రిగలో దేశమ్మ ఆలయంగా ప్రసిద్ధి చెందింది. భక్తులకు వరాలు ఇస్తున్న అమ్మవారని రాష్ట్ర నలుమూల నుంచే కాకుండా కర్నాటక, తమిళనాడు, వంటి రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కంటి వ్యాధులు నయం కావాలని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. కళ్లకు సంబంధించి ఎలాంటి వ్యాధులైన ఈ తల్లి దయతో తీరుతాయని భక్తుల నమ్మకం. ఆడి నెలలో వచ్చే అన్నీ మంగళవారాల్లో అమ్మవారికి విశేషంగా మొక్కులుతీర్చుకునే రోజుల నినమ్ముతుంటారు. ఆలయ చరిత్రను పరిశీలిస్తే 1870లో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఆలయాన్ని ఎవరు నిర్మించింది అని కచ్చితంగా సరైన చరిత్ర లేదు. కానీ ఆలయాన్ని గురించి ఇక్కడ పెద్దలు చెప్పే కథల ప్రకారం ఆలయ ప్రాశ్యస్థంలో వుంది. పూర్వం ఈప్రాంతమంతా కీకారణ్యంగా వుండేదని, ఈ అడవిలోకట్టెలు కొట్టి పొట్టపోసుకునే పేదవారు ఎక్కువగా వుండేవారని చెబుతుంటారు. అలా పూర్వం ఒకరోజు ఒక అవ్వ ఈ అడవిలోకట్టెలు కొట్టుకుంటుండగా ముళ్లు ఆమె కంటికి గుచ్చుకుందని కంటి చూపు కోల్పోయిందట అప్పుడు ఒక బాలిక అక్కడికి వచ్చి ఆ అవ్వను ఓదార్చి ఇంటికి తీసుకుపోయిందని, అప్పుడే ఆ అవ్వతో బాలిక మాట్లాడుతూ నీకు ముళ్లు గుచ్చుకుని కంటి చూపు పోయిన ప్రాంతంలో ఒక విగ్రహం వుందని, ఆ విగ్రహానికి గుడికట్టిస్తే నీకళ్లు బాగు అవుతాయని చెప్పిందట.



అక్కడకు సమీపంలో పల్లం వుందని, అక్కడ గుంత తీస్తే నీళ్లు వస్తాయిని తెలిపిందా బాలిక . అలాగే ఆ నీటితో ఆ విగ్రహానికి అభిషేకం చేసి, ఆతీర్థంను కంటిలో పోసుకుంటే అంతా శుభమే జరుగుతుందని చెప్పిందంట. దాంతో ఆ అవ్వ బాలిక చెప్పినట్టు అక్కడ త్రవ్వి చూడగా అక్కడ విగ్రహం వుంది, దేశ సంచారం చేస్తూ అక్కడ స్థిరపడినందున దేశమ్మ అనే పేరును పెట్టి గ్రామస్థుల సహకారంతో ఆ ప్రాంతంలో అమ్మవారిని ప్రతిష్టించి సమీపంలోని నీటితో అభిషేకం చేసి ఆ నీటిని ఆ అవ్వ తన కంటిలో పోసుకుందంట. వెంటనే ఆ అవ్వకు కంటి చూపు రావడం జరిగిందని చెబుతారు. అప్పటి నుండి దేశమ్మ ఆలయాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తున్నారు. ఇలా అమ్మవారిని దర్శించుకుని అభిషేక జలాన్ని కంటిలో పోసుకుంటే కంటికి సంబంధించిన వ్యాధులు అవుతున్నాయి. నయం అలాగే మరో కథ కూడా ఈ అనే ఆలయానికి వుందని స్థానికులు తెలిపారు. పూర్వం శివుడు కైలాసంలో శివ-శక్తి తాండవం ఆడుతుండగా శివుడా? శక్తా? బేధాభిప్రాయాలు వచ్చాయని, దాంతో శివుని శాపం వల్ల అలిగిన శక్తి భూలోకానికి బయలుదేరింట. ఇలా దేశ సంచారం చేసి తనకు తపస్సు చేసుకోవడానికి అనువైన స్థలం ఎక్కడ దొరుకుతుందా అని వెతుకుతుండగా ఈ అరణ్యంలో నచ్చి అమ్మవారు వెలిసినట్టు పూర్వీకులు తెలిపారు. అప్పటి నుంచి అమ్మవారిని దర్శించకునే భక్తుల నేత్ర సమస్యలు నయం అవుతుండడంతో ఈ స్థలం ప్రసిద్ధి చెందిందని కూడా స్థానికులు పేర్కొంటున్నారు. అదేవిధంగా మరో కథ కూడా వాడుకలో వుంది. పూర్వం కార్వేటినగరం పాలించిన రాజు ఈ ప్రాంతంలో వేటకు వచ్చి విశ్రాంతి కొరకు ఇక్కడ విశ్రమించారట. అప్పుడు ఆ రాజుకు కళ్లు కనిపించకుండా పోయాయట. అప్పుడు దేశమ్మ ప్రత్యక్షమై తాను అక్కడ కొలువై వున్నానని, సమీపంలోని గుంటలోని నీరు తెచ్చి తన విగ్రహానికి అభిషేకం చేసి అ నీటితో కళ్లలో పోసుకుంటే నీకు కంటి చూపు తిరిగి వస్తుందని చెప్పి మాయం అయ్యిందట. దాంతో కార్వేటినగరం రాజు అమ్మవారి చెప్పినట్టే చేస్తే కంటి చూపు తిరిగి వచ్చిందట. అనంతరం ఆ రాజు అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేశారని స్థానికులు చెబుతున్నారు.అయితే దేశమ్మ, ఓరుగుంటాలమ్మలు అక్కాచెల్లెళు అని, ఓరుగంటాలమ్మకు పోతురాజు సిద్ధిరాజు అని ఇద్దరు కుమారులు వుండేవారని తెలిపారు. దేశమ్మ ఒక రోజు తన చెల్లెలు పిల్లల్ని చూడడానికి దేశమ్మ వెళితే దిష్టి తగులుతుందని పిల్లలను ఆమెకు చూపలేదట. గంపకింద పిల్లలను దాచి వుంచిందట. ఇక్కడ ఎవరు లేదని అబద్ధం చెప్పిందంట. అప్పుడు ఆమె తన దివ్యదృష్టితో చూసి గంప కింద వున్న పిల్లల్ని గంపకిందే రాళ్లుగా మార్చిందంట. వెంటనే ఓరుగుంటా లమ్మ తన బిడ్డల్ని చూసి ఆగ్రహావేశంతో విభూదిని మంత్రించి వదిలిందట అప్పుడు దేశమ్మ తల ఎగిరి గుడి వద్ద పడిందట. ఇప్పటికీ ఓరుగుంటాలమ్మ గుడి వద్ద దేశమ్మ తల అలాగే వుందిని స్థానికులు అంటున్నారు. పోతురాజు, సిద్దిరాజులు దారి చూపుతారని, ఓంఅని శబ్దం చేసి ఇక్కడ తపస్సు చేసిందని, అందువల్ల ఓరుగుంటాలమ్మ అనే పేరు వచ్చిందని అంటున్నారు. ప్రతి మంగళవారం దేశమ్మకు, శుక్రవారం ఓరుగుంటాలమ్మకు విశేష పూజలు జరుపుతున్నారు. నగరి పట్టణానికి తూర్పు పడమరలుగా గ్రామ దేవతలుగా దేశమ్మ, ఓరుగుంటాలమ్మలు నిలిచి ప్రసిద్ధి చెందారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్లో జాతర అత్యంత వైభవంగా జరుపుతారు..శ్రీ దేశమ్మ తల్లి భక్తులకు నిత్యం నేత దోహం కలిగినటువంటి వారికి అమ్మవారి అభిషేక తీర్థంను వారి నేత్రాలకు వేసినయడల ఎటువంటి దోషాలైనా నయం అవుతాయని భక్తుల విశ్వాసం. అంధులకు అమ్మవారిని ఏడు వారాలు లేదా 11 వారాలుపాటు దర్శించుకుని వారికి కలిగిన నేత్ర దోషాలును తొలగించుకునేవారు. అలాగే కళ్యాణం కొరకు అమ్మవారి ఉత్సవమూర్తిని దేవస్థానం ఆవరణ ముందు ఊరేగింపు చేసిన ఎడల వారికి తొందర్లోనే కళ్యాణం అవుతుందని భక్తుల నమ్మకం. అదేవిధంగా సంతానభాగ్యం లేని వారికి కూడా అమ్మవారిని దర్శించుకుంటే.సంతానం కలుగుతుందని స్థలపురాణం ద్వారా తెలుస్తోంది. అయితే సంతానం కోసం అమ్మవారిని ఐదు, ఏడు లేదా 9 వారాలు అభిషేకం చేసినా సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ అమ్మవారిని ఆడి, ఆవడి మాసంలో భక్తులు పొంగళ్లుపెట్టి పూజిస్తే కోరిన కోర్కెలు తీర్చి భక్తులకు నమ్మకం కలిగిస్తున్నట్టు భక్తుల నమ్మకం.

# సాంకేతిక లోపంతో పని చేయని సదరన్ సైట్

**• అంగవైకల్యం కలిగిన వారికీ ఇబ్బందులు • రెండు రోజులలో గడువు ముగింపు**


**• కంప్యూటర్లో సాంకేతిక అంశాలను రిపేర్లు చేయాలని డిమాండ్ • కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాండీ అరుణాచలం**



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

సదరం స్లాట్ బుకింగ్ లో ఏర్పడిన సాంకేతిక లోపాన్ని తొందరగా రిపేర్ చేసి జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సామాజిక న్యాయం చేయాలని కెవిపిఎన్ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాండీ అరుణాచలం శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అరుణాచలం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఈ నెల 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు అన్ని మీసేవ కేంద్రాల్లోనూ సంబంధించిన పంచాయతీ సచివాలయంలోనూ అర్హత కలిగిన వాళ్లు అంగవైకల్యం ఉన్నవాళ్లు బుకింగ్ చేసుకోవాలని ప్రభుత్వ అధికారులు పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు తెలియపరిచారు, కానీ ఇప్పటికీ రెండు రోజులు అవుతున్నా కంప్యూటర్లో మొరాయించి సదరన్ స్లాట్ బుకింగ్ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రతి సచివాలయం దగ్గర ప్రజలు రెండు రోజులుగా పనులు మానుకొని సచివాలయం దగ్గర ఎదురుచూస్తున్న సచివాలయ సిబ్బంది సైట్ ఓపెన్ కావడం లేదు రేపటికి రండి అని తెలియజేస్తాఉన్నారు. మిగిలిన రెండు రోజులు కూడా ఇలాగే కొనసాగితే దివ్యాంగుల పరిస్థితి ఇబ్బందికరంగా మారుతుందని వెంటనే తిరుపతి జిల్లా అధికారులు సత్యవేడు మండల ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని దివ్యాంగులకు సామాజిక పింఛన్లు పొందడానికి సదరన్ స్లాట్ బుకింగ్ ద్వారా డాక్టర్ సర్టిఫికెట్లు ప్రధానమని సర్టిఫికెట్ లేనిదే 100 శాతం అంగవైకల్యం ఉన్న వారికి కూడా సామాజిక పింఛన్లు పొందే అర్హత లేదు కావున సదరం స్లాట్ బుకింగ్ అనేది మొదటి ఘట్టం కావునవెంటనే స్పందించి కంప్యూటర్లో వస్తున్న సాంకేతిక అంశాలను రిపేర్లు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి కంప్యూటర్లో వస్తున్న సాంకేతిక అంశాలను రిపేర్లు చేయాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో చివరి 9 నెలలు సదరన్ సర్టిఫికెట్ పొందడానికి అవకాశం లేకుండా చేసిందని ఇప్పుడు అధికారంలో వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా 18 నెలల కాలంలో ఇది రెండవ సారి మాత్రమే సదరన్ స్లాట్ బుకింగ్ అవకాశం కల్పించింది. బుకింగ్కు అవకాశం కల్పించిన ప్రతిసారి రెండు రోజులకే బుకింగ్ కంప్లీట్ అయిపోయిందని సైట్ పనిచేయడం లేదని అర్హత ఉన్న వారికీ కూడా అవకాశం కల్పించడం లేదని ఆయన విమర్శించారు. సమాజంలో వస్తున్న మార్పులు కారణంగా వాయు కాలుష్యం నీటి కాలుష్యం ఆహార కల్తీ వలన రోడ్డు ప్రమాదాల వలన సగటు మానవులు 50 సంవత్సరాలకే శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తక్కువై బీపీ షుగర్ థైరాయిడ్ గుండెజబ్బులు కారణంగా మంచానికే పరిమితం అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ తరుణం లో పరిపాలించే ప్రభుత్వాలు సామాజిక బాధ్యతగా సంక్షేమ పథకాల్లో భాగంగా పింఛన్లు ఇచ్చే పరిస్థితి ఆనవాయితీగా కొనసాగుతుంది దానికి మొదటి మెట్టు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం డాక్టర్ల సర్టిఫికెట్ తీసుకోవాలి గతంలో డైరెక్టర్ గా డాక్టర్లే పేషంట్లను పర్యవేక్షించి సర్టిఫికెట్లు మంజూరు చేసేవారు. పింఛన్లు పెంపుదల వలన లబ్ధిదారులు తగ్గించడం కోసం ఆన్లైన్ సర్టిఫికెట్ మంజూరు విధానాన్ని ప్రభుత్వాలు ఏర్పరచడం వలన లబ్ధి జరగడంలో ఆలస్యం అవుతుందని ఆయన తెలిపారు. పింఛన్ల పొందే వారిలో అత్యధిక భాగం ఎస్సీ, ఎస్టీ, బీసీలు కావున సదరన్ స్లాట్ బుకింగ్ విధానాన్ని నిరంతరం కొనసాగించాలని అప్పుడే అర్హులైన వారికి న్యాయం జరుగుతుందని కూటమి ప్రభుత్వం ఆ విధమైన నిర్ణయం తీసుకొని దివ్యాంగులందరికీ సామాజిక భద్రత పింఛన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# టీటీడీకి ఎలక్ట్రిక్ బస్సు విరాళం



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

పూణేకు చెందిన పినాకిల్ మొబిలిటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.74.24 లక్షల విలువైన విద్యుత్ బస్సును శనివారం టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు శ్రీవారి ఆలయం ఎదుట బస్సు తాళాలను డిప్యూటీ ఈవో లోకనాథంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల ట్రాన్స్ పోర్ట్ డిఐ వెంకటాద్రి నాయుడు పాల్గొన్నారు.

# భారత క్రికెటర్ శ్రీచరణికి టీటీడీ చైర్మన్ అభినందనలు



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

ఇటీవల జరిగిన మహిళా క్రికెట్ వరల్డ్ కప్ లో భారత్ జట్టు ఘన విజయం సాధించడంలో కీలకపాత్ర వహించిన కడప జిల్లాకు చెందిన భారత మహిళా క్రికెటర్ శ్రీచరణిని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు అభినందించారు.శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం అనంతరం శ్రీచరణి శనివారం తిరుమలలోని క్యాంప్ కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆమెను శాలువతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రీవారి ఆశీస్సులతో భవిష్యత్తు లో క్రికెట్లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా చైర్మన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి కూడా పాల్గొని శ్రీచరణికి అభినందనలు తెలిపారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

ఆదివారం 16 నవంబర్ 2025

# ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా జాబ్ మేళా కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి కేవిబి పురం

తిరుపతి జిల్లా ప్రతి నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని , అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ మరియు సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో కోనేటి ఆదిమూలం , శాసనసభ్యులు, సత్యవేడు నియోజకవర్గం వారి యొక్క సహాయ సహకారాలతో ఎంకేటి మహల్, పిచ్చాటూరు నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిధులు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జాబ్ మేళా ను ఉద్దేశించి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు 20 లక్షలు ఉద్యోగాలలో భాగంగా సత్యవేడు నియోజకవర్గంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఇక్కడ ఈరోజు జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి 13500/- నుంచి 25000/- వరకు వేతన సదుపాయం కలదు అని తెలియజేశారు అదేవిధంగా ఉద్యోగంలో సెలెక్ట్ కాని వారికి త్వరలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ప్రభుత్వ పాలటెక్నిక్ కళాశాల ,సత్యవేడు నందు స్కిల్ హబ్ ఏర్పాటు చేశామని అందులో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తాను అని తెలియజేశారు. స్థానిక శాసన సభ్యులు గారు మాట్లాడుతూ జాబ్ మేళాకు హాజరైన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 15 కంపెనీలు హాజరవడం జరిగినది ఇందులో దాదాపు 750 ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. కావున హాజరైన యువతీ యువకులు మీకు నచ్చిన కంపెనీలో ఇంటర్వ్యూకి హాజరై ఉద్యోగం పొందాలని గౌరవ ఎమ్మెల్యే గారు తెలియజేశారు. మన సత్యవేడు నియోజకవర్గం లో






ప్రతి 90 రోజులకు ఒకసారి సత్యవేడు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి ఒక మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఒక జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది అని గౌరవ ఎమ్మెల్యే గారు తెలియజేశారు. ఆర్. లోకనాథం, డిఎస్డివో, ఏపీ ఎస్ ఎస్ డి సి, మాట్లాడుతూ.. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాకి 15 బహుళ జాతీయ కంపెనీలు మెగా జాబ్ మేళాకు హాజరు అవ్వగా 212 మంది హాజరవుగా, 102 మంది వివిధ కంపెనీలకు ఉద్యోగ అర్హత పొందడం జరిగినది అలాగే 21 మంది ఇంటర్వ్యూకు షార్ట్ లిస్ట్ అవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ గారు, ఎంపీడీవో, పిచ్చాటూరు మండలం, శ్రీ ఇల్లన్ గోవన్ గారు, ఏఎంసీ చైర్మన్, నాగలాపురం, ఆర్. లోకనాథం,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, తిరుపతి జిల్లా, స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు మరియు ఏపీ ఎస్ ఎస్ డి సి తిరుపతి జిల్లా సిబ్బంది మొదలగువారు పాల్గొనడం జరిగినది.

# తిరుమలలో మరింత ఆకర్షణీయంగా సూచిక బోర్డుల ఏర్పాటు

## పలు రాష్ట్రాలలో శ్రీవారి ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి: టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి(తిరుమల)



తిరుమలలో శ్రీవారి భక్తుల సౌకర్యార్థం, వివిధ ప్రాంతాలను భక్తులు సులువుగా గుర్తించేలా సూచిక బోర్డులను మరింత ఆకర్షిణీయంగా తీర్చిదిద్దాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శనివారం ఉదయం అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, తిరుమలలో భక్తులు వివిధ ప్రాంతాలకు సకాలంలో చేరుకునేలా ఉచిత బస్సులను పెంచాలని సూచించారు. తిరుమలలో ఘన వ్యర్థ పదార్థాలను వేగంగా తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా టిటిడి ఆలయాలలో ఉత్సవాల సమయాలలో ఆలయాల సుందరీకరణలో భాగంగా గార్డెన్ విభాగం, ఎలక్ట్రికల్ విభాగాలు పరస్పరం సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇటీవల శ్రీవారి బ్రహ్మోత్సవాలలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళా బృంధాలు శ్రీవారి భక్తులను ఆకట్టుకునేలా కళాప్రదర్శనలు ఇచ్చిన నేపథ్యంలో కళా బృందాలను అభినందిస్తూ ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు ఉత్తరాలు రాయాలని, సంబంధిత కళాబృందాల పోటోలను పంపాలని సూచించారు. అదేవిధంగా, అప్పలయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు సులువుగా గుర్తించి వెళ్లేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టిటిడి ఉద్యోగులు నివాసం ఉండే వినాయక నగర్ క్వార్టర్స్ లలో పెయింటిగ్స్, క్లీనింగ్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి భూముల మాస్టర్ డేటాబేస్ ను ఏర్పాటు చేయాలని, కల్యాణ మండపాల నిర్వహణపై నివేదిక తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ఏజెన్సీ ఏరియాలలో ఆలయాల నిర్మాణాల కోసం భూసేకరణకు సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లకు ఉత్తరాలు రాయాలని సూచించారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో ఆలయాల నిర్మాణాలకు సంబంధించి సదరు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలతో ఉత్తర ప్రత్యుత్తరాలను వేగవంతం చేయాలన్నారు. తిరుపతి రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి శ్రీవారి మెట్టుకు భక్తుల వెళ్లేందుకు ప్రైవేట్ వాహనదారులు భక్తుల నుండి అధిక ధరలు వసూళ్లు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిపై చర్యలు చేపట్టాలని విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారులను ఆదేశించారు. ఒంటిమిట్ట, అమరావతి, తిరుచానూరు ఆలయాల మాస్టర్ ప్లాన్ లపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. ఆలయాలలో లైటింగ్, గ్రిల్స్, తదితర అంశాలపై ఆర్కిటెక్ అధికారుల సూచనలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కె.వి.మురళీకృష్ణ, ఎఫ్ఎ అండ్ సిఏవో ఓ. బాలాజీ, ఐటీ జీఎం డి. ఫణికుమార్ నాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతిలో వేడుకగా కార్తీక దీపోత్సవం

## • గోవింద నామస్మరణతో మారుమోగిన టీటీడీ పరిపాలన భవనం మైదానం • భారీ సంఖ్యలో హాజరైన భక్తులు

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి(తిరుమల)



తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం మైదానంలో శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా కార్తీక మహాదీపోత్సవం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై సామూహిక దీపారాధన చేశారు. ముందుగా ఎస్వీ సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యంలో మంగళ ధ్వని, తిరుమల ధర్మగిరి వేద పాఠశాల ఆగమ పండితులు రాఘవేంద్ర వేదస్వస్తి, అనంతరం దీప ప్రాశస్త్యాన్ని తెలియజేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి, శ్రీచతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారికి తిరుమల శ్రీవారి ఆలయ అర్చకులు వైఖానస ఆగమశాస్త్రబద్ధంగా విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, శ్రీనివాసర్చన నిర్వహించారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయం పండితులు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు. ఆ తర్వాత అర్చక స్వాములు శ్రీ మహాలక్ష్మి పూజ చేపట్టారు. అనంతరం ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో ప్రదర్శించిన శ్రీ లక్ష్మి ఆవిర్భవం నృత్య రూపకం భక్తులను ఆద్యంతం ఆకట్టుకుంది. తరువాత భక్తులతో దీప మంత్రం మూడు సార్లు పలికిస్తూ సామూహిక లక్ష్మీ నీరాజనం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఒక్కసారిగా చేసిన దీపారాధనతో మైదానం వెలుగుతో నిండిపోయింది. చివరగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గోవిందనామాలు పాడుతుండగా నక్షత్రహారతి, కుంభహారతి సమర్పించారు. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు జి.భాను ప్రకాష్ రెడ్డి, జేఈవో వి. వీరబ్రహ్మం దంపతులు, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకులలో ఒకరు మరియు ఆగమ సలహాదారులు కృష్ణశేషాచల దీక్షితులు, సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో ఆనందరాజు, హెచ్‌డిపీపీ సెక్రటరీ శ్రీరాం రఘునాథ్, అర్చక బృందం, వేద పండితులతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు

**మద్యం సేవించి వాహనం నడిపినందుకు కోర్టు 9 మందికి 90000 జరిమానా**

**- ఓజిలి ఎస్సై కుర్ర శ్రీకాంత్**

ప్రజాభూమిప్రతినిధి - ఓజిలి



తిరుపతి జిల్లా ఓజిలి మండలం లో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఓజిలి ఎస్సై కుర్ర శ్రీకాంత్ డేగ కన్ను వేశారు. ఆ క్రమంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 9 మందిపై కేసులు నమోదు చేసి శనివారం నాయుడుపేట కోర్టు కు హాజరు పరిచారు. నాయుడుపేట కోర్టు న్యాయమూర్తి ఒక్కొక్కరికి 10000 చొప్పున జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఓజిలి ఎస్సై కుర్ర శ్రీకాంత్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి ఎవరైనా వాహనాలు నడిపితే పదివేల జరిమానా విధించడం జరుగుతుంది అని అన్నారు.

## భరతనాట్య ప్రదర్శనతో అలరించిన చిన్నారులు

ప్రజాభూమిప్రతినిధి - తిరుచానూరు



తిరుచానూరులోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా శనివారం సాయంత్రం చిన్నారుల భరతనాట్య ప్రదర్శనలు అలరించాయి. తిరుపతికి చెందిన మంజుల కళానిధి సంస్థ ఆధ్వర్యంలో, మహారాణి ఆహిల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని పుష్ప నృత్యాలయం బృందం నాట్యచారిణి పుష్ప నేతృత్వంలో అందించిన భరతనాట్య నృత్యాలు ప్రేక్షకులను ముగ్ధులను చేశాయి. హేమవర్షిని, సాయి సుప్రజ, సంముఖి ప్రియ, జోస్నిక వంటి చిన్నారుల కళాత్మక ప్రదర్శనలకు సభలోని ప్రేక్షకులు చప్పట్లతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం అనంతరం శిల్పారామం ఏఓ సుధాకర్, మంజుల కల్చరల్ ట్రస్టు చైర్మన్ బి. జయరామయ్యను దుశ్శాలువతో సత్కరించి, చిన్నారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ వేడుకలో ఎలక్ట్రికల్ సూపర్వైజర్ వెంకటేశ్వర రెడ్డి, ఫీల్డ్ సూపర్వైజర్ పప్పి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కోట మండలం తాసిల్దార్ జయ జయ రావుకు చిట్టేడు పిఏసిఎస్ చైర్మన్ చంద్రగిరి ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా కోట మండలం తాసిల్దార్ జయ జయ రావుకు సైక్లోన్ మొంథా ఫైటర్ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకొన్న కోట మండల తహసీల్దార్ జయ జయ రావును చిట్టేడు గ్రామానికి చెందిన కోట మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, చిట్టేడు పిఏసిఎస్ చైర్మన్ చంద్రగిరి మధు శనివారం తహసిల్దార్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రగిరి మధు మాట్లాడుతూ.. మొంథా తుఫాను సమయంలో తహసీల్దార్ జయ జయ రావు సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ తుఫాన్ ఫైటర్ గా అవార్డును అందించడం సంతోషంగా ఉందని అన్నారు...

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్


ప్రజాభూమిప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండల కేంద్రం లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీవో వెంకటరత్నమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో స్వచ్ఛతపై అవగాహన పెంపు అవసరాన్ని వివరించారు. తహసిల్దార్ శ్రీదేవి మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ఆరోగ్యం, అభివృద్ధికి పునాది అని విద్యార్థులకు సూచించారు. ఎంఈఓలు, రవీంద్రనాథ్, ముని సుబ్రహ్మణ్యం, పాఠశాల పిల్లలను ఉద్దేశించి స్వచ్ఛత పాటించడం ప్రతివిద్యార్థి బాధ్యత అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రమణయ్య, మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారణ, చెత్త వర్గీకరణ, చెట్లు నాటడం వంటి అంశాలపై అధికారులు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. విద్యార్థులు స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేసి పాఠశాల ప్రాంగణంలో శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో పరిశుభ్రతపై ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అధికారులు విద్యార్థులకు వివరించారు. గ్రామస్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ కలిసి ప్రతి ఇంటికి స్వచ్ఛత సందేశం తీసుకెళ్లాలని కోరారు. స్వచ్ఛత అనేది ఒక రోజు చేసే పనికాదు, నిత్యజీవితంలో అలవాటు కావాలని తెలిపారు.

## పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక శోభ

ప్రజాభూమిప్రతినిధి : తిరుచానూరు



శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 17 నుండి 25 వరకు తిరుచానూరులో అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ఇందులో భాగంగా టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో తిరుచానూరు తిరుపతిల పలు వేదికలపై ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తాభిలాషులను అలరించేందుకు సిద్ధంగా ఉన్నాయి. తిరుచానూరు ఆస్థానమండపంలో ప్రతిరోజూ ఉదయం 4.30-5.30 గంటల వరకు ఎస్వీ సంగీత నృత్య కళాశాల నిర్వహించే మంగళధ్వనితో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం ఉదయం 5.30-6.30 గంటల మధ్య హిందూ ధర్మ ప్రచార పరిషత్ కళాకారులు లక్ష్మీ సహస్రనామ పారాయణం నిర్వహించనున్నారు. ఉదయం 10-11 గంటల వరకు ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు వేదపారాయణం, అదే సమయం లో ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 'భక్తామృతం' ధార్మికోపన్యాసం నిర్వహించబడుతుంది. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12.30 వరకు ప్రముఖ కళాకారులు భక్తి సంగీత కార్యక్రమాలను అందించనున్నారు. మధ్యాహ్నం 3-4 గంటల వరకు హరికథ పారాయణం, సాయంత్రం 4-5 గంటల వరకు అన్నమయ్య విన్నపాలు, సాయంత్రం 5.30-6 గంటల వరకు అన్నమయ్య సంకీర్తన కార్యక్రమాలు సాగనున్నాయి. తిరుపతిలోని మహతి కళాక్షేత్రం, అన్నమాచార్య కళామందిరం, రామచంద్ర పుష్కరిణి వద్ద, అలాగే తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో ప్రతి రోజు సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 వరకు ప్రముఖ కళాకారులు ఆధ్యాత్మిక, భక్తి, సంగీత, సాంస్కృతిక ప్రదర్శనలతో సందడిని మరింత పెంచనున్నారు. అదేవిధంగా అమ్మవారి వాహనసేవలలో టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, ఒడిస్సా, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుండి 206 ప్రత్యేక కళాబృందాలు తమ సాంస్కృతిక ప్రదర్శనలను అందించేందుకు సిద్ధమయ్యాయి.

## ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు - సుభాష్ పాలేకర్ కృషి ప్రచారకులు విజయ్ రామ్

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడుకండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుభాష్ పాలేకర్ కృషి ప్రసారకులు మరియు సాధకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నీర్పాకోట పంచాయితీలో రైతుకు సంబంధించిన మిన్సల్ మోహన్ బయో ఇన్పుట్స్ తయారీ కేంద్రాన్నిహా బిఆర్సి ఓనర్ మించల మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయ సహకారాలతో ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా మన మండలంలో ప్రతి పంచాయతీలోనూ ఒక బయో ఇన్పుట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. రైతులు రసాయనక ఎరువులకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయంగా పశువుల, ప్రకృతి వనరులతో సహజ సిద్ధంగాతయారు చేసే ఇన్పుట్స్ వినియోగించాలని సూచించారు. రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గ చూపాలని తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్సి సెంటర్ ను తిరుపతి జిల్లా డిపిఎం షణ్ముగం ఆదేశాలతో ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన జీవ ఉత్పత్తి రకాలు ఘనజీవామృతం, ద్రవ జీవమృతం, పంటలో తెగుళ్ళకు నివారణకు వాడే కషాయాలు ద్రవంనిబ్రహ్మాస్త్రం, వావిళ్ళకు, వేప గింజల ద్రావణం. పంట ఎదుగుదలకు, దిగుబడికి వినియోగించే పంచగవ్య, పుల్లటి మజ్జిగ, చేప బెల్లం ద్రావణం ప్రతి ఒక్కటి ఈ కేంద్రంలో లభించునని తెలిపారు. దేశీయ విత్తనాలు, పిఎండిఎస్ కిడ్స్, వ్యవసాయ పరికరాలు అందుబాటులో తెచ్చామన్నారు. భావితరాల మనుగడకు ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేస్తేనే భూమి ఆరోగ్యం, మన అందరి ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. అనంతరం ప్రకృతి వంటకాలతో మంచి రుచికరమైన భోజనాన్ని అందించారు...

## బీహార్ లో జరిగిన ఎన్నికలలో ఘన విజయం

### సూళ్లూరుపేట బిజెపి శ్రేణులు సంబరాలు

ప్రజాభూమి ప్రతినిధి - సూళ్లూరుపేట టౌన్



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట బిజెపి శ్రేణులు బీహార్ లో జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించిన సందర్భంగా బిజెపి శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. బీహార్ లో జరిగిన ఎన్నికలలో 203 స్థానాలను సాధించి ఘన విజయం సాధించిన ఎన్.డి.ఏ కూటమి 89 స్థానాలు సాధించి అతి పెద్ద పార్టీగా నిలిచిన భారతీయ జనతా పార్టీ ఘన విజయాన్ని పురస్కరించుకొని సూళ్లూరుపేట భారతీయ జనతా పార్టీ నాయకులు స్థానిక సూళ్లూరుపేట బస్టాండ్లో విజయోత్సవ సంబరాలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడిపత్తి ఆదినారాయణ మాట్లాడుతూ.. ఒకనాటి బీహార్ లోని అరాచక శక్తుల్ని నిర్మూలించడమే కాకుండా నేడు స్వయం శక్తితో ఎదుగుతున్నటువంటి బీహార్ ప్రజలు తిరిగి మరల బిజెపికి పట్టం కట్టడం అనేది భారతీయ జనతా పార్టీపై బీహార్ ప్రజలను నమ్మకమని వమ్ము చేయకుండా బీహార్ అభివృద్ధికి బిజెపి కృషి చేస్తుందని బీహార్ ప్రజలకు బిజెపి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరని విజయభాస్కర్ రెడ్డి, తన్నీరు శేషగిరిరావు, రాచర్ల.కృష్ణమూర్తి, నూతలపాటి.శ్రీనివాసులు, ఈశ్వరరావు, సురేష్, తడ మండలం తేజ రెడ్డి, మన్నె.ముద్దు పద్మజ, పిచ్చుక.సూరిబాబు, ఇంగిలాల.సాగర్, దుర్గి.రమేష్,, పాశం.శివ, శశి కుమార్, వెలుగు శ్రీనివాసులు, బాలాజీ, మొదలగు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## టీటీడీ చైర్మన్ ను కలసిన కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి



తిరుమల తిరుపతి దేవస్థానముల చైర్మన్ బీయర్ నాయుడు ను రాష్ట్ర కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తోట వాసుదేవ్ రాయల్ శనివారం తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ ను కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు దేవ్ రాయల్ శాలువ తో ఘనంగా సత్కరించారు. తోట వాసుదేవ్ రాయల్ డైరెక్టర్ గా పదిమందికి ఉపయోగపడేలా మంచి పనులు చేయాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని చైర్మన్ బిఆర్ నాయుడు ఆకాంక్షించారు. వాసుదేవ్ రాయల్ తో పాటు శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు కూడా టీటీడీ చైర్మన్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ

### టీడీపీ సీనియర్ నాయకులు గాలి.మురళి నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు



తిరుపతి జిల్లా తొట్టంబేడుమండలంలోని ఇలగనూరు పంచాయతీలో కనపర్తి మార్గంలోని అన్ని గ్రామాల రైతులకు యూరియాను సచివాలయంలో ఒక ఎకరాకు మొదటి విడత మూడు బస్తాల చొప్పున నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుదీర్ రెడ్డి సూచనల మేరకు రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగింది. గాలి.మురళీ నాయుడు మాట్లాడుతూ..సచివాలయంలో కార్డుల పంపిణీ ఆన్లైన్లో నమోదు కార్యక్రమం ఆలస్యం కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానిని ప్రభుత్వం గుర్తించి త్వరితగతిన రైతులకు సౌకర్యం కల్పించాలని కాలయాపన చేయకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని మురళి నాయుడు అగ్రికల్చర్ అధికారులను, సచివాలయ సిబ్బందిని కోరడం జరిగింది. వారు స్పందించి ఆన్లైన్ సమస్య ఉన్నందున ఇబ్బందికరంగా ఉందని తెలియజేశారు. ప్రభుత్వం రైతులకు అంచలంచెలుగా యూరియా కొరత లేకుండా రైతులను ఆదుకుంటారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు నాయుడు, వట్టికుండల.మునిరత్నం నాయుడు, తెలుగు యువత నాయకులు మద్దినేని.సురేష్ నాయుడు, అంకయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు...

## రైతులకు వరంలా వేరుశెనగ విత్తనాలు

**సూళ్లూరుపేట ఫెడ్ ఫార్మా ప్రొడ్యూసర్స్ కంపెనీ తుమ్మల కన్నయ్య నాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని నెలవాయి గ్రామంలో రైతుల సంక్షేమం కోసం సులూరుపేట ఫార్మా ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ ముందడుగు వేసింది. జాతీయ ఆహార నూనె గింజల పథకం కింద భాగంగా.. తుమ్మల.కన్నయ్య నాయుడు ఆధ్వర్యంలో టిసిజిఎస్ -1694 వేరు శెనగ విత్తనాలను స్థానిక రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్ కండ్రిగ మండలం రైతులు, రైతులకు అధిక దిగుబడులు సాధించే అవకాశాలు మరింత మెరుగవుతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. నాణ్యమైన విత్తనాల అందుబాటుతో సాగు వ్యయాలు తగ్గి ఆదాయం పెరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. రైతుల అభివృద్ధే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తామని సూళ్లూరుపేట ఫాట్ ఫార్మ ప్రొడ్యూసర్స్ అధినేత తుమ్మల కన్నయ్య నాయుడు తెలిపారు...

# శ్రీకాకుళం ఎయిర్ పోర్టు నిర్మాణానికి రంగం సిద్ధం

### ముందుకొచ్చిన ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సీఎం చంద్రబాబు సమక్షంలో కుదిరిన ఎంఓయూ



ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం : ఉత్తరాంధ్రకు మరో ఎయిర్ పోర్టు రానుంది. శ్రీకాకుళంలో నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు సంబంధించి ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఎయిర్ పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మధ్య ఈమేరకు అవగాహనా ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమక్షంలో అధికారులు ఎంఓయూ పత్రాలు మార్చుకున్నారు. శ్రీకాకుళం జిల్లాకు ఎయిర్ పోర్ట్ రాకతో ఉత్తరాంధ్ర ప్రాంతంలో కనెక్టివిటీ పెరుగుతుందని, అలాగే పర్యాటక రంగానికి దోహదపడుతుందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. ఎయిర్ పోర్ట్ నిర్మా ణంతో ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తుందని సీఎం అన్నారు. ఎయిర్ పోర్టు నిర్మాణానికి ప్రస్తుతం స్థల పరిశీలన జరుగుతోంది. మౌలిక వసతులు, రెగ్యులేటరీ అనుమతులపై ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఏపీ ఎయిర్ పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కలిసి పనిచేయనున్నాయి.

# పరిశుభ్రత.. ఆరోగ్య ఆంధ్ర సాకారానికి అత్యంత కీలకం



### వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రత చాలా ముఖ్యం
### ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ఆరోగ్య ఆంధ్ర సాకారానికి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రతపై దృష్టిసారించాలని.. సమష్టి భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ శనివారం విజయవాడ రూరల్ గూడవల్లిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తే సమాజం అంతా పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. మనతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్య మహాభాగ్యాన్ని పొందవచ్చు అన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటినుంచి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా తడి చెత్త -పొడి చెత్తను వేరుచేసి సామాజిక బాధ్యతగా ముందడుగు వేస్తున్న మహిళలకు జాయింట్ కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. అదే విధంగా గ్రీన్ అంబాసిడర్లను సత్కరించారు. అంగన్వాడి, వైద్య ఆరోగ్యం, స్వయం సహాయక సంఘాల స్టాళ్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో డీపీవో పి.లావణ్య కుమారి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం.సుహాసిని, పంచాయతీరాజ్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

### - ట్రిబుల్ ఐటీ డైరెక్టర్. కుమారస్వామి గుప్తా



ప్రజాభూమి, వేంపల్లె

ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. ట్రిబుల్ ఐటీ ఉన్నత విద్య మరియు పోటీ పరీక్షలు విభాగం అధికారి డాక్టర్ డి. కోనప్ప ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన గీతం విశ్వ విద్యాలయం వారిచే "మనలోని నాయకుడిని వెలికితీయడం మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ మీకు విశ్వాసం మరియు దృక్పథంతో నాయకత్వం వహించడానికి ఎలా శక్తినిస్తుంది అనే అంశంపై"శనివారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ ప్రొఫెసర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అకాడమిక్ పరిజ్ఞానంతో, నాయకత్వ లక్షణాలతో దేశంలోని ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థల్లో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.



అంతేకాకుండా నాయకత్వం వహించి దేశానికి ఉపయోగపడాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఈ సదస్సుకు విచ్చేసిన ముఖ్య వక్త డా.రామ్ కుమార్, మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డా. విష్ణు లక్ష్మణ్ లు మాట్లాడుతూ చదివే విద్యార్థులకు వ్యూహాత్మక ఆలోచన మరియు సమర్థవంతంగా నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలు, యాజమాన్యం అభ్యాసం ద్వారా నాయకత్వ విశ్వాసం అభివృద్ధి చెందాలన్నారు. నేటి క్రియాశీలక వ్యాపార ప్రపంచానికి విజనరీ నాయకత్వ నైపుణ్యాలు ఎంతైనా అవసరమని అన్నారు. వాస్తవ ప్రపంచ అంతర్ దృష్టిలను ఎదుర్కోవడంలో నాయకత్వ లక్షణాలు ఏ విధంగా ఉపయోగపడతాయి అనే అంశంపై సవివరంగా విద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి డా. పెనుగొండ రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాష్, మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ హెడ్ డా. కళ్యాణ్ చక్రవర్తి, విజయ్, గీతం విశ్వవిద్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి అంబులం పూజ

### స్వామియే శరణం అయ్యప్ప అంటూ వేడుకున్న భక్తులు



ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని మైత్రి లేఔట్ లో శ్రీపతి చిన్న బాలు డు, రామ మునెమ్మ కుమారుడు శ్రీపతి చక్రవర్తి నివాసంలో శనివారం అయ్యప్ప స్వామి అంబులం పూజను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అరటి మొద్దులతో మండపాలను ఏర్పాటు చేసి రక, రకాల పువ్వులతో అలంకరించిన మండపాల లో అయ్యప్ప స్వామి,గణపతి, కుమారస్వామి విగ్రహాలకు పూలమాలలతో ప్రత్యేకంగా అలంక రించారు. ఈ సందర్భంగా గురుస్వాములు వెంకటరామిరెడ్డి, హరా స్వామి, టైలర్ శివారెడ్డి లు ముందుగా గణపతి, కుమార స్వామిలకు భక్తి శ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. అనంత రం అయ్యప్ప స్వామ విగ్రహానికి పంచామృత అభిషేకం, కుంకుమ, చందన, పసుపు, భస్మాభి షేకాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి అయ్యప్ప మాల ధరించిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామియే శరణమయ్యప్ప అంటూ స్వామిని వేడు కున్నారు. అంతరం అయ్యప్ప స్వామి 18 మెట్లను ప్రత్యేకంగా అలంకరించి పడిపూజ కార్య క్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ఆలపించిన భక్తి గీతాలతో ప్రాంగణమంతా మార్మోగింది. ఈ సందర్భంగా శ్రీపతి చక్రవర్తి స్వామి మాట్లాడుతూ ప్రతి ఏటా అయ్యప్ప మాల ధరించి తన నివాసం లో అంబులం పూజ అంగరంగ వైభవంగా నిర్వహి స్తూ వస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు భిక్షను ఏర్పాటు చేశారు.

# ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి చేస్తాం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ లో త్వరలో అభివృద్ధి పనులు మొదలుపెడుతున్నామని బద్వేలు ఆర్టీసీ డిపోమేనేజర్ నిరంజన్ తెలిపారు. శనివారం పోరుమామిళ్ల ఆర్టీసీబస్టాండ్ ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మీడియాస మావేశంలో మాట్లాడుతూ పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ కు ప్రతిరోజు దాదాపు 5 వేలమంది ప్రయాణికులు వస్తున్నారని, 100 కు పైగా సర్వీసులు తిరుగుతున్నాయన్నారు. దీంతో ఇక్కడ ప్రయాణిస్తున్న వారికి మూత్ర విసర్జనకు, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న విషయమై నాదృష్టికి వచ్చిందన్నారు. ప్రయాణికుల ఇబ్బందులు, సమస్యలుదృష్టిలో ఉంచుకుని మొదట మూత్రశాలపనులు ప్రారంభిస్తామన్నారు. ఆర్టీసీ పార్కింగ్ లో తప్ప బయట వాహనాలు నిలపరాదని, నిలిపితే వారి వాహనాల టైర్లలో గాలి తీసి వెయ్యి రూపాయలు జరిమాన విధిస్తామని, వాగ్వాదం చేస్తే కేసులు పెట్టి జైలుకు పంపుతామన్నారు. ప్రతి సర్వీసు సమాచారం కంట్రోలర్ మైక్ ద్వారా చెబుతారని, నోటీసు బోర్డు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఆర్టీసీ బస్టాండ్ లోకి బయటి ఆటోలు రానీయకుండా ఆపాలని, వచ్చిన వారిపై కేసులుపెట్టాలని సూచిం చారు.

పోలీసుల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయిస్తామన్నా రు.చుట్టూ పరిశుభ్రంగాఉంచాలనికోరారు. శబరిమల కు బస్సులు బద్వేలుడిపోపరిధిలోఇప్పటివరకుశబరిమల కు బస్సులు నడపలే దని,ఇప్పుడు శబరిమలకునడుపుతున్నామని,అయ్యప్పస్వామిమాల ధరించిన స్వాములు ఆర్టీసీ బస్సు లు వినియోగించుకోవాలని కోరారు. కిలోమీటర్ కు 57రూపాయలతో ఒక్క రోజుకు వెయ్యి రూపాయలు అవు తుందన్నారు. 36సీట్లు, ఉచితం గా మరో 7సీట్లుఇస్తామన్నారు.ప్రయివేటుబ స్సులుఆ శ్రయించిప్రమాదాలుతెచ్చుకోవద్దని,సురక్షి తంగా ప్రయాణాన్ని అందించే ఆర్టీసీ బస్సులోప్రయాణించాలన్నారు.అరుణాచలం, శ్రీహరికోట కు ప్రత్యేక సర్వీసులునడుపుతున్నామన్నారు .ప్రతిఆదివారంసీతారాంపుర ం ద గ్గ ర లోని నారాయణ స్వామి మఠం కు నడుతామన్నారు. ఇక్కడ మరో 5 మరుగుదొడ్లు నిర్మాణం చేసి 24 గంట లు సేవలు అందిం చేలా చూస్తామన్నారు. దాతలు ముందుకు రావాలి బద్వేలు డిపో పరిధిలోని అన్ని బస్టాండ్ లలో దాతల సహాయంతో మిరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేశా మని,పోరుమామిళ్ల లో కూడా దాత లు ముందుకు రావాలని కోరారు. కంట్రోలర్ జమాల్పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ లో జమాల్ బాషాతప్పమరెవ్వరూలేరని డిపోమేనేజర్ తెలిపారు. బద్వేలు, మైదుకూరు డిపోల బస్సు లను కంట్రోల్ చేసే బాధ్యతజమాల్ బాషా కుతప్పనాగరాజుకుఎలాంటి హక్కు లు లేవన్నారు.

నాగరాజు కు బస్టాండ్ కు రావద్దని చెప్పేందుకుపిలిచినారాలేదన్నారు. ఒకవేళ నాగరాజు వస్తే కేసులు పెడ తామని చెప్పారు. అతిక్రమించిన షాపులకుజరిమానపోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్లోఏర్పాటు చేసిన షాపులకు ఇచ్చిన లైసెన్సుల మేర కు పెట్టుకోకుండానిబంధనలుఅతిక్రమించి పెట్టిన షాపుల కు జరిమానాలు విధించా రు.

వ్యవసాయ పనిముట్ల కోసం పెట్టిన షాపు పండ్లదుకాణంనడుతు న్నారని స్థానికులు చేసిన పిర్యాదు పై ఆయన 5వేల రూపాయలు జరి మానాలు విధిం చారు. ఇంకా పలు షాపులకుజరిమానాలు విధించారు. ఈకార్యక్రమంలో డిఎంఇ శ్రీనివాస వర్మ,కంట్రోలర్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి..

ప్రజాభూమి, ధర్మవరం

డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఇష్టానుసారం నోరు పారేసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. ధర్మవరం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం చిలకం ప్రెస్ మీట్ లో మాట్లాడారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ఇష్టానుసారం మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారు..
శ్రీధర్ రెడ్డి వయసు పెరిగిందే కానీ బుద్ధి పెరగలేదు..
జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి



రిజిస్ట్రేషన్ పత్రములో 45.80 ఎకరాల భూమి ఉంది, అది వెబ్లాండ్ లో 77.54 ఎకరాలకు ఏ విధంగా పెరిగిందో అక్కడే మీ అవినీతి కబ్జాల బాగోతం బయటపడిందని తెలిపారు. సర్వేనెంబర్ 295, 296 లో ఏ విధంగా భూమి పెరిగిందో ప్రజలకు తెలియజెప్పాలని పెద్దిరెడ్డికి సవాల్ విసిరారు. పెద్దిరెడ్డిలో నిజాయితీ ఉంటే మీరు దోషులు కాకపోతే మీరే సి.బి.ఐ ఎంక్వైరీని కోరి మీ నిజాయితీని నిరూపించుకోవాలని వారు సవాల్ విసిరారు. నేటి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిస్వార్థ నాయకుడని దేశంలో ఎక్కడా లేనివిధంగా స్వయంగా అటవీశాఖ మంత్రి పర్యటించి మీ దోపిడిని భూ భాగోతాన్ని ప్రజల దృష్టికి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. అటవీశాఖ భూములు పెద్దిరెడ్డి కబ్జా చేసేది వాస్తవమేనని వారు తెలిపారు.

అనవసరంగా రాజకీయం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లపై విమర్శలు చేయడం ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. పెద్దిరెడ్డి భూభాగోతం కూడా పవన్ కళ్యాణ్ హెలికాప్టర్లో షూట్ చేసి ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు. ఇకనైనా పెద్దిరెడ్డి బుద్ధి తెచ్చుకొని నోరు అదుపులో పెట్టుకొని తిరుమల కల్తీ నెయ్యి విషయములో వైసీపీ నాయకుల తప్పు, అవినీతి బాగోతం బయటపడుతుందని విచారణ ఎదుర్కొంటున్న సీఐను సీట్ అధికారుల ముందు హాజరవుతున్న క్రమంలో ట్రైన్ లో వస్తున్న సిఐని హత్య కావించారని ప్రజలు కూడా అనుకుంటున్నారని, సీఐ అ నుమాన స్పద మృతి పై నిజ నిజాలు బయటకు తీయాలని వారు తెలిపారు. పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విమ ర్శలు చేయడానికి చిలకం మధుసూదన్ రెడ్డి తీవ్రంగా ఖ ండించారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాత శ్రీధర్ రెడ్డికి మతిభ్రమించిందని, మనిషి పెరిగాడే గాని బుద్ధి పెరగలేదు అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నీతి నిజాయితీగా ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. శ్రీధర్ రెడ్డి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై మాట్లాడితే ఉనికిని కాపాడుకోవాలని, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి దగ్గర మెప్పు పొందాలని విమర్శలు మానుకోవాలి అన్నారు. ఇలాగే మాట్లాడితే జన సైనికులు చూస్తూ ఉరకనే ఉండారన్నారు.



## తిరుమలకు కాలినడకన....

### -జెండా ఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

లోకకళ్యాణార్థం కలియుగ వైకుంఠం తిరుమలకు పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం తిరుమల పాదయాత్ర బృందానికి జెండా ఊపి ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు పట్ట ణంలోని బాలాజీ నగర్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడు తూ, ప్రజలందరూ సుఖ సంతోషా లతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాల న్న ఉద్దేశంతో పాదయాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. పాదయాత్ర బృందంలోని 522 మందికి ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. భక్తులు ఏడు రోజులపాటు కాలినడకన వెళ్లి స్వామివారిని దర్శించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల వెంకటేశ్వర పాదయాత్ర బృందం అధ్యక్షులు పురుషోత్తమ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సుబ్బు, పేట వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్, ఆలయ కమిటీ సభ్యులు టి. పి. వెంకటేశులు, పాదయాత్ర బృందం సభ్యులు సురేష్ రెడ్డి, గోపాల్, హనుమంతు రెడ్డి, శీన తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి అయ్యప్ప మాలధారులకు భోజన సౌకర్యం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో మాలదారులకు సోమవారం నుండి మధ్యాహ్నం వేళ భోజన సౌకర్యం కల్పించనున్నట్లు అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అంతకుముందు దేవాలయంలో మూలవిరాట్ అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ, బాలన్ గురుస్వామి శిష్యబృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీచే మాల ధరించిన అయ్యప్ప భక్తాదులు దీక్ష సజావుగా కొనసాగడానికి దాతలు సహాయ సహకారాలతో మధ్యాహ్న వేళ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిందూపురం పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి అన్నదాన భవన్ లో సోమవారం నుండి జనవరి 3వ తేదీ వరకు మధ్యాహ్నం 1 గంట నుండి 3. 00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అయ్యప్ప మాలధారులు, అయ్యప్ప భక్తులు సద్వినియోగం చేసుకొని స్వామి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు.

## గుత్తి రైల్వే స్టేషన్ అభివృద్ధికి చొరవ చూపండి..!



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు (గుత్తి): గుత్తి రైల్వే స్టేషన్ అభివృద్ధికి పాల కులు చొరవ చూపాలని వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం గుత్తిలో తహశీల్దారు కార్యాలయం వద్ద వైసిపి ఐటి విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ గుత్తి రైల్వే స్టేషన్ ఏర్పడి 159 సంవత్సరాలు అయినా అబివృద్ధి శూన్యం అన్నారు.నూతన రైల్వే స్టేషన్ నిర్మాణానికి సంబంధించి పునాదులు తీసి వదిలేశారు.

మొదటి నుండి గుత్తి రైల్వే డీజిల్ షెడ్, రైల్వే స్టేషన్ అబివృద్ధి పై కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందన్నారు.ఇప్పటికైనా నిధులు కేటాయించి అన్ని రైళ్లు గుత్తి లో ఆగేవిధంగా చొరవ చూపాలన్నారు.స్టేషన్ చుట్టుపక్కల పార్కుల నిర్వహణ కూడా లేదన్నారు. కొత్త పార్కులు ఏర్పాటుచేసి అభివృద్ధి చెయ్యాలని డిమాండ్ చేశారు.

గుత్తి షెడ్ దేశానికే గర్వ కారణంగా ఉంది. దాదాపు 300 ఇంజిన్లు నిర్వహిస్తున్నా గుర్తింపు లేదు.. అలాగే గుత్తి,గుంతకల్లు నుండి హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, గోవా, చెన్నై కు కొత్త ప్యాసింజర్ రైళ్ళను నడపాలని సూచించారు. ఎప్పటినుండో అడుగుతున్నా గుంతకల్లు రైల్వేజోన్ ఇవ్వడం లేదు. విభజన చట్టం ప్రకారం కేటాయించిన కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి నిధులు కేటాయించకుండా తీవ్ర వివక్ష చూపుతున్నారని మండి పడ్డారు.ఇలానే కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాలకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కౌన్సిలర్ వరద రాజులు ప్రచారకమిటి మండల అధ్యక్షుడు దేవేంద్ర, సోషల్ మీడియా మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు గాదిలింగ, అనుష్ రెడ్డి, నాయకులు అరుణ్ కుమార్, సుభాస్ చంద్రబోస్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.


Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రత కార్యక్రమాన్ని

# ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి

- ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ మనస్సు పెట్టి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయి
- స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో "వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత" కార్యక్రమంలో పాల్గొని, గోదావరి వనంలో పూల మొక్కను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నాటారు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేటు జిల్లా కలెక్టరు ప్రాంగణంలో మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత" అనే థీమ్‌తో జిల్లా కలెక్టరేటు ఉద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, గోదావరి వనంలో పూల మొక్కను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, దీనివల్ల వ్యాధులకు దూరం కావచ్చున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని, పుట్టిన రోజు, పెళ్లిరోజు వంటి రోజులలో మొక్కలను నాటి వాటిని పరిరక్షించడం ఒక అభిరుచిగా చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రతి నెల మూడవ శనివారం పట్టణ, గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ, ప్రభుత్వ యేతర సంస్థలలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవంగా పాటించడం జరుగుచున్నదని అన్నారు. దీనిలో భాగంగా ఈ రోజు "వ్యక్తిగత , సమాజ పరిశుభ్రత" థీమ్ తో జిల్లా అంతటా విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మన ఇంటితోపాటు చుట్టు ప్రక్కల పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. బహిరంగ మూత్ర విసర్జన, మలవిసర్జన నివారణకు అవగాహన కల్పించడం, నవసమాజం నిర్మాణం కోసం పారిశుధ్యం ప్రోత్సహించడానికి దృష్టి సారించాలన్నారు. అంగన్వాడీ సెంటర్లు, ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అమలు అయ్యేవిధంగా చూడాలని అన్నారు. పబ్లిక్ టాయిలెట్లు, బస్టాండ్లలో,సామూహిక టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన ఆవశ్యకతను వివరించడంతో పాటు, పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉన్నత పాఠశాలలు, కళాశాలలు నందు ఋతు పరిశుభ్రత నిర్వహణ మరియు సురక్షితమైన పారిశుధ్య పద్ధతులపై అవగాహనకు ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ టాయిలెట్లు, అంగన్ వాడీ కేంద్రాలు మరియు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో పాటు చుట్టూ పరిశుభ్రత డ్రైవ్‌లను నిర్వహించాలని సూచించారు. సామూహిక మరుగుదొడ్ల అవగాహన, నిర్వహణ కోసం స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద, సేవా సంస్థలను భాగస్వామ్యులను చెయ్యాలని అన్నారు. పట్టణ, గ్రామీణ మంచినీటి సరఫరా పరిశుభ్రతపై తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రెస్టారెంట్లు, హొటళ్లు, క్రీపాయింట్లు, ఫుడ్ తోపుడు బండ్లు, తదితర విక్రయ శాలలు వద్ద పరిశుభ్రత .పాటించేలా చూడాలన్నారు. ఆహార పదార్థాలను తయారు చేసేటప్పుడు, వడ్డించేటప్పుడు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని, చేతికి తప్పనిసరిగా గ్లౌజులు తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. శీతాకాలం సీజన్లో అంటూ వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయని, చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక రోగులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, పరిపాలన అధికారి నాంచారయ్య, సెట్ వేల్ సిఇవో కె.యస్.ప్రభాకర రావు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, ఉద్యోగులు, జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి బి.బెన్నీ, సభ్యులు యం.చంద్రశేఖర రావు, రెడ్ క్రాస్ కమిటీ, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 2న ఆక్వా రైతుల ధర్నా

-ఆక్వా రైతులు సంఘం హెచ్చరిక



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

వందల కోట్ల రూపాయలు విదేశీ మార్గద్రవ్యం ఆదాయం భారత దేశానికి రావడానికి కారణమైన ఆక్వా రైతులను ప్రభుత్వం ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, కనీసం మేత తగ్గింపు ధరలను కూడా అమలు చేయించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని దీనికి నిరసనగా డిసెంబరు రెండో తేదీన రొయ్యల రైతులు అందరూ ఆందోళనకు దిగుతామని జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, రైతు సంఘం నాయకులు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాంధీ భగవాన్ రాజు మాట్లాడారు. ఒకవైపు రొయ్యల ధరలు పడిపోవడం, మరోవైపు మేత ధరలు తగ్గించకపోవడం, నాణ్యతలేని సీడ్ తదితరు కారణాలవల్ల 80 శాతం మంది రైతులు తీవ్రంగా నష్టాలు ఊబిలో కూలిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మేత ధరలపై కిలోకి కనీసం 20 రూపాయలు యుద్ధ ప్రాతిపదికన తగ్గించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈనెల 27వ తేదీన కార్యచరణ రూపొందించుకుని ధర్నాకు దిగుతామని గాంధీ భగవాన్ రాజు హెచ్చరించారు. గతంలో కిలోకు మేత ధరలు ఆరు రూపాయలు తగ్గించామని ప్రభుత్వం చెప్పి,జీ ఓ ఇచ్చినా అది రైతులకు చేరకుండా తొక్కిపెట్టేసారని ఆయన విమర్శించారు. కనీసం ఈ రాయితీని కూడా అమలు చేయించలేని చేతకాని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని గాంధీ భగవాన్ రాజు ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో నీటి సంఘం అధ్యక్షులు రాంబద్ర రాజు, ఇంటి శ్రీరాముడు, రామసూరి రాజు, బోనం వెంకట నరసయ్య, మేడిది జాన్ డేవిడ్ రాజు,దాట్ల సోంబాబు, బిహెచ్ శ్రీనివాస రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యకర వాతావరణానికి అత్యంత కీలకం

-ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యకర వాతావరణానికి అత్యంత కీలకమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. లక్ష్యసాధన దిశగా నిరంతరం పాటుపడడం ద్వారానే స్వచ్ఛతా అనే వృక్షాన్ని సజీవంగా ఉంచగలమనే విషయాన్ని ప్రతిఒక్కరూ గ్రహించి, ఆచరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఏలూరు 23వ డివిజన్ ఫిరంగుల దిబ్బ ప్రాంతంలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అలాగే అక్కడవున్న భగీరధ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేశారు. అలాగే ఉత్తమ సేవలు అందించిన ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులకు ఒక్కొక్కరికి 5వేల రూపాయలు నగదు, మోమెంటో అందించి సత్కరించారు. స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ముందుచూపుతో అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారని అన్నారు. అందులో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం అగ్రభాగంలో నిలుస్తుందని పేర్కొన్నారు. ఇప్పుడు ఈ కార్యక్రమం విలువ తెలియకపోయినా ప్రాధాన్యతాక్రమంలో స్వచ్ఛతకు స్థానాన్ని పెంచుకుంటూ పోతే భవిష్యత్తులో దాని తాలూకు సత్ఫలితాలు తప్పక దక్కుతాయని వ్యాఖ్యానించారు. దాన్ని దృష్టిలో ఉంచుకునే నగరంలో అవసరమైన ప్రాంతాల్లో మరుగు దొడ్ల నిర్మాణంతో పాటూ పారిశుద్ధ్యంపై కూడా ప్రత్యేక దృష్టిసారించామన్నారు. నిరంతర సాధన ద్వారానే సుదూర లక్ష్యసాధన సాధ్యమన్న ఆయన స్వచ్ఛతా వృక్షాన్ని సజీవంగా ఉంచేలా ప్రతిఒక్కరూ అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బడేటి చంటి సారథ్యంలో నగరంలో స్వచ్ఛతకు అగ్రతాంబూలం ఇస్తున్నామని చెప్పారు. ప్రజలు కూడా దీనికి సహకారం అందించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఏపి మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటి మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, ఇన్‌ఛార్జ్ కమిషనర్ శ్రీనివాస్, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, కార్పొరేటర్ కలవకొల్లు సాంబ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గూడవల్లి శ్రీనివాస్, డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రెడ్డి రామకృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ నడపనా భాస్కరరావు మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఆర్థిక సాయం




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ప్రతిభావంతులైన పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వంతో పాటు సమాజం కూడా ముందుకురావాలని వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న చింతపర్రు గ్రామానికి చెందిన పేద విద్యార్థిని సిద్దాని యామినికి ఫీజు నిమిత్తం 7 వేల రూపాయలు,8 వ తరగతి విద్యార్థి తూము గణేష్ కు 5 వేల రూపాయలు మొత్తంగా 12 వేల రూపాయలు అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. శనివారం కొత్త కుళాయి చెరువు వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, ధనాని శ్రీరామమూర్తి సభ్యులుజవ్వాజి కల్యాణ్, జగ్గురోతు రాంబాబు, చామా శ్రీనివాసరావు,నేలపాటి రమేష్, రాయవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## గుండుగొలనులో దీపక్ నెక్స్ జెన్ ఫీట్స్ ఆధ్వర్యంలో ఐ ఫీడ్ పంపిణీ కేంద్రం ల్యాబ్ ప్రారంభం

**ఆక్వా రైతులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడానికి అన్నివేళలా కృషి చేస్తాం**
**అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం**



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

ఆక్వా రైతులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడానికి అన్నివేళలా కృషి చేస్తామని దీపక్ నెక్సజెన్ అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం అన్నారు. గుండుగొలను గ్రామంలో దీపక్ నెక్స్ జెన్ ఫీట్స్ వారి ఆధ్వర్యంలో వాల్విన్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఐఫీడ్ పంపిణీ కేంద్రం ల్యాబ్లను శనివారం ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయా విభాగాలను దీపక్ నెక్సజెన్ అధిపతి వెంకట సుబ్రహ్మణ్యం, దీపక్ నెక్సజెన్ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ ఎంవీడి మల్లేశ్వరరావు, వాల్విన్ ఆక్వా సంస్థ డైరెక్టర్ కురెళ్ళ రాజేంద్ర ప్రభు, ఏలూరు ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డెల్టా ఫార్మర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి బోసురాజు, సిరి బత్తిన కొండ బాబు ప్రారంభించారు. అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం తొలి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ ఆక్వా రైతులు ఎన్విడిఎస్ వర్మ, వి సురేష్ రాజు, తరుణ్ రాజా విజయేంద్ర వర్మ సౌజన్యంతో దీనిని ఏర్పాటు చేశారు. డాక్టర్ మల్లేశ్వరరావు, కురెళ్ళ రాజేంద్ర ప్రభు మాట్లాడుతూ ఈ కంపెనీ కేంద్రంలో దీపక్ నెక్సజెన్ కంపెనీ వారి రొయ్యల మేతలు ఐఫీడ్, దీపక్ నెక్సజెన్ బయోటిక్ ఆక్వా మందులు లభిస్తాయన్నారు. అదేవిధంగా ఇక్కడి ల్యాబ్ లో నీటి పరీక్షలు, రొయ్య పరీక్షలు, మట్టి పరీక్షలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఐ ఫీడ్ ఆర్ ఎం పి శివ నాగరాజు, ఏఎస్ఎమ్ యు వెంకట్, సేల్స్ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, బాలచంద్రుడు, వినయ్, సీతయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇండోనేషియా కు చెందిన మార్తా, స్పెయిన్ కు చెందిన అలెస్, ఇండియాకు చెందిన విలాస్, రైతులు వెంకటరాజు, గంగరాజు, మాగంటి సుభాష్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

## బిర్సా ముండా వంటి మహనీయుల త్యాగాలు యువతకు ప్రేరణ

**పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు**

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

బిర్సా ముండా వంటి మహనీయుల త్యాగాలు, ఆశయాలు నేటి యువతకు ప్రేరణ కావాలని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. కోటరామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బిర్సా ముండా 150వ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటిడిఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిర్సా ముండా, కొమరం భీం సహా ఆదివాసీ మహనీయుల విగ్రహాలకు ఎమ్మెల్యే బాలరాజు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార - ఆర్గానిక్ ఫుడ్ స్టాల్‌ను ప్రారంభించి, అంగన్వాడీ సిబ్బంది తయారుచేసిన వివిధ ఆహార పదార్థాలను పరిశీలించి, అభినందించారు. అనంతరం బిర్సా ముండా జయంతి సందర్భంగా ఐటిడిఎ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ "ఆదివాసీ ప్రజల హక్కుల కోసం, అణగారిన వర్గాల కోసం పోరాడిన బిర్సా ముండా వంటి మహనీయుల త్యాగాలు ప్రతి యువతకు ప్రేరణ కావాలి అన్నారు. ఆ మహనీయుల ఆశయాలను నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆదివాసీ గ్రామాల అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, జీవనోపాధి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన స్పోర్ట్స్ మీటిలో విజయాలు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఎస్టీ కమిషన్ సభ్యులు కాకి లక్ష్మి, గ్రీన్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ,బుట్టాయిగూడెం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మెట్టా బుచ్చిరాజు, ఐటీడీఏ అధికారులు,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పట్టించుకొని విద్యాశాఖ మంత్రి, గిరిజన విద్యార్థులపై పర్యవేక్షణ చెయ్యని గిరిజన మంత్రి, జర్రెల

ప్రజా భూమి ప్రతినిధి-ఆకివీడు



అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలం జర్రెల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో నిన్న రాత్రి కలుషితమైన ఆహారం వల్ల సుమారు 50 మంది విద్యర్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా ఉండి నియోజకవర్గ ఆకివీడు మండలం వై. ఎస్. ఆర్. సి. పి ఎక్స్ ఎంపీటీసీ టౌన్ ప్రెసిడెంట్ అంబటి రమేష్ విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని మండి పడ్డారు, ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గిరిజన పాఠశాలల్లో ఇలాంటి వరుస సంఘటనలు చోటు చేసుకుంటూ చాలా మంది విద్యార్థులు అస్వస్థతకు గురై మరణాలు చెందుతున్నారని అన్నారు, పాఠశాలల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా విద్యాశాఖ మంత్రి అలాగే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కనీసం నోరుకూడా మెదకపోవడం చాలా బాధాకరం అని అన్నారు, జర్రెల పాఠశాలలో విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే సంఘటన జరిగినా పట్టించుకోని జిల్లా కలెక్టర్, పీవో మరియు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు, గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జగన్ మోహన్ రెడ్డి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని జగనన్న గోరు ముద్ద పథకం పెట్టి ప్రతి రోజూ మెను ప్రకారం నాణ్యతతో కూడిన ఆహారం పెట్టి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసే విధంగా అడుగులు వేశారని అన్నారు, ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడి నాణ్యతలేని ఆహారం పెట్టి విద్యార్థులు ప్రాణాలతో ఆడుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఎం.వి.ఆర్ విద్య సంస్థల ఆధ్వర్యంలో

## ఘనంగా బాలోత్సవ్ కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి-కొయ్యలగూడెం

మండలంలోని గంగవరం ఎం.వి.ఆర్ సన్ షైన్ పాఠశాల నందు ఎం.వి.ఆర్ విద్యా సంస్థల అధినేత రవి రమేష్ ఆధ్వర్యంలో బాలోత్సవ్-25 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ బాలోత్సవ్ కార్యక్రమంలో విద్యార్థులతో ఆటపాటల కార్యక్రమాలను నిర్వహించారు అదేవిధంగా విద్యార్థులు సమాజం పట్ల ఎంత బాధ్యత కలిగి ఉండాలనే ఆలోచనతో అవగాహన కల్పించే విధంగా ఉపాధ్యాయులతో ప్రత్యేక పాఠంశాలను నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎం.వి.ఆర్ విద్యాసంస్థల అధినేత రవి రమేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలల నందు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి దూరం అవ్వడమే కాకుండా చదువుపట్ల ఆసక్తి చూపుతారని ప్రతి విద్యార్థి కూడా స్కూల్లోనే సమయం గడిపి చదువుపై ఆసక్తి చూపుతారని ఆయన అన్నారు. అదే విధంగా ఎం.వి.ఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఇలాంటి ఆటపాటలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో చదువుతో పాటు యాక్టీవ్నెస్ కలిగి ఉండడమే కాకుండా తల్లిదండ్రులతో ఏ విధంగా నడుచుకోవలని తోటి వారితో ఎలాంటి స్వభావం కలిగివుండాలనీ విద్యార్థులు తెలుసుకుంటారని అదే విధంగా సమాజంలో ప్రతి విద్యార్థి బాధ్యత కలిగి ఉండాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధికంగా పాల్గొన్నారు

# ప్రజాభూమి

జనరల్ 14

ఆదివారం 16, నవంబర్ 2025


## ఏజెన్సీ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం..




**ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం**

పోలవరం మండలం ఏజెన్సీ పంచాయితీ ఇటుకులకోటలో శనివారం స్వచ్ఛ- ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం పంచాయతీ సర్పంచ్ చంద్రమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సురేష్ వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ రోజు రెండు పూటలా స్నానం చేయాలని,భోజనం చేసేటప్పుడు కాళ్లు చేతులు సబ్బుతో, శానిటైజర్ తో శుభ్రపరుచుకోవాలని అన్నారు. శుభ్రమైన దుస్తులు ధరించాలని, మరుగుదొడ్ల శుభ్రత పాటించాలని,పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు వంటివి తినడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని అన్నారు. పచ్చదనం పరిరక్షణ, పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో వీఆర్వో , ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బిర్సా ముండా.

**చిర్రి బాలరాజు, పోలవరం ఎమ్మెల్యే..**

**ఆదివాసి జాతీయోధుడు బిర్సా ముండ 150 వ జయంతి వేడుకలు..**



**ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం**

కె ఆర్ పురం ఐటిడిఏలో ఆదివాసి జాతి యోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు శనివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తొలిత ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిర్సా ముండా, కొమరం భీం సహా ఆదివాసీ మహనీయుల విగ్రహాలకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార - ఆర్గానిక్ ఫుడ్ స్టాల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి వారిని అభినందించారు.అనంతరం బిర్సా ముండా జయంతి సందర్భంగా వైజాగ్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో విజయాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ఆదివాసీ ప్రజల హక్కుల కోసం,అణగారిన వర్గాల కోసం పోరాడిన బిర్సా ముండా వంటి మహనీయుల త్యాగాలు ప్రతి యువతకు ప్రేరణ అని, వారి ఆశయాలను నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఆదివాసీ గ్రామాల అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, జీవనోపాధి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి,ఎస్టీ కమిషన్ సభ్యులు కాకి లక్ష్మి,గ్రీన్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ,బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు బుచ్చిరాజు,ఐటీడీఏ అధికారులు,వివిధ శాఖల అధికారులు,కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు



**ప్రజాభూమి ప్రతి నిధి-పాలకొల్లు**

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గిరిజన స్వతంత్ర్య సమర యోధుడు బిర్సా ముండా జయంతి వేడుకలు స్థానిక కార్యాలయం వద్ద నిర్వహించారు.అనంతరం బీహార్ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.గాంధీ బొమ్మల సెంటర్ వద్ద బాణాసంచ కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.పట్టణ బిజెపి అధ్యక్షులు కొలి కొండ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉన్నమట్ల కబర్ధి,కలిదిండి వర్మ,జక్కంపూడి కుమార్ ఎర్రంశెట్టి పద్మారావు,అల్లూరి పద్మావర్మ,నాళం బాబీ,చెరుకూరి శ్రీనివాస్,మల్లవోలు సురేష్,వేరుకొండ దుర్గాప్రసాద్,బైలా శ్రీధర్ అవెన్ జైన్,చందని లక్ష్మీనారాయణ,పలివెల భాస్కర్,ఇస్సాకు నాగలక్ష్మి,పడవల ఉమా,బెల్లంకొండ నరసింహారావు,చేగొండి బాబీ,ఇనుకొండ శేషాద్రి,బేతిరెడ్డి మల్లిఖార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతే స్వర్ణంద్ర స్వచ్ఛంద్ర లక్ష్యం

**-ఏ డి ఈ సిహెచ్ రామకృష్ణ**



**ప్రజాభూమి ప్రతి నిధి-పాలకొల్లు**

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించ బడుతోందని పాలకొల్లు సబ్ డివిజన్ ఎలక్ట్రి కల్ ఏ డి ఈ సిహెచ్ రామకృష్ణ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు సబ్ డివిజన్ ఈ ఆర్ వో సెక్షన్ ఆఫీస్ ప్రాంగనం ప్రాంతంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆం ధ్ర కార్యక్రమంలో భాగంగా చీపుర్లు కర్రలు చేతబట్టి ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచారు, పిచ్చి మొక్కలను శ్రమదానంతో తొలగించారు.చెత్త ని ఏరి ఒక చోట వేశారు.ఈ సందర్భంగా ఏడికి రామకృష్ణ మాట్లాడారు. ప్రతినెలా మూడో శనివారం ఈ కార్యక్రమం విజయ వంతంగా సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఎస్. కె బాబ్జి, జే ఈ నాగేంద్ర, ఏవో హరిప్రియ, లైన్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ సదస్సు బంపర్ హిట్ : ఎంపీ పుట్టా మహేష్ కుమార్

- కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో క్యూ కడుతున్న పరిశ్రమలు.
- 20 లక్షల కోట్ల పెట్టుబడులతో రికార్డు.
- భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు.
- చంద్రబాబు నాయుడు పేరే ఒక బ్రాండ్.
- స్వర్ణాంధ్ర సాకారం దిశగా తొలి అడుగు.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

విశాఖ సిఐఐ భాగస్వామ్య సదస్సులో 13 లక్షల కోట్లకు పైగా విలువైన ఒప్పందాలు కుదరటం పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషి వల్ల ఈరోజు పరిశ్రమల స్థాపన, పెట్టుబడులకు మెరుగైన గమ్య స్థానాల్లో ఒకటిగా ఏపీ నిలబడుతోందన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు చేసిన కృషి వల్ల హైదరాబాద్ దేశంలోనే మెరుగైన ఐటీ హబ్ గా తయారైందని, రాష్ట్రం రెండుగా విడిపోయిన తర్వాత ఆ కష్టమంతా తెలంగాణకు వెళ్లిపోవడంతో 2014లో మళ్లీ సున్నా నుంచి మొదలు పెట్టవలసి వచ్చిందన్నారు. మధ్యలో 5 ఏళ్ళు వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఎవరూ ముందుకు రాని పరిస్థితులు ఏర్పడ్డాయి. కానీ విజనరీ లీడర్ చంద్రబాబుకి తోడు యువనేత ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ఎంతో కష్టపడి పారిశ్రామికవేత్తలను ఒప్పించి పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దుతున్నారన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్ళేందుకు మూడు దశాబ్దాల క్రితం ఎలా పనిచేశారో ఇప్పటికీ అదే ఉత్సాహంతో చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. కేవలం 18 నెలల కాలంలో మొత్తంగా 23 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించడం సామాన్యమైన విషయం కాదని, రిలయన్స్, మిట్టల్, గూగుల్, బ్రూక్ ఫీల్డ్ వంటి ఎన్నో ప్రపంచ ప్రసిద్ధ సంస్థలు ఈరోజు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. దేశానికి గ్రోత్ ఇంజన్ గా ఏపీ నిలవబోతోందన్నారు ఏలూరు ఎంపీ. విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఒప్పందాలు వైసిపి ప్రభుత్వ హయాం నాటి వడియాలు పచ్చళ్ళు వంటి ఉత్తుత్తి ఒప్పం



దాలు, కోడిగుడ్డు ఒప్పందాలు కాదని ఆరు నెలలలోగా పరిశ్రమలు స్థాపించాలనే స్పష్టమైన నిబంధనలతో పేరుమోసిన పెద్ద సంస్థలతో చేసుకున్న అవగాహన ఒప్పందాలని ఎంపీ స్పష్టం చేశారు. డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలతో రాయలసీమ ముఖచిత్రం కూడా మారబోతోందని, ఇది అభివృద్ధి వికేంద్రీకరణ పట్ల కూటమి ప్రభుత్వానికి కల చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యుత్తు, విమానయాన, ఇతర రంగాల్లో దాదాపు 13 లక్షల కోట్ల పైగా పెట్టుబడులు వచ్చాయి. వీటి వల్ల 14 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన పారిశ్రామిక దిగ్గజాలు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అవ్వటానికి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇదే వేగం కొనసాగితే అతికొద్ది కాలంలోనే దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందనటంలో సందేహం లేదు. ఉద్యోగాల కోసం మన యువత ఇతర దేశాలకు వెళ్ళటం కాదని, ఇతర దేశాల నుంచి ఏపీకి ఉద్యోగాల కోసం వచ్చే పరిస్థితి వస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. రాష్ట్రానికి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్ అని, మంత్రి నారా లోకేష్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గా మార్చారని, వేగంగా పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడం, రియల్ టైం అనుమతులు, ప్రోత్సాహకాలతో ఇన్వెస్టర్లకు భరోసా ఇస్తుండటంతో పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. ప్రధానమంత్రి మోదీ మేక్ ఇన్ ఇండియా, చంద్రబాబు నాయుడు విజన్ 2047 లక్ష్యాలను సాధించే దిశగా విశాఖ భాగస్వామ్య సదస్సు సూపర్ హిట్ కావడం రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. ఇందుకుగాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు, కూటమి ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

# ఏపీలోని అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు మరో అవకాశం

- 1985 నుంచి 2025 ఆగస్టు 31 వరకు కటాఫ్
- 120 రోజుల్లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- మురికివాడల ఇళ్లకు రుసుములో 50 శాతం రాయితీ
- ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలకు ఈ పథకం వర్తించదు

**ప్రజా భూమి ప్రతినిధి-ఆకివీడు**

ఆంధ్రప్రదేశ్‌లో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఈ మేరకు "భవనాల నియంత్రణ, శిక్షా విధాన నియమాలు - 2025 (బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్ - బి.పి.ఎస్ 2025)" పథకాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ జీవో నంబర్ 225ను జారీ చేశారు.ఈ కొత్త పథకం ప్రకారం, 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31 మధ్య కాలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను చట్టబద్ధం చేసుకోవచ్చు. ఇందు కోసం భవన యజమానులు 120 రోజుల గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా www.bps.ap.gov.in అనే వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. దరఖాస్తుతో పాటు భవన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫోటోలు, నిర్మాణ ప్లాన్, స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికేట్, అఫిడవిట్ వంటి పత్రాలను జతచేయాలి.నివాస, వాణిజ్య, సంస్థాగత, పారిశ్రామిక భవనాలకు వేర్వేరుగా పెనాల్టీ ఛార్జీలను ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రుసుము చెల్లించి తమ నిర్మాణాలను చట్టబద్ధం చేసుకోవచ్చు. 1997 సంవత్సరానికి ముందు నిర్మించిన భవనాలకు పెనాల్టీలో 25శాతం రాయితీ కల్పించారు. అదేవిధంగా, మురికివాడల్లో (స్లమ్ ప్రాంతాలు) ఉన్న ఇళ్లకు రుసుములో 50శాతం భారీ తగ్గింపు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులు, పార్కులు వంటి ప్రదేశాలను ఆక్రమించి కట్టిన నిర్మాణాలకు ఈ బి.పి.ఎస్ పథకం వర్తించదని అధికారులు స్పష్టం చేశారు. వివాదాస్పద భూముల్లో ఉన్న కట్టడాలకు కూడా క్రమబద్ధీకరణ వర్తించదు. ఈ పథకం ద్వారా వసూలైన నిధులను పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగిస్తారు. ముఖ్యంగా అన్న క్యాంటీన్లు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణం, చెరువుల పరిరక్షణ వంటి పనులకు ఈ నిధులను కేటాయించనున్నారు.ఈ అవకాశం కేవలం ఒక్కసారి మాత్రమేనని, అర్హులైన వారందరూ గడువులోగా దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సురేశ్ కుమార్ సూచించారు.

## భక్తులతో పోటెత్తిన పారిజాత గిరి ఆలయం



**ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం**

జంగారెడ్డిగూడెంలో శ్రీ గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కార్తీక మాసం చివర శనివారం కావటంతో భక్తులు పోటెత్తారు 4,000 మంది భక్తులు పారిజాత గిరి ప్రదక్షణ చేసి మెట్ల మార్గం గుండా కొండను ఎక్కారు శ్రీనివాసుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ ఈవో కలగర శ్రీనివాస్ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కుమార్ ఆచార్యులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు భక్తులు గిరి ప్రదక్షిణ చేసుకోవడం తమకు తగ్గిన భాగ్యమని కార్తీక మాసంలో వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గిరి ప్రదక్షణ చేసుకోవడం తమకు చాలా ఆనందంగా ఉందని తొందర భక్తులు అన్నారు.

## పోతునూరు శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

**ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు**

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 2వ రోజు పుస్తక ప్రదర్శన మరియు మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం పోతునూరు శాఖా గ్రంథాలయంలో ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పోతునూరు జడ్పీహెచ్ స్కూల్ ఎస్ ఏ సోషల్ ఉపాధ్యాయులు ఎం, రాం ప్రసాద్ నిర్వహణ లో ఘనముగా ప్రారంభించారు. వివిధ స్కూల్స్ నుంచి 44మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు .ఈ కార్యక్రమం నకు జడ్పీహెచ్ స్కూల్ పిడి ఎన్ పాల్ మరియు శాఖా గ్రంథాలయం అభివృద్ధి కమిటీ ట్రెజరర్ డి సందీప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై అవగాహన కలిగించి, వాటికి అలవాటు పడిన వారికి దాని గురించి అవగాహన కలిగించాలి అని వివరించారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి సిహెచ్ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## అగ్ని బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటాం

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

**ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట**

ఆత్రేయపురం - అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆత్రేయపురం మండలం మెర్లపాలెంలో శనివారం తెల్లవారుజామున ప్రమాదవసాస్తు ఏర్పడిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన ములగలేటి వెంకన్న, కొమ్మర సుబ్బలక్ష్మి, ములగలేటి సంతోషం కుటుంబాలను ఓదార్చి స్వీయ నిధులు నుండి నగదుతో పాటు బియ్యం నిత్యవసర వస్తువులను అందజేశారు. ఇంటిలో గల అన్ని వస్తువులు కాలి బూడిదవడం కట్టుబట్టలతో మిగలడం చాలా బాధాకరమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం నుండి రావలసిన సహాయాలను అందించే విధంగా కృషి చేస్తామని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు.

# పచ్చదనం పరిశుభ్రతయే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం..

- బొరగం శ్రీనివాస్ ఏపీ ట్రైకార్ చైర్మన్..
- పోలవరంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం..

**ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం**

పరిసరాల శుభ్రత, పచ్చదనం శుభ్రతయే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర లక్ష్యమని ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ అన్నారు. మండలంలో స్థానిక ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో చీపుర్లతో చెత్తను ఊడ్చి, పరిసరాలను శుభ్రపరిచి, చెట్లను నాటారు. విద్యార్థులకు పచ్చదనం, పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యకర వాతావరణానికి అత్యంత కీలకమని అన్నారు.



పరిసరాలు పచ్చదనంతో ఉంటే ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటారని,ప్రతి ఒక్కరు మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని లక్ష్యసాధన దిశగా నిరంతరం పాటుపడడం ద్వారానే స్వచ్ఛత అనే వృక్షాన్ని సజీవంగా ఉంచగలమని విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి ఆచరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎంపీడీవో చెరుకూరి శ్రీనివాస్ బాబు, పోలవరం సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్, పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు పాపోలు రత్తయ్య, కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, కూటమి నాయకులు నల్లా రాంబాబు, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలం

- రామచంద్రపురం ఆర్టీసీ డిపో మేనేజర్ భాస్కర రావు.
- డిపోలో పరిశుభ్రతపై సిబ్బందితో ప్రతిజ్ఞ.

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యం పదిలంగా ఉంటుందని రామచంద్రపురం ఆర్టీసీ డిపో మేనేజర్ పేపకాయల భాస్కరరావు పేర్కొన్నారు.శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ కార్యక్రమం కింద నిర్దేశించిన "వ్యక్తిగత సమాజ పరిశుభ్రత" అంశాన్ని రామచంద్రపురం డిపోలో సమగ్రంగా అమలు చేయాలని సూచించారు.ఈసంర్భంగా మేనేజర్ మాట్లాడుతూ పరిశుభ్రత అనేది కేవలం వ్యక్తిగత అలవాటు మాత్రమే కాదని అది సమాజ అభివృద్ధికి, డిపో ప్రతిష్టకు దేశ ప్రగతికి దారితీసే గొప్ప బాధ్యత అన్నారు.

వ్యక్తిగత శుభ్రతను కచ్చితంగా పాటించడం ద్వారామన ఆరోగ్యం బాగుగా ఉంటుంది, తద్వారా మన పని సామర్థ్యం



పెరుగుతుందన్నారు.డిపో పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు మన నుంచి ఒక మంచి సందేశం వెళ్ళుతుంది న్నారు. పరిశుభ్రమైన డిపో ప్రయాణికుల విశ్వాసాన్ని పెంచి, కార్పొరేషన్ ప్రతిష్టను మరింతగా పెరుగుతుందని అన్నారు.బహిర్గతంగా మూత్ర విసర్జన, చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయడం వంటి అనుచిత ప్రవర్తనలను పూర్తిగా నివారించాలని సూచించారు.ఇలాంటి చర్యలు చేస్తే కనబడిన వారిని ఎవరినీ బాధపెట్టకుండా, సున్నితంగా, మర్యాదపూర్వకంగా తప్పుబట్టి పరిశుభ్రతపై చైతన్యం కల్పించాలని దీనికి మనందరం కట్టుబడి ఉండాలని సూచించారు.పబ్లిక్ టాయిలెట్స్‌ను సక్రమంగా ఉపయోగించి శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత,సమాజ పరిశుభ్రత పెరిగితే దేశాభివృద్ధి వేగవంతమవుతుందని అందరితోనే సాధ్యం మౌతోందన్నారు.

**రామచంద్రపురం డిపోలో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ.**

రామచంద్రపురం డిపో ఉద్యోగిగా, వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ,డిపోను శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు బాధ్యతతో వ్యవహరిస్తానని ఈసందర్భంగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

# జాతి సమైక్యత లక్ష్యంగా ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజల వన సమారాధన

**మంత్రి వాసంశెట్టి సుభాష్**



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

శెట్టి బలిజ జాతి సమైక్యత నినాదంతో అమలాపురంలో కొంకాపల్లి సత్తెమ్మ తల్లి గుడి వద్ద ఆదివారం జరిగే శెట్టిబలిజల 4వ కార్తీక వన సమారాధన ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి సుభాష్, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్య నారాయణ రావు సంఘ పెద్దలు వాసంశెట్టి సత్యం ఇతర సంఘ నాయకులతో కలిసి శనివారము పరిశీలించారు అనంతరం జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో సంఘ నాయకులతో కలిసి మంత్రి సుభాష్ మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి శుభాష్ మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలో ఈ వన సమారాధన నిర్వహిస్తున్నామని, ఇదే ఆహ్వానంగా భావించి ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన శెట్టి బలిజ నాయకులు, సంఘీయులు ఆత్మీయ సమ్మేళనంకు హాజరు కావాలని కోరారు. ఏడాదికి ఒకసారి నిర్వహించుకునే ఈ ఆత్మీయ సమ్మేళనానికి శెట్టిబలిజలు కుటుంబ సపరివార సమేతంగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. 2022 సంవత్సరంలో నిర్వహించిన వన సమారాధనకు 50 వేల మంది పైగా హాజరుకాగా, 2023 సంవత్సరంలో సుమారు లక్ష కు పైగా, 2024 లో లక్షా 50 వేలకు పైగా హాజరయ్యారన్నారు. ఈ ఏడాది సుమారుగా 2 లక్షలు మంది హాజరు అవుతారని అంచనా వేస్తున్నామన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే ఈ కార్యక్రమానికి జాతి సంఘీయులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఆత్మీయ కలయికకు తెలుగు ఉభయ రాష్ట్రాల నుంచి సుమారు 300 బస్సులు, పెద్ద ఎత్తున కార్లులో తరలివస్తున్నట్లు చెప్పారు. శెట్టిబలిజ సంఘీయుల ఉద్ధరణ కోసం శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ ఎస్ ఎ ఎఫ్ స్థాపించడం జరిగిందన్నారు. అట్టడుగున ఉన్న సంఘాలను ఆదుకునేందుకు మంత్రి సుభాష్ కోటి రూపాయల భూరి విరాళం ప్రకటించారని, వచ్చే సోమవారం నాటికి ఎస్ఏఎఫ్ అకౌంట్లో జమ చేస్తామన్నారు. అదే రోజున రక్తదానం నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే ఈ ఆత్మీయ కలయిక జాతిలో ఐకమత్యం, స్నేహం, సాన్నిహిత్యం, ఆత్మవిశ్వాసం, మనో నిబ్బరంతో ముందుకు సాగేందుకు దోహద పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశంలో ఎక్కడ శెట్టిబలిజలు ఉన్న వారిని బీసీలుగా గుర్తించాలని ఆశయంతో సమారాధనలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, శాంతియుతంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, అలాగే బైకుల సైలెన్సర్లు తీసి వాహనాల నడపకూడదని మంత్రి సుభాష్ విజ్ఞప్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో, క్రమశిక్షణతో ఈ ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, ఇందుకు సహకరిస్తున్న పోలీసు అధికారులకు, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, మంత్రి సుభాస్ తండ్రి వాసంశెట్టి సత్యం, గుత్తుల సాయి, వాసంశెట్టి చినబాబు, రాయుడు సత్య ఋషి, దొంగ శ్రీను, గుత్తుల నాగేశ్వరరావు, చొల్లంగి వెంకటరమణ, మామిడి శెట్టి శివ రామప్రసాద్, పలివల శ్రీనివాస్, వాసంశెట్టి జగదీష్, అనిశెట్టి శ్రీను, బొంతు సత్తిబాబు, దంగేటి శ్రీనివాస్, దొమ్మేటి రాధాకృష్ణ, దొంగ సింహాచలం పాల్గొని వన సమారాధనకు ఆహ్వానం పలికారు.

# మతసామరస్యాన్ని నిలబెట్టిన నగర పాలక సంస్థ అధికారులకు సిపిఎం ధన్యవాదాలు

## దేశభక్తి పేరుతో కొంత మంది బిజెపి నాయకుల ఆగడాలను వ్యతిరేకించండి

**ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ**



దేశభక్తి పేరుతో ప్రజలను విభజించే ఎత్తుగడలు వేస్తున్న కొంతమంది బీజేపీ నాయకుల ఆగడాలను నగర ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ విజ్ఞప్తి చేసింది. మత సామరస్యాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరించిన నగరపాలక సంస్థ అధికారులకు సిపిఎం నగర నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు శనివారం మధ్యాహ్నం గాంధీనగర్ పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు. 1923 లో కాకినాడ లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు అధ్యక్షతన వహించిన మహ్మద్ అలీ పేరు మీద గాంధీ నగర్ పార్క్ దక్షిణం రోడ్ గత చాలా కాలంగా వాడుకలో ఉందన్నారు. ఇటీవల వందేమాతరం పేరుతో కొంతమంది బిజెపి నాయకులు మహ్మద్ అలీ పేరుతో ఉన్న బోర్డును తొలగించి వందేమాతరం మార్గ్ అనే బోర్డు ఏర్పాటు చేయడం సమంజసంగా లేదని సిపిఎం నగర పాలక సంస్థ అధికారులకు విన్నవించడం జరిగిందన్నారు. బిజెపి ని నడిపిస్తున్న ఆర్ఎస్ఎస్ పుట్టక ముందే కాకినాడ లో జాతీయ కాంగ్రెస్ మహాసభలు జరిగాయన్నారు. దేశభక్తి కి స్వాతంత్రోద్యమ స్ఫూర్తికి కాకినాడ కీలకంగా ఉందన్నారు. నాడు కాంగ్రెస్ మహాసభల సందర్భంగా జరిగిన ర్యాలీలో జగన్నాధపురం ఏసు వారి వీధిలో కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ అలీ నమాజ్ చేసుకోవడానికి ఆ వీధిలో ఒక హిందూ కుటుంబం ఆశ్రయం కల్పించి మత సామరస్యాన్ని చాటారని చరిత్ర చెబుతోందన్నారు. అదే విధంగా వందేమాతరం జాతీయ గేయమని జనగణమన జాతీయ గీతమని అందరికీ తెలిసిందేనన్నారు. నగర పాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం లేకుండా ఎవరిష్టం వచ్చినట్లు వారు వీధుల పేర్లు మార్చే అవకాశం లేదన్నారు. సేవలకు దాతలకు నిలయమైన కాకినాడ దేశభక్తి మతసామరస్యం లో కూడా ముందు వరుసలో ఉందన్నారు. బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన బోర్డు ను తొలగించి మత సామరస్యానికి విఘాతం కలిగించే చర్యలను అరికట్టిన నగర పాలక సంస్థ అధికారులకు సిపిఎం నగర కమిటీ ధన్యవాదాలు తెలియ చేస్తోందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ప్రజలను విభజించే విధంగా వ్యవహరిస్తున్న కొంత మంది బిజెపి నాయకుల ఎత్తుగడలను నగర ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తోందన్నారు. పలివెల వీరబాబు తో పాటు మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణలు కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఉత్సవాలు జరగానికి సహకరించాలి

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో శ్రీ బంగారు పాపమ్మ తల్లి 5 రోజులు ఉత్సవాల్లో భాగంగా పోలీస్ వారు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినారు. తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఎ. వి సుబ్బరాజు పర్యవేక్షణలో కొవ్వూరు డిఎస్పి దేవకుమార్ మరియు కొవ్వూరు రూరల్ విజయ్ బాబు తాళ్లపూడి ఎస్.ఐలు రామకృష్ణ, ఆదిత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అడిషనల్ ఎస్పి తెలియజేశారు. తాళ్లపూడి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య బంగారు పాపమ్మను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో ఛలో కలెక్టరేట్ పోస్టర్ ఆవిష్కరించిన సిపిఎం పార్టీ శ్రేణులు

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**



భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునఃరుద్ధరణ చేస్తామని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక లారీ వర్కర్స్ కార్యాలయం వద్ద నవంబర్ 20 ఛలో కలెక్టరేట్ పోస్టర్ను ఆవిష్కరించడంశనివారం జరిగింది. ఈ సందర్భంగాఎ.పి బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని సంక్షేమ బోర్డు పథకాలు నిలుపుదల చేస్తూ 1214 మెమోని తీసుకొచ్చి భవన కార్మికులకు తీరని అన్యాయం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ బోర్డు పథకాలు పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని ప్రభుత్వం వచ్చి సంవత్సరం ఆరు నెలలు పూర్తవుతున్న సంక్షేమ బోర్డు పథకాలు ఊసే లేదని పలుసార్లు మంత్రులను కలిసిన ఎటువంటి స్పందన లేదని ఈ సందర్భంగా అన్నారు. తక్షణమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పెండింగ్ క్లైములు విడుదల చేసి సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని అలాగే భవన నిర్మాణ కార్మిక కార్మికులు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని ఇళ్ళు కట్టుకొనే లబ్ధిదారులకు లోన్లు విడుదల చేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ జరిగే రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టరేట్ వద్ద ధర్నా కు జిల్లాలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల వర్కింగ్ కమిటీ కో-కన్వీనర్ ఉప్పలపు విజయకుమార్ రాజు పాకలపాటి సోమరాజు పిల్ల రాంబాబు లింగంపల్లి నాగేశ్వరరావు జి.చక్రం బి.వీరబాబు సిహెచ్.రాజులమ్మ జి.లక్ష్మీ జి.అప్పలరాజు లక్ష్మీ వి.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు ప్రజలకు ఉపయోగపడే దేవాలయాలు

**రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ రాజు.**

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**



గ్రంధాలయాలు ప్రజలకు ఉపయోగపడే దేవాలయాలని రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ కే వి ఆర్ ఆర్ రాజు అన్నారు. శనివారం రామచంద్రపురం పట్టణంలోని ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయములో నిర్వహించుచున్న 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేసారు. ఈ పుస్తక ప్రదర్శనను మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్.రాజు, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రజలందరికి ఉపయోగపడే దేవాలయాలని, మనకు కావలసిన పుస్తకాలను కంప్యూటర్ ద్వారా చదవడం కన్నా గ్రంథాలయానికి వచ్చి మనకు నచ్చిన పుస్తకం నేరుగా చదవడం వల్ల ఎంతో మానసిక వికాసం వస్తుందని, విద్యార్థులందరూ కూడా నైతికతతో కూడిన విద్యను అలవరచుకోవాలని సూచించారు. మండల విద్యాశాఖాధికారిణి వి నాగేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులంతా ప్రతి రోజూ కాకపోయిన వారానికి ఒక సారి గ్రంథాలయానికి రావాడం, పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పాఠకులు, వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు సీనియర్స్,జూనియర్స్ విభాగంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 94 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వేగేశ్వరపురం గ్రామంలో ఘనంగా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నవంబర్ నెలకి సంబంధించిన థీమ్ వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు సర్పంచ్ కొమిరెడ్డి పరశు రామారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మాట్లాడుతూ వ్యక్తులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు నివాసం ఉండే పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులు అలాగే పంచాయతీ సిబ్బంది కూడా పాల్గొనడం జరిగింది.

## కలెక్టరేట్ లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించిన అధికారులు



**ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ కార్యక్రమం శనివారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు పౌరసరఫరాల వయోజన విద్య వికాస శాఖ సంబంధించి ఉద్యోగులు పాల్గొని కార్యాలయ పరిసరాలను మరుగుదొడ్లను శుభ్రం చేశారు. నవంబర్ నెల మూడో శనివారం ఇతివృత్తం అయిన వ్యక్తిగత సమాజ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు అందరిచేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వికాస పీడీ కె. లచ్చరావు పౌరసరఫరాల వయోజన విద్య అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరి సుబ్బమ్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**-ఎంబిసి అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు**



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

స్వాతంత్ర్య సమరయోధురాలు ,దేశబాంధవి దువ్వూరి సుబ్బమ్మ 145 వ జయంతి సందర్భంగా శనివారం ద్రాక్షారామలో ఆమె చిత్రపటానికి నియోజకవర్గం ఎం.బీ.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం యాట్ల మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలు కెళ్ళిన తొలి ఆంధ్ర మహిళ. 1880 నవంబర్ 15 న ద్రాక్షారామ లో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన సుబ్బమ్మ కు చిన్న తనంలో వివాహం జరిగింది. ఆమె భర్త మరణించడంతో దేశ స్వాతంత్ర్య కోసం ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. 1923 కాకినాడ లో జరిగిన స్వాతంత్రోద్యమ సభలో పాల్గొని అనర్గళంగా మాట్లాడిన ప్రసంగానికి మహాత్మా గాంధీ ఆనందంతో పులకరించి ఆమెకు దేశ బాంధవి అనే బిరుదు ఇచ్చారని తెలిపారు. సుబ్బమ్మ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఈసంధర్భంగా ఆయన డిమాండ్ చేశారు. త్వరలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ వ్రాస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల రమణ శాస్త్రి, మేడిశెట్టి శ్రీనివాస్, కొప్పిశెట్టి కొండలరావు, షేక్ అబ్బాస్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## హసన్ బాద గ్రామంలో... స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర




**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రతీ నెలా మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం వ్యక్తిగత,సమాజ పరిశుభ్రత అనే ఇతివృత్తంతో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది వ్యక్తిగత శుభ్రత లో భాగంగా చేతులు శుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సచివాలయం సిబ్బంది సమాజ శుభ్రతపై అవగాహన కల్పిస్తూ,పబ్లిక్ పరిసర ప్రాంతాల్లో మల మూత్ర విసర్జన చేయరాదని, ఏ విధమైన వ్యర్థ పదార్థాలు వేయరాదని గ్రామస్థులకు సూచించారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు సూచన మేరకు పారిశుద్య కార్మికులు గ్రామంలో పలు చోట్ల శానిటేషన్ పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ, రెవిన్యూ,సచివాలయం,ఆరోగ్య సిబ్బంది వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

శాఖా గ్రంథాలయం తాళ్లపూడి నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాన్ని గురించి కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు గుండుబోగుల ఆదినారాయణ మరియు వివిధ పాఠశాల సంబంధించినటువంటి ఉపాధ్యాయులు చదువరులు మరియు విద్యార్థులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులందరూ క్రమంగా గ్రంథాలయానికి రావాలని, వినియోగించుకోవాలని చదువురు లు కూడా ఇంకా ఎక్కువగా వచ్చి గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పడాలని గ్రంథాలయ కమిటీ మరియు సభ్యులు సహకారంతోటి ఇంకా ముందు ముందు గ్రంథాలయాని అభివృద్ధి చెందించాలని కోరారు. గ్రంథాలయ అధికారి నరేష్ 58వ జాతీయ గ్రంథాలయ ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ప్రతి ఒక్కరు గ్రంథాలయ సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరారు.

## జాతీయ రహదారి పై 20 బ్లాక్ స్పాట్లను గుర్తించిన పోలీస్

**-జగ్గంపేట సి ఐ వై ఆర్ కే శ్రీనివాస్ సిబ్బంది**

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**



కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ నేషనల్ హైవే లో ఎన్ హెచ్ 16 మీద రోడ్డు ప్రమాదాల నివారణకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు అనే అంశం పరిశీలించి నివారణ చర్యలు చేపట్టడానికి గాను తీసుకోవాల్సిన చర్యల గురించి తెలియజేయాలని కాకినాడ జిల్లా ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్ శ్రీనివాస రావుకి ఆదేశాలు జారీ చేసారు. కాకినాడ జిల్లా ఎ.ఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్. శ్రీనివాసరావు జగ్గంపేట సి. ఐ వై ఆర్ కే శ్రీనివాస్ హైవే మొబైల్ సిబ్బంది నేషనల్ హైవే 16 మీద సోమవరం గ్రామం నుండి మురారి గ్రామం శివారు వరకు ఉన్నటు వంటి సుమారు 27.2 కిలోమీటర్ల ఎన్.హెచ్ 16 లో ఉన్న 20 బ్లాక్ స్పాట్స్ ను రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల కోణంలో పరిశీలించడం జరిగింది. ఎక్కడెక్కడ రోడ్డు ప్రమాదాల జరుగుతున్నాయి. ఎక్కడెక్కడ ఏమేమి జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది లేదా ఎటువంటి చర్యలు తీసుకోవాలని దాని మీద పరిశీలించడం జరిగింది త్వరలో కార్యాచరణకు దిగటం జరుగుతుందని జగ్గంపేట సి ఐ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపారు.

# జాతి సమైక్యత లక్ష్యంగా నేడు ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజల వన సమారాధన

- రాజకీయ పార్టీలకు అతీతంగా ఆత్మీయ సమ్మేళనం.
- ఆహ్వానం పలికిన మంత్రి సుభాష్, ఎమ్మెల్సీ కుడిపూడి,వాసంశెట్టి సత్యం, శెట్టిబలిజ సంఘ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

శెట్టి బలిజ జాతి సమైక్యత నినాదంతో అమలాపురంలో కొంకాపల్లి సత్తెమ్మ తల్లి గుడి వద్ద నేడు అనగా ఆదివారం (16-11-2025 ) న జరిగే శెట్టిబలిజల 4వ కార్తీక వన సమారాధన ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి సుభాష్, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, సంఘ పెద్దలు వాసంశెట్టి సత్యం, ఇతర సంఘ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో సంఘ నాయకులతో కలిసి మంత్రి సుభాష్ మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి శుభాష్ మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలో ఈ వన సమారాధన నిర్వహిస్తున్నామని, ఇదే మా ఆహ్వానంగా భావించి ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన శెట్టి బలిజ నాయకులు, సంఘీయులు ఆత్మీయ సమ్మేళనంకు హాజరుకావాలని కోరారు. ఏడాదికి ఒకసారి నిర్వహించుకునే ఈ ఆత్మీయ సమ్మేళనానికి శెట్టిబలిజలు కుటుంబ సపరివార సమేతంగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. 2022 సంవత్సరంలో నిర్వహించిన వన సమారాధనకు 50 వేల మంది పైగా హాజరుకాగా, 2023 సంవత్సరంలో సుమారు లక్ష కు పైగా, 2024 లో లక్షా 50 వేలకు పైగా హాజరయ్యారన్నారు. ఈ ఏడాది సుమారుగా 2 లక్షలు మంది హాజరు అవుతారని అంచనా వేస్తున్నామన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే ఈ కార్యక్రమానికి జాతి సంఘీయులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఆత్మీయ కలయికకు తెలుగు రెండు రాష్ట్రాల నుంచి సుమారు 300 బస్సులు, పెద్ద ఎత్తున కార్లులో తరలివస్తున్నట్లు చెప్పారు. శెట్టిబలిజ సంఘీయుల ఉద్ధరణ కోసం శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ స్థాపించడం జరిగిందన్నారు. అట్టడుగున ఉన్న సంఘాలను ఆదుకునేందుకు మంత్రి సుభాష్ కోటి రూపాయల భూరి విరాళం ప్రకటించారని, వచ్చే సోమవారం నాటికి ఎస్ఏఎఫ్ అకౌంట్లో జమ చేస్తామన్నారు. అదే రోజున రక్తదానం నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే ఈ ఆత్మీయ కలయిక జాతిలో ఐకమత్యం, స్నేహం, సాన్నిహిత్యం, ఆత్మవిశ్వాసం, మనో నిబ్బరంతో ముందుకు సాగేందుకు దోహద పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశంలో ఎక్కడ శెట్టిబలిజలు ఉన్న వారిని బీసీలుగా గుర్తించాలని ఆశయంతో మన సమారాధనలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, శాంతియుతంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, అలాగే బైకుల సైలెన్సర్లు తీసి వాహనాల నడపకూడదని మంత్రి సుభాష్ విజ్ఞప్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో, క్రమశిక్షణతో ఈ ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, ఇందుకు సహకరిస్తున్న పోలీసు అధికారులకు, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, మంత్రి సుభాస్ తండ్రి వాసంశెట్టి సత్యం, గుత్తుల సాయి, వాసంశెట్టి చినబాబు, రాయుడు సత్య బుషి, దొంగ శ్రీను, గుత్తుల నాగేశ్వరరావు, చొల్లంగి వెంకటరమణ, మామిడి శెట్టి శివ రామప్రసాద్, పలివల శ్రీనివాస్, వాసంశెట్టి జగదీష్, అనిశెట్టి శ్రీను, బొంతు సత్తిబాబు, దంగేటి శ్రీనివాస్, దొమ్మేటి రాధాకృష్ణ, దొంగ సింహాచలం ఆహ్వానంతదితరులు పాల్గొని వన సమారాధనకు ఆహ్వానం పలికారు.

## వైఎస్ఆర్ పార్టీ బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు అల్లి రాజబాబు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు కాకినాడ స్మార్ట్ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సూచన తో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నుండి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చేవరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో 12 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవి. గత ఏ ప్రభుత్వం వైద్య విద్యపై దృష్టి పెట్టలేదు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు సంవత్సరాలు కరోనాలో పోయినా వారు పేద బడుగు బలహీన వర్గాలకు వైద్యం వారి పిల్లలకు వైద్య విద్య అందాలనే విషయం పై దృష్టి పెట్టి 17 మెడికల్ కాలేజీలు కట్టిస్తే రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా వ్యతిరేక పాలనలో భాగంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ముందు చూపుతో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలను కమీషన్లకి కక్కుర్తి తో వారి అనుయాయులకు లబ్ధి చేకూర్చే ఉద్దేశంతో పి.పి.పి విధానంలో ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల పిల్లల వైద్య విద్య కలను వీటికి అనుబంధంగా ఏర్పడే గవర్నమెంట్ ఆసుపత్రులలో పేదలకు అందే వైద్యాన్ని పై వర్గాల వారికి దూరం చేయాలని ఉద్దేశ పూర్వకంగాచేస్తున్న కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను కోటి సంతకాల సేకరణ ద్వారా నిరసన తెలియజేయాలని నిర్ణయంలో భాగంగా 44 వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కాకినాడ స్మార్ట్ సిటీ మాజీ చైర్మన్ అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర బీసీ జేఏసీ కో కన్వీనర్ అల్లి రాజబాబు పాల్గొని కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ బ్లెసన్ సోదరుడుకు ప్రభుత్వ ఉద్యోగం



ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

ఆలమూరు - విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ సోదరుడు సుంకర అలెక్స్ జీవన్ కు ప్రభుత్వ ఉద్యోగ నియమాక పత్రాన్ని శనివారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా అందజేశారు. విధి నిర్వహణలో భాగంగా హైదరాబాద్ వెళ్తున్న సందర్భంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అప్పటి ఆలమూరు ఎస్సై అశోక్ తో పాటు ఆత్రేయపురం స్టేషన్లోకానిస్టేబుల్ గాపనిచేస్తున్న బ్లెసెన్ లు మృతి చెందిన విషయం తెలిసిందే. బ్లెసెన్ మృతితో కారుణ్య నియమాకలలో భాగంగా ఆయన సోదరుడు అలెక్స్ జీవన్ కు రామచంద్రపురం జూనియర్ కాలేజీలో జూనియర్ అసిస్టెంట్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆ ఉత్తర్వులు కాపీని శనివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతులమీదుగా తీసుకున్నారు. ఉద్యోగ బాధ్యతలు స్వీకరించనున్న అలెక్స్ జీవనను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తో పాటు టిడిపి నాయకులు ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరరావు తదితరులు అభినందించారు.

## ఏలేశ్వరం యూనిట్ ఏపీఎన్జిఓ అధ్యక్షుడుగా డిప్యూటీ ఎంపిడిఓ రామరాజు వర్మ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం



కాకినాడ జిల్లా ఏలేశ్వరం తాలుకా యూనిట్ ఏ పి యన్ జి జి ఓ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఏలేశ్వరం ఎంపిడిఓ కార్యాలయంలో ఈ రోజు ఉదయం ఎన్నికల అధికారి శ్రీ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఒకొక్క పదవికి ఒకొక్క నామినేషన్ దాఖలు కావడంతో కార్య వర్గం ఏకగ్రీవమయింది. ఏలేశ్వరం తాలూకా యూనిట్ అధ్యక్షులుగా మండల పరిషత్ డిప్యూటీ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న ఎం.వి.రామరాజు వర్మ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. అధ్యక్షులు(2) గా స్థానిక వీఆర్వో అవసరాల తిరుమలరావు (కిషోర్) ఎన్నిక య్యారు. ఉపాధ్యక్షులుగా 1 ఎస్ శేషు రాజు (సీనియర్ అసిస్టెంట్ నగర పంచాయతీ)2 బి శ్రీహరి యాదవ్ (సీనియర్ అసిస్టెంట్ ఇరిగేషన్)3 ఎస్ పొన్నాలు (రెవిన్యూ ఇన్స్పెక్టర్ తాసిల్దార్ కార్యాలయం) ఎన్నిక కాబడ్డారు. కార్య దర్శిగా సిహెచ్ కిరణ్ కుమార్ (సీనియర్ అసిస్టెంట్ ఎంపిడిఓ) సహాయ కార్యదర్శులుగా 1 బీ జీ కే బాలాజీ (సీనియర్ అసిస్టెంట్ ఇరిగేషన్) 2 సి హెచ్ కుమార్ రాజు (సానిటరీ ఇన్స్పెక్టర్ నగర పంచాయతీ) 3 పి సురేష్ కుమార్. (జూనియర్ అసిస్టెంట్ ఎంపీడీవో) లు, మహిళా జాయింట్ సెక్రటరీగా ఎస్ విజయలక్ష్మి (ఎం పి హెచ్ ఎస్) ట్రెజరర్ డాక్టర్ ఆర్ సత్యనారాయణ మూర్తి (డబ్ల్యూ ఈ ఏ పంచాయతీరాజ్)లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.ఎన్నికల అధికారిగా పిఠాపురం యూనిటీ అధ్యక్షులు ఏ శ్రీ కృష్ణ వ్యవహరించగా అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా పి సురేష్ వ్యవహరించారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా టీ. చార్లెస్ పాల్ వ్యవహరించారు. ఎన్నికైన నూతన కమిటీని జోయ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు గూదేటి రామ్ మోహన్ జిల్లా కార్యదర్శి పాలపర్తి మూర్తి బాబు జిల్లా ఉపాధ్యక్షులు నరెళ్ళ చంద్రరావు మట్టపర్తి వెంకటేశ్వరరావు జిల్లా సంయుక్త కార్యదర్శి కే ప్రసాద్ కార్య నిర్వహణ కార్యదర్శి వై రామకృష్ణలు శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## పెనుమాక లంక ప్రధాన రహదారిని ప్రారంభించిన కామినేని



ప్రజా భూమి ప్రతినిధి-మండవల్లి

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ మండవల్లి మండలం మణుగులూరు నుంచి పెనుమాకలంక ప్రధాన రహదారిని నూతన రహదారి పనులు ప్రారంభించారు.సందర్భంగా కామినేని మాట్లాడుతు పెనుమాకలంక, నందిగామలంక మరియు ఇంగిలిపాకలంక గ్రామాల ప్రజల ప్రధాన సమస్య రహదారి పనులు ప్రారంభించామని ఇకపై రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పతిష్టమైన రహదారిని నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఇచ్చిన మాట ప్రకారం హామీని నిలబెట్టుకున్నందుకు తమ ఇబ్బందిని గుర్తించి తమ యొక్క ప్రధాన సమస్య రహదారి నూతన నిర్మాణానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముదినేపల్లిలో ఘనంగా కార్తీక వన సమారాధన

ప్రజా భూమి ప్రతినిధి-ముదినేపల్లి



ముదినేపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కోటప్రోలు కృష్ణ ప్రోత్సాహంతో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మరి ఎన్డీఏ కూటమి నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చిట్టూరి రవీంద్ర, జనసేన మండలాధ్యక్షుడు వీరంకి వెంకయ్య, అబ్బిశెట్టి నాగ బాబు, నీటి సంఘం అధ్యక్షులు తెలుగుదేశం నాయకులు పోసిన పాండురంగారావు, రైతు విభాగ తెలుగుదేశం నాయకుడు చలసాని జగన్మోహన్రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సమయం ఏసుబాబు, మండల అధ్యక్షులు సత్యవోలు నాగలక్ష్మి, బోయిడి సురేష్, అంకాల దుర్గాప్రసాద్ , డాక్టర్ మనోజ్, తోట వరప్రసాద్, బుర్రి శ్రీకాంత్, అగ్రహారపు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు సుబ్బారావు, గరికపాటి రాంబాబు, వత్తుమిల్లి ప్రసాద్ ,మేలిమి లక్ష్మణరావు, పసుపులేటి నరసింహారావు,మీసాల సత్యనారాయణ, మువ్వ ఫణి నర్సిరెడ్డి వెంకటేశ్వరరావు, పాండురంగారావు, లక్ష్మీ నాంచారయ్య, రెడ్డి నాగలక్ష్మి, అడుసుమిల్లి సాయి ,నీలం మల్లేశ్వరరావు , కొల్లిపర నాగరాజు, కొత్తపల్లి లక్ష్మీపతి రాజు ,బండి సత్యనారాయణ, వడ్లాని ఆంజనేయులు, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమవారం నియోజవర్గ స్థాయి రచ్చబండ కార్యక్రమానికి సిద్ధం కండి

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



అమలాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులకు ఆహ్వానం సోమవారం మధ్యాహ్నం 3.గంటలకు అమలాపురం రూరల్ కామన గరువు రాజుల పూడి భాస్కర రావు నివాసం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో అమలాపురం నియోజకవర్గ స్థాయి "రచ్చబండ" కార్యక్రమం అమలాపురం నియోజకవర్గం కో ఆర్డినేటర్ డా పినిపే శ్రీకాం త్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గి రెడ్డి , అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం కోఆర్డినేటర్ మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం అబ్జర్వర్ జక్కంపూడి విజయలక్ష్మి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొం టారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ కార్యకర్తలు తప్పకుండా పాల్గొనవలసిందిగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కో ఆర్డినేటర్ డా. పినిపే. శ్రీకాంత్ ప్రకటన తెలిపారు.

## యాపిల్ డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెంలో బలరామిరెడ్డి ఆసుపత్రి సమీపంలో కుసుమే రమేష్ సారథ్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన యాపిల్ డయాగ్నోస్టిక్ సెంటర్ ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆకుల రామకృష్ణ శనివారం ప్రారంభించారు. సరైన డయాగ్నోసిస్ ద్వారా వ్యాధులను అంచనా వేస్తే నివారణ సాధ్యమవుతుందని అందుకోసం ఆధునిక పరికరాలతో కూడిన డయాగ్నోస్టిక్ సెంటర్ల అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- డి ఎమ్ హెచ్ వో కార్యాలయంలో సాసా కార్యక్రమం
- డా కె. వెంకటేశ్వర రావు



ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని డిఎంహెచ్వో వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్' పరిశుభ్రత కార్యక్రమంను శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో విస్తృతంగా నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కే. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ పరిసరాల్లోని చెత్త, వ్యర్థాలను సేకరించి నిర్విరామంగా తొలగించడం, మొక్కల సంరక్షణ, మరుగుదొడ్ల శుభ్రత, ఆవరణ పరిశుభ్రత వంటి పనులను సిబ్బంది సహకారంతో చేపట్టినట్లు ఆయన వివరించారు. జిల్లాలోని 31 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 15 పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో కూడా ఇదే కార్యక్రమాన్ని సమగ్రంగా అమలు చేసి, పారిశుధ్యానికి సంబంధించిన పనులన్నింటినీ సంబంధిత యాప్లో అప్లోడ్ చేసినట్టు డా. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల థీమ్గా సామూహిక పరిశుభ్రత, బహిరంగ మల-మూత్ర విసర్జన నిర్మూలన, అలాగే వ్యక్తిగత పరిశుభ్రత-ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యంగా తీసుకొని అన్ని కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, విభాగాల వారీగా నిర్దిష్ట ప్రాంతాలను అప్పగించి పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. తరువాత కార్యాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ డా. జె. సంధ్య, డి ఎం హెచ్ ఓ డా. శ్రీవల్లి, డా. షమ్మి, యూఐపి ప్రోగ్రామ్ ఆఫీసర్, జిల్లా ఎపిడిమాలజిస్ట్ బి. సుదీర్ బాబు, డిప్యూటీ డి. ఇ. ఎం. ఓ. పి. సత్యవతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నెట్ బాల్ గేమ్ లో నేషనల్ కి సెలెక్ట్ అయిన శశాంక

-అభినందించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.



ప్రజా భూమిప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - ఈనెల 6, 7, 8 తేదీలలో విజయవాడలో జరిగిన స్టేట్ నెట్ బాల్ గేమ్ లో మెయిన్ ప్లేయర్ గా ఆడి నేషనల్స్ కు సెలెక్ట్ అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామానికి చెందిన కొప్పిశెట్టి శశాంక్ ను అభినందించి పూలమాలలు వేసి సాలువలతో సత్కరించిన జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. అనంతరం 5,000 రూపాయల నగదు ప్రోత్సాహకంగా అందించారు. శశాంక్ తండ్రి సత్యనారాయణ ఆటో డ్రైవర్ గా కుటుంబాన్ని పోషిస్తున్నారు. శశాంక్ అటు చదువుల్లో ఇటు క్రీడల్లోనూ రాణించడాన్ని ఆయన ప్రోత్సహించారు. విజయవాడలో జరిగిన నెట్ బాల్ గేమ్ లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టీం తరపునుండి ఆడిన 12 మంది ప్లేయర్లలో శశాంక్ ఒకరు మాత్రమే నేషనల్ కి సెలెక్ట్ అవ్వడం గర్వకారణమన్నారు. వచ్చేనెల ఈ నేషనల్స్ మహారాష్ట్రలో జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్గా చల్లా లక్ష్మి సీనియర్ జనసేన నాయకురాలు

ప్రజా భూమి ప్రతినిధి-పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం నియోజక వర్గం పిఠాపురం టౌన్ సీనియర్ నాయకురాలు చల్లా లక్ష్మికి జనసేన పార్టీ అధ్యక్షులు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజక వర్గంలో వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు గా పదవులు పొందిన వారిలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా లేడీ లెజెండ్ డేరింగ్ అండ్ డాషింగ్ జనసేన పార్టీ సీనియర్ నాయకురాలు చల్లా లక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి మరియు దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ గా యూత్ యంగ్ టైగర్ కంచెర్ల భవాని శంకర్ మరియు సుదీర్ఘంగా జనసేన పార్టీ కోసం కష్టపడ్డా సీనియర్ జన సేన నాయకులు సగర కార్పొరేషన్ డైరెక్టర్ గా మొగలి అప్పారావు ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బొజ్జా కుమార్ మరియు జనసేన నాయకులు బొజ్జా లోవరాజు . రెడ్డెం రామారావు అలియాస్ రమేష్ . వెన్న చంద్రరావు మరియు డా.బి.ఎన్.రాజ్. గరగ బాబీ మహమ్మద్. మరియు జనసేన నాయకులు.

# హిందూపురంలో ఉద్రిక్తత

-వైసిపి కార్యాలయాన్ని ధ్వంసం చేసిన టిడిపి నాయకులు
-దాడికి నిరసనగా వన్ టౌన్ స్టేషన్ ముందు వైసిపి ఆందోళన
-బాలయ్యకు క్షమాపణ చెప్పాలని రోడ్డెక్కిన తెలుగు తమ్ముళ్లు



వైకాపా కార్యాలయంపై దాడిని నిరసిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో శనివారం సాయంత్రం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. బాలకృష్ణను విమర్శిస్తూ వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపికా భర్త వేణురెడ్డి మాట్లాడారని ఆరోపిస్తూ టిడిపి నాయకులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ విచక్షణ రహితంగా వైసిపి కార్యాలయంపై దాడి చేశారు. ఈ దాడిలో కార్యాలయంలో ఉన్న ఫర్నిచర్స్ తో పాటు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని సైతం ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న వైసిపి నాయ కులు కార్యాలయం వద్దకు చేరుకొని దీనిని తీవ్రంగా ఖండించారు. అక్కడినుండి వన్ టౌన్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి స్టేషన్ ముందు ధర్నా నిర్వ హించి, దాడి చేసిన టిడిపి నాయకులను, కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని డిమాం డ్ చేశారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, వేణు రెడ్డి ఇతర నాయకులు సీఐకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు అంబేద్కర్ సర్కిల్ లో రోడ్డుపై బైఠాయించి బాలకృష్ణపై అనుచిత వ్యక్తులు చేసిన వేణు రెడ్డి క్షమాపణ చెప్పాలనిడిమాండ్ చేశారు. ఒక్కసారిగా ఇరు పార్టీలు ఆందోళనలు నిర్వ హిం చడంతో హిందూపురంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. హిందూపురం నియోజకవర్గ పరిధిలో ఉన్న లేపాక్షి మండలం శిరివరంలో శనివారం వైసీపీ చేపట్టిన రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త దీపిక భర్త వేణురెడ్డి పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా హిందూపురం ఎమ్మెల్యేగా బాలకృష్ణ మూడుసార్లు గెలిచినప్పటికీ అభివృద్ధి మాత్రం జరగలేదని, బాలకృష్ణ స్థానికుడు కాదని, స్థానికులకు ఒకసారి అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. వేణు రెడ్డి మాట్లాడిన మాటలకు టిడిపి నాయకులు ఒక్కసారిగా వైసిపి కార్యాలయంపై దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ టిడిపి నాయకులు దౌర్జన్యంగా కార్యాలయాన్ని ధ్వంసం చేసిన దృశ్యాలను పరిశీలించారు. అనంతరం వేదు రెడ్డితో కలిసి ఆమె దాడిని తీవ్రంగా ఖండించారు. హిందూపురంలో ఎన్నడూ లేని విధంగా టిడిపి నాయకులు దౌర్జన్యంగా వైసిపి కార్యాలయాన్ని ధ్వంసం చేయడం అప్రజాస్వామ్య న్నారు. రాజకీయం చేయాలంటే ప్రజాస్వామ్యబద్ధంగా చేయాలని రౌడియి జంతో, దాడులతో రాజకీ యం చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు.

ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా రాజకీయం చేయాలి తప్ప ఇలా రౌడీయిజంతో రాజకీయం చేస్తే భవిష్యత్తులో అదే రౌడీయిజం తాము కూడా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. తమ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శాంతియుతంగా రాజకీయం చేస్తున్నాం, తప్ప మరి వేరే ఏది లేదన్నారు. మెడికల్ కళా శాలకు వ్యతిరేకంగా మూడు రోజుల క్రితం మెడికల్ కళా శాల ప్రైవేటీకరణకు వ్యతిరే కంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి విశేష స్పందన రావడంతో దీనిని జీర్ణించుకోలేని టిడిపి నాయకులు కార్యాల యం పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. దాడి విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే వైసీపీ కార్యాలయం వద్ద బందోబస్తులు ఏర్పాటు చేశారు. దాడికి నిరసనగా వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్, వేణు రెడ్డి, మధుమతి రెడ్డి, ఇతర నాయకులతో పాటు వందలాదిమంది కార్యకర్తలు వన్ టౌన్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా టిడిపి పార్టీ, బాలకృష్ణకు వ్యతిరే కంగా నినాదాలు చేశారు. అనంతరం సీఐ రాజగోపాల్ నాయుడును కలిసి దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిర్యాదు చేశారు. అదేవిధంగా తాను అందుబాటులో ఉంటే ఈరోజు టిడిపి అల్లరిమూకలు తనను హత్య చేసేవారని, దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు సైతం నమోదు చేయాలని కోరారు. కార్యాలయంలో ఉన్న అంబేద్కర్ చిత్రపటాన్ని సైతం ధ్వంసం చేశారని దీనిపై సైతం ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు సైతం నమోదు చేయాలని సిఐని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు జబీవుల్లా, బలరామిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



సిఐకు ఫిర్యాదు చేస్తున్న వైకాపా నేతలు

### బాలకృష్ణ కు క్షమాపణ చెప్పాలంటూ రాస్తారోకో

బాలకృష్ణ పై అనుచిత వ్యక్తులు చేసిన వేణురెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ తెలుగు తమ్ముళ్లు అంబేద్కర్ సర్కిల్ లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు రెడ్డి, వైసీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప, సీనియర్ నాయకులు నాగరాజు, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ తదితరులు మాట్లాడారు. వైసిపి అధికారంలో ఉన్న సమయంలో నియోజకవర్గంలో చిన్న అభివృద్ధి కూడా జరగలేదని ఆరోపించారు. వేణురెడ్డి జగన్మోహన్ రెడ్డి అండతో నియోజకవర్గ సమన్వయకర్తగా తన భార్య కావడంతో నియోజకవర్గంలో ఉన్న పెన్నా నదిలో ఇసుకను పూర్తిగా బెంగళూరుకు తర లించి అమ్ముకున్నారని ఆరోపించారు. బాలకృ ష్ణతో పాటు తన తండ్రి ఎన్.టి. రామారావు, అన్న హరికృష్ణ లను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించడం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు నందమూరి వంశానికి పుట్టినిల్లు హిందూపురం నియోజకవర్గం అన్నారు. ఎక్కడో బెంగళూరు నుంచి వలస వచ్చిన వ్యక్తులు మీరంటూ ఘాటుగా విమర్శించారు. హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం వందల కోట్లు నిధులు తీసుకొని వచ్చి ఆ పనులను ఆదివారం బాలకృష్ణ ప్రారంభిస్తున్నారన్న విషయం తెలుసుకొని అభివృద్ధిని అడ్డుకోవడానికి అల్లర్లు సృష్టించారని ఆరోపించారు. వెంటనే వేణు రెడ్డి బాలకృష్ణకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బాలకృష్ణకు క్షమాపణ చెప్పాలని నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులు

### దాడిని ఖండించిన సిపిఎం

శనివారం సాయంత్రం హిందూపురం పట్టణంలో వైసీపీ కార్యాలయంపై టిడిపి అల్లరి మూకలు చేసిన దాడిని సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, జెడ్ పి శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు. హిందూపురం నియోజకవర్గం లో ఇలాంటి సంఘటనలు ఏరోజు కూడా జరగలేదన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేస్తారు తప్ప, ఎన్నికల అనంతరం సైతం ప్రశ్నించిన వారిపై దాడి చేయడం అప్రజాస్వామ్యమన్నారు. ఏ పార్టీకి అధికారం శాశ్వతం కాదని, ప్రతిపక్షంలో ఎవరు ఉన్న విమర్శలు చేయడం సర్వసాధారణం.

అయితే అధికారంలో ఉన్న వారు దాడులు చేయడం తగదన్నారు. అధికారం ఉందని టిడిపి నాయకులు ప్రశ్నించిన వారిని ఎదిరించడంతో పాటు తప్పుని ఎత్తి చూపిన పాత్రికేయులపై సైతం తప్పుడు కేసులు బనాయించడం తగదన్నారు.

ప్రస్తుతం బాలకృష్ణ అందుబాటులో ఉన్న నేపథ్యంలో అన్ని అంశాల పైన పరిశీలన చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు.



## ప్రభుత్వ పథకాలపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల అవగాహన

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శనివారం అవగాహన కల్పించారు. సప్తగిరి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ఆధ్వర్యంలో హిందూపురం మండలం మణేసముద్రంలో డిగ్రీ,పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, కళాశాల పరిపాలన అధికారి బి.గంగిరెడ్డి ఎన్ఎస్ఎస్ పిఓ ఏ.కేశవరెడ్డి నేతృత్వంలో వాలంటీర్లు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పిస్తూ వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో రామ్ దిన్ అన్న ప్రసాద కార్యక్రమం

### 6000 మందికి అన్న ప్రసాదం చేసిన రామ్ దిన్
### ఉత్తర ప్రదేశ్ వాసి రామ్ దిన్ కి ప్రశంసలు



ప్రజాభూమి, పులివెందుల టౌన్

కార్తీక మాసం చివరి వారం సందర్భంగా గండి క్షేత్రంలో ఉత్తరప్రదేశ్ వాసి అయిన రామ్ దిన్ శనివారం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించా రు. రామ్ దిన్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని భారీ ఘాట్ బస్తీవాసి రామభక్తుడు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో గండి దేవస్థానంలో వేలాది మందికి అన్న ప్రసాదం చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో శనివారం గండి క్షేత్రంలో 6000 మంది కి అన్న ప్రసాదాన్ని ఆయన భక్తులకు అన్నం, కూర లు, వడ, బజ్జీలు తదితర వాటిని భక్తులకు వడ్డిం చారు. ఉదయం 10గంటలకు ప్రారంభించి రాత్రి 8గం టల వరకు అడిగడిగి మరీ భక్తులకు ఆయన వడ్డించారు. ఈయన దాతృత్వం ఇంతా అంతా కాదు. ప్రతి భక్తుడూ అన్నదాత సుఖీభవ అంటూ దీవించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా శనివారం దాదాపు రూ.2లక్షలకు పైబడి ఖర్చు అవుతుందని తెలిపారు. ప్రతి ఏటా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. నేను ఉన్నంతకాలం ప్రతి సంవత్సరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నే ఉంటా అన్నారు. భక్తులు తృప్తిగా తిని వారు అందించే దీవెనలే చాలు అన్నారు. కార్యక్రమంలో గండి ఈఓ వెంకటసుబ్బయ్య, మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, రామ్ దిన్ బంధువులు, రాజ నరసింహారెడ్డి.. త్రివేణి. పద్మావతి. పూర్విక. గ్రీష్మంత్ రాజ . రామ్ దిన్ బృందం మిత్రులు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకుంటాం - అండగా ఉంటాం

### అవినాష్ రెడ్డి నీ స్వార్థ కోసం రైతులను రెచ్చగొట్టొద్దు
### నష్టపోయిన రైతుల కోసం 15 లక్షలు సొంత నిధులు ఇచ్చిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల

అంకాలమ్మ గూడూరు సచివాలయంలో పనిచేసే హార్టికల్చర్ ఉద్యోగి ప్రవీణ్ కుమార్ రెడ్డి పెన్షన్లకు సంబంధించి 6,25000 వేల రూపాయలు రైతుల నుంచి సబ్సిడీ విత్తనాలు సంబంధించి 10,74,720 రూపాయలు ఎరువులకు సంబంధించి 7,27 835 వేల రూపాయలు డబ్బుతో పరారీ అయిన విషయం తెలిసిందే ఈ విషయం తెలుసుకున్న పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి శనివారం అంకాలమ్మ గూడూరు సచివాలయ ప్రాంగణంలో వ్యవసాయ అధికారులు, ఆర్డీవో, పోలీసు సిబ్బంది తో కలిసి రైతులకు న్యాయం చేసేందుకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూఆ డబ్బులను రెవిన్యూ యాక్ట్ ప్రకా రం వసూలు చేయాలంటే సమయం పడుతుంది కాబట్టే రైతులు నష్టపోకుండా రైతులకు తక్షణ పరిహారం క్రింద 15 లక్షల రూపాయలనునేనే ఇస్తానని వారికి తెలిపారు.

అవినాష్ రెడ్డి రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సింది పోయి రాజకీయ లబ్ది కోసం ధర్నాల పేరుతో డ్రామాలు అడుతున్నాడు అన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం హయాంలో తప్పులు జరిగినప్పుడు నువ్వు ఏమి చేస్తున్నావ్ జగనన్న కాలనీలో ఇళ్లు కట్టిస్తామని చెప్పి మున్సిపాలిటీలో 35 వేలు డబ్బులు వసూలు చేశారు అన్నారు. మరి ఆ వసూలు చేసిన సొమ్మును రికవరీ చెయ్యి ఆ సొమ్మును రికవరీ చేయనందుకు నీ ఇంటి దగ్గరకు వచ్చి ధర్నా చేయాలానా అని ప్రశ్నించారు.మీ వైసీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి చెందిన రాక్రిట్ సంస్థ ఒక్క ఇల్లు కట్టలేదు.గతంలో మీ వైసీపీ ప్రభుత్వంలో నంది పైపులు ఇస్తామని చెప్పి నంది పైపులు రైతులకు ఇవ్వకుండా రైతుల నుంచి 42 కోట్లు డబ్బులు వసూలు చేశారు అన్నారు. మరి మీ ప్రభుత్వంలో ఆ నష్టపోయిన రైతులకు ఎందుకు డబ్బులు రికవరీ చేయలేదు అప్పుడు ఏమీ చేస్తున్నామని ప్రశ్నించారు. అవినాష్ రెడ్డి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు.






## ప్రజల స్వరాన్ని ప్రపంచానికి వినిపించే పత్రికలు..
## సమాజానికి దిక్సూచి..పత్రికా ప్రపంచం

ప్రజాభూమి తొండూరు :

ప్రతి సంవత్సరం నవంబర్ 16న జరుపుకునే జాతీయ పత్రికా దినోత్సవం, పత్రికారంగం సమాజానికి అందిస్తున్న సేవలను స్మరించుకునే ప్రత్యేక దినం. ప్రజల సమస్యలు, అభివృద్ధి అంశాలు, అన్యాయాలు, ప్రభుత్వ పనితీరును ప్రజల ముందుకు తీసుకువచ్చే బాధ్యతాయుత పాత్రను జర్నలిస్టులు పోషిస్తున్నారు.నిజం కోసం గళమెత్తిన ప్రతి విలేఖరి—ప్రజాస్వామ్యానికి కవచం. అబద్ధాల్ని ఛేదించే కలం శక్తి, అన్యాయాన్ని బయటపెట్టే ధైర్యం, ప్రజల కోసం రాయాలనే నిబద్ధత... ఇదే పత్రికారంగం మౌలిక స్వరూపం. నవంబర్ 16న జరుపుకునే జాతీయ పత్రికా దినోత్సవం, సత్యాన్ని నిలబెట్టడానికి ఎంతటి ఒత్తిళ్లు వచ్చినా వెనుకడుగు వేయని జర్నలిస్టుల అపార సేవలను స్మరించే రోజు. సమాజం నిద్రపోయినా—విలేఖరి కలం మాత్రం మేల్కొని ఉంటుంది... సత్యజ్యోతి ఆరిపోకుండా కాపాడుతూ.డిజిటల్ యుగంలో సమాచారం వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, పరిశీలించిన వార్తలు, నిజానికి ఆధారమైన కథనాలు మాత్రమే ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తాయి. నిజం కోసం కట్టుబడి పనిచేసే పత్రికలు, సమాజానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శకాలు.జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా నిజాన్వేషణలో నిస్వార్థంగా శ్రమిస్తున్న విలేఖరులందరికీ మనఃపూర్వక అభినందనలు. వారి కలం ఎప్పుడూ సత్యం వైపు సాగి సమాజానికి వెలుగు నింపాలి.

## విద్యుత్ మరమ్మత్తుల కారణంగా నేడు అంతరాయం

ప్రజాభూమి, వేంపల్లె

విద్యుత్ మరమ్మత్తుల కారణంగా నేడు ఆదివారము కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సుబ్బరాయుడు తెలిపారు. 33/11 కేవి ఎస్ఎస్ లో శ్రీరాం నగర్ ఫీడర్ కు సంబంధించి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎల్సి తీసుకొని ట్రీకటింగ్ చేస్తున్నట్లు తెలిపారు. కనుక చింతరాంపల్లి బైపాస్ క్రాస్, శ్రీ రాముల గుడి ఏరియా, శ్లోక స్కూల్ ఏరియా, శివుని మాన్యం ఏరియా, విశ్వనాథ రెడ్డి మిషన్ ఏరియా, ఐటిఐ సర్కిల్, నిమ్మకాయల మండీల ఏరియా, గంటన్న బట్టిల ఏరియా, బిజిఎస్ హోమ్స్ ఏరియా, ఎన్టీఆర్ సర్కిల్ ఏరియా, లైన్స్ నగర్, ఫైర్ స్టేషన్ ఏరియా, ఆర్ఎన్ కాలనీ ఏరియాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కనుక విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాభూమి,పులివెందుల



హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ సీతారాం రెడ్డి

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని రంగాపురం లో శుక్రవారం రాత్రి జరిగిన వంశీకృష్ణ హత్య కేసు లో నిందితుడిని అరెస్టు చేసినట్లు సిఐ సీతారాం రెడ్డి తెలిపారు.శనివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రంగాపురానికి చెందిన ఓబుల్ రెడ్డి కుమారుడు వంశీకృష్ణ బీటెక్ పూర్తి చేసి ప్రస్తుతం గ్రామంలో ఉంటూ ఉద్యోగ పర్యవేక్షణలో ఉన్నాడు అయితే అదే గ్రామానికి చెందిన అంగన్వాడి పాఠశాలలో ఆయా గా పనిచేసే ఒక మహిళతో వంశీకృష్ణ సన్నిహితంగా ఉండడంతో ఇది గమనించిన ఆమె భర్త రాఘవేంద్ర వంశీకృష్ణను పద్ధతి మార్చుకోవాల ని హెచ్చరించారు అయినా ఆయన పద్ధతి మార్చుకోకపోవడంతో శుక్రవారం సాయంకాలం మచ్చుగొత్తితో తల మీద దాడి చేయడంతో వంశీ కృష్ణకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలిం చామన్నారు. పరిస్థితి విషమించాలనుతో కడపకు తరలిస్తుండగా మార్గంలో మృతి చెందాడు.

ఈ సంఘటనపై గోర్ల ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొట్టామని జిల్లా ఎస్పీ నచకేత్ విశ్వనాథ్,పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆదేశాల మేరకు రాఘవేంద్రను అదుపు లోకి తీసుకొని విచారించగా తన భార్యతో సన్నిహి తంగా ఉండడంతో హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు సిఐ వివరించారు. నిందితుడు రాఘవేంద్రను కోర్టు ముందు హాజరు పర్చనల్ ఉన్నట్లు సీఐ సీతారాం రెడ్డి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ట్రైన్ ఎస్ఐ సుబహాన్, హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి, నూర్ భాషా తదితర పోలీసులు ఉన్నారు.

# మార్గాని భరత్ రామ్ దోపిడీ చిట్టా చూస్తే ఆశ్చర్యం వేస్తోంది

– నిరూపించుకోవాల్సిన బాధ్యత భరత్ రామ్‌పై ఉంది : మజ్జి రాంబాబు




ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం

మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ దోపిడీల చిట్టా ఒక్కొక్కటిగా వింటుంటే చాలా ఆశ్చర్యం వేస్తోందని, దోసేసినోడి కళ్ళకు అందరూ దోచినట్లే కనిపిస్తారనే చందంగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ వ్యవహారం ఉందని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు, మార్కండేయస్వామి ఆలయం మాజీ చైర్మన్, 23వ డివిజన్ ఇన్‌ఛార్జ్ యిన్నమూరి దీపు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మజ్జి రాంబాబు మాట్లాడుతూ రాజమహేంద్రవరం నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా ప్రజల కోరికకు అనుగుణంగా అభివృద్ధి చేస్తూ మంచి పేరు తెచ్చుకుంటున్న తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుపై నిరాధార ఆరోపణలు చేయడం దారుణమన్నారు. లేనిపోని అవినీతి ఆరోపణలు అంటగడుతున్న భరత్ నిజస్వరూపం గురించి ఒక్కొక్కరూ ఒక్కో విధంగా వాస్తవాలు చెబుతున్నారన్నారు. తాజాగా ఆయన ప్రాణస్నేహితుడు రామశర్మ చెప్పిన మాటలు చూసాక భరత్ లో ఇంత అవినీతి దాగి ఉందా అని ఆశ్చర్యం వేసిందన్నారు. ఇసుక నుంచి 20 లక్షలు, గ్రావెల్ నుంచి 30 లక్షలు ఇలా చెప్పుకుంటూ పోతే ఒక వ్యక్తి దగ్గర నుంచి నెలకు 60 నుంచి 70 లక్షల చొప్పున ఏడాదికి 7 కోట్లు వసూలు చేశారని, మరి ఐదేళ్లలో 35 కోట్లు కేవలం ఒక వ్యక్తి ద్వారా దోచేస్తే, మిగిలిన ఆరు నియోజక వర్గాల్లో మైన్స్ వంటి కూడా ఉన్నందున ఇంకెంత దోచేసాడో అని లెక్కలు వేస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగమానదన్నారు. భరత్ రామ్ ప్రాణస్నేహితుడు రామశర్మ విప్పిన అవినీతి చిట్టా చూస్తుంటే, 25శాతం కాదు, 50శాతం దోచేసినట్లు అర్థం అవుతోందన్నారు. యిన్నమూరి దీపు మాట్లాడుతూ మీడియా సాక్షిగా భరత్ రామ్ గురించి రామ శర్మ చెప్పింది నూటికి నూరు శాతం నిజమన్నారు. తానంటే అన్నీ భరించి పోనిలే అని ఊరుకున్నానని, ఇప్పుడు రామశర్మ చెప్పింది విన్నాక ఇంత దారుణంగా స్నేహితులను వాడుకున్నారా అనిపిస్తోందన్నారు. మీడియా సమావేశంలో మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు ఉప్పులూరి జానకి రామయ్య, కంటిపూడి శ్రీనివాస్, శెట్టి జగదీష్, కదలి రామకృష్ణ, పిల్లి శ్యామ్, ముత్యం సత్తిబాబు, ముద్రగడ జయరామ్, షేక్ బషీర్, చాపల చిన్న రాజు, మదినా సాహెబ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి గత శుభ్రత, స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర లో ఒక భాగం

కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్.

అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.



ప్రతీ వ్యక్తి తన వ్యక్తిగత పరిశుభ్రత పాటించటం ద్వారా కేవలం తన ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా సమాజ ఆరోగ్యాన్ని కూడా రక్షించుకోగలుగుతాడని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా స్థానిక గాంధీ మున్సిపల్ హైస్కూల్ నందు సమాజ వ్యక్తిగత పరిశుభ్రత ఇతివృత్తంగా పిల్లల చేత పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పరిశుభ్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతులు తరచూ సబ్బుతో కడు క్కోవడం, స్నానం చేయడం, దంతాలు పరిశుభ్రం చేసు కోవడం, శుభ్రంగా బట్టలు ధరించడం వంటి సరైన అలవాట్లతో అనేక అంటు వ్యాధుల వ్యాప్తి నుండి రక్షణ పొందవచ్చునని హితవు పలికారు. వ్యక్తిగత అనుకూలత మాత్రమే కాక, భాగస్వామ్య నివాస ప్రాం తాల్లో ఉన్నవారితో బాధ్య తాయుతమైన సంబంధాలను అన్ని విధాల ప్రోత్సహి స్తుందన్నారు. ఈ పరిశుభ్రత ప్రక్రియ సమాజ పరిశు భ్రతపై కూడా అవగాహన కలిగిస్తుందన్నారు. వ్యక్తుల ఆచరణతో. కడిగిన చేతులు, శుభ్ర మయిన శరీరంతో సమాజం ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటుందన్నారు. పర్యావరణ శుభ్రతతో పాటుగా వ్యక్తిగత పరిశుభ్రతను కూడా పాటించడం అత్యవసరమన్నారు. అనారోగ్యా లు, సంక్రమణ వ్యాధులు, మరియు ఇతర ఆరోగ్య సమస్యలను నియంత్రి స్తుందన్నారు. ఈ సంద ర్భంగా ఆయన పరిశుభ్రత అంశాలపై విద్యార్థులను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి, సక్రమ మైన పరిశుభ్రత అలవాట్లు పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా తమ పరిశుభ్ర తకు శ్రద్ధ పెట్టి, చేతులు తరచుగా కడుగు, శరీరం, దంతాలు, వివిధ భాగాలు శు భ్రంగా ఉంచుకోవాలన్నా రు. ఈ పరిశుభ్రత మరియు పర్యావరణ చర్యలు మన ఆరోగ్యాన్ని, సమాజ ఆరోగ్యాన్ని భద్రపరుస్తాయన్నా రు ఇవి పాటించడం ద్వారా మనం ఆరోగ్యకరమైన, సంతోషకరమైన సమాజాన్ని కాపాడుకునే బాధ్య తను ఆచరించగలు గుతామన్నారు వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలు, ప్రయోజనాలు, మరియు సమాజ ఆరోగ్యానికి సంబంధించిన అంశాల పట్ల, ప్రజల్లో అవగాహన మరింతగా పెంచుతూ ఆరోగ్యకర సమాజ స్థాపన దిశగా ప్రతి ఒక్కరూ ముం దడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు. చివరిగా విద్యార్థినీ విద్యార్థులతో జిల్లా కలెక్టర్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా ప్రధానోపా ధ్యాయులు గణ సత్య నారాయణ మున్సి పల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం కాకుండా పోరాడాలి

– వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాన్ని భరత్ రామ్



ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం

పేద విద్యార్థులు డాక్టర్ కావాలన్న ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్న 17వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవాల్సిన అవశ్యకత నేటి యువతకు ఎంతైనా ఉందని వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాన్ని భరత్ రామ్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక ఏవీ రోడ్డు రామాలయం జంక్షన్ వద్ద 9వ వార్డ్ ఇంచార్జ్ దాసి వెంకట్రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి మార్గాన్ని భరత్ రామ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల సంక్షేమం.. విద్యార్థుల భవిత మీద ఎంతో దూరదృష్టితో జగనన్న పేద మధ్య తరగతి విద్యార్థులు మెడికల్ కాలేజీలలో చదివే విధముగా రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టారని, అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం కుట్రపూరితంగా ఆ కళాశాలలను ప్రైవేట్ పరం చేయాలని చూస్తోందన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజాధనం లూటీ చేస్తున్నారన్నారు. పీపీపీ విధానంతో వేలకోట్లు దోచేందుకు చంద్రబాబు కుట్ర పన్నుతున్నారన్నారు. ప్రజలకు మేలు చేయాలని ఈ ప్రభుత్వం ఆశిస్తే ప్రైవేటీకరణ ఆపాలని లేని పక్షంలో మా పోరాటం సాగుతూనే ఉంటుందన్నారు. పేద పిల్లల చదువుకు ఆటంకం కలిగిస్తే సహించేది లేదని భరత్ తెలిపారు. **చిల్లర రాజకీయాలు మానుకో.. ఆదిరెడ్డి** :ఎటువంటి ఆధారాలు లేకుండా గతంలో నా వెంట ఉన్నవారిని ప్రలోభపెట్టి వారిచే అవాస్తవాలను అవాస్తవాలుగా చెప్పడం సబబు కాదన్నారు. నాడు గౌతమి సూపర్ బజార్ విషయంలో లక్షలాది రూపాయలు నాకు కమిషన్ ఇచ్చారని అవాస్తవాలు చెప్పిన నువ్వ నేను తీసుకున్నదైతే బహిరంగంగా నిరూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కానబోయిన సాగర్, వైసీపీ 9వ వార్డు ఇంచార్జ్ దాసి వెంకట్రావు, వాలంటీర్ వింగ్ ఎ.అనంత లక్ష్మి, అంగన్వాడి మండల అధ్యక్షురాలు మరియు సిటీ ప్రెసిడెంట్ సూర్య కుమారి, అను యాదవ్, కాటం రజనీ కాంత్, అరె చిన్ని, యూత్ వింగ్ జిల్లా సెక్రటరీ రొక్కం వంశీ కుమార్, మహిళా నాయకురాలు కొండ కుమారి, వట్టికూటి కృష్ణ వేణి, రాజమండ్రి సిటీ యూత్ ప్రెసిడెంట్ బిల్డర్ చిన్న, 8వ వార్డు ఇంచార్జ్ నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, యూత్ వింగ్ జిల్లా సెక్రటరీ రొక్కం వంశీ కుమార్, యూత్ వింగ్ జిల్లా జనరల్ సెక్రటరీ ఉయ్యూరు కిషోర్, యూత్ వింగ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ దూలం ప్రసాద్ కొండ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ట్రైబల్ మీట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.




దర్తీ అభ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా గిరిజన స్వాబిమాన ఉత్సవాలు ఈ నెల 10,11,12 తేదీలలో గీతం యూనివర్సిటీ రుషికొండ విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయి ట్రైబల్ మీట్ మరియు స్పోర్ట్స్ మీట్ లో భాగంగా రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న మండలంలోని సోములగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఆరవ తరగతి విద్యార్థిని ముచ్చిక హరిణి ద్వితీయ స్థానంలో ప్రతిభ కనబరిచింది, మరియు రాష్ట్ర స్థాయి డ్రాయింగ్ పోటీల్లో ఏడవ తరగతి విద్యార్థిని వంజం అమూల్య తృతీయ స్థానంలో ప్రతిభ కనబరిచిందని అన్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు నిత్యం కఠోరంగా శ్రమించాలని, ప్రతి విద్యార్థి వీరిని ఆదర్శంగా తీసుకుని క్రీడారంగంలో తమ ప్రతిభ చాటాలన్నారు.

# కామన్వెల్త్, యుఎన్ఓ సమావేశాల్లో పాల్గొనడం అరుదైన గౌరవం



–అణుశక్తిని ప్రజాహితానికి వినియోగించడంగురించి యుఎన్ఓ జనరల్ అసెంబ్లీలో వివరించా
–సుపరిపాలనకు బీహార్ ఫలితాలు స్పష్టమైన సంకేతం
–రైల్వే స్టేషన్ అభివృద్ధి మూడు ప్యాకేజీలుగా విభజించి టెండర్లు
–కొవ్వూరులో రెండు రైళ్లకు, అనపర్తిలో జన్మభూమి ఎక్స్ ప్రెస్ కి హాల్ట్ సాధించాం
–శ్రీ గౌతమి ప్రాంతీయ గ్రంథాలయానికి సెంటర్ లైబ్రరీ నుంచి రూ. 85లక్షలు మంజూరు
–పొగాకు రైతులు అధికంగా పండించిన పంట గురించి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లా
–మోరంపూడి ఫ్లై ఓవర్ దగ్గర లైట్లకు టెండర్లు, సర్వీసు రోడ్లకు త్వరలో మోక్షం
–మొంథా తుపాన్ లో వరి, మినుము పంటలు నష్టంపై కేంద్ర వ్యవసాయ మంత్రితో మాట్లాడాను
–రంగు మారిన ధాన్యం కొనుగోలు విషయంలో వెసులుబాటు కల్పించాలని సీఎంని కోరాం
–నా పరిధిలో నేను రాజమండ్రి అభివృద్ధికి కృషి చేస్తున్నా
–పుష్కరాల పనుల గురించి శాఖల వారీగా సమీక్ష చేయాలనీ సూచించాం
–విలేకరుల సమావేశంలో ఎంపీ పురందేశ్వరి వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం

కామన్వెల్త్ సమావేశాలు, ఐక్య రాజ్య సమితి (యుఎన్ఓ) సమావేశాలలో పాల్గొనడం తనకు దక్కిన రెండు అరుదైయాన్ గౌరవాలని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. కామన్వెల్త్ సమావేశాల్లో మహిళా సాధికారిత గురించి వివరించినట్లు ఆమె గుర్తుచేసారు. తాజాగా యుఎన్ఓ వెళ్లిన బృందానికి కూడా నాయకత్వం వహించడం, జనరల్ అసెంబ్లీలో అణుశక్తి గురించి మాట్లాడ్డం ఆనందంగా ఉందన్నారు. వినాశనానికి కాకుండా పజాహితానికి అణుశక్తిని ఎలా వినియోగించాలో వివరించినట్లు ఎంపీ పురందేశ్వరి చెప్పారు. ముఖ్యంగా కాన్సర్ వంటి చికిత్సలకు, విద్యుతు ఉత్పత్తి వంటి అభివృద్ధి కోసం ఎలా వినియోగించవచ్చో వివరించినట్లు తెలిపారు. స్థానిక క్వారీ ప్రాంతంలోని జిల్లా బిజెపి కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 1991లో డా దగ్గుబాటి వెంకటేశ్వర కూడా ఐక్య రాజ్య సమితిలో మాట్లాడ్డం, అదే వేదికపై ఇప్పుడు తానూ మాట్లాడ్డం మరో అరుదైన విషయంగా ఎంపీ పురందేశ్వరి ప్రస్తావించారు. తనకు ఇంతటి అవకాశం ఇచ్చిన.ప్రధాన మంత్రి మోదీ, స్పీకర్ ఓంబిర్ల, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 200స్థానాలకు పైగా గెలుచుకోవడం అద్భుత విజయమని ఆమె అన్నారు. సుపరిపాలనకు, అభివృద్ధికి, సంక్షేమానికి బీహార్ ప్రజలు స్పష్టమైన సంకేతం ఇచ్చారని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా బీహార్ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో మరింత ముందుకు వెళుతుందని ప్రజలు విశ్వసించి, ఎన్డీయేకు పెద్ద పీట వేశారని ఆమె విశ్లేషించారు . ఈ విజయాన్ని బాధ్యతగా తీసుకుని ఎన్డీయే పాలన సాగిస్తుందన్నారు..రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా రాజమండ్రి రైల్వే స్టేషన్ కి 270 కోట్లు తెచ్చామని ఎంపీ పురందేశ్వరి ప్రస్తావించారు. గోదావరి పుష్కరాలలోగా పనులు పూర్తిచేయడానికి వీలుగా ఫ్లాట్ ఫారమ్స్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, స్టేషన్ కి ఇరువైపులా అభివృద్ధి పనులు ఇలా 3 ఫ్యాకేజ్ లు గా విభజించి టెండర్లు పిలవాలని రైల్వే మంత్రి అశ్వినీ విష్ణవ్ తో మాట్లాడినట్లు ఆమె తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తారని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. ఈస్ట్ రైల్వే స్టేషన్ వైపు రోడ్డు విస్తరణ పనులలో జాప్యాన్ని కూడా అధిగమిచనున్నట్లు ఆమె సూచించారు. కొవ్వూరులో రెండు రైళ్లు, ఆపడానికి అనుమతి తెచ్చామని అలాగే అనపర్తిలో జన్మభూమి ఎక్స్ ప్రెస్ ఆపాలన్న డిమాండ్ ని ఎన్నికల సమయంలో ప్రజలు తమ దృష్టికి తేవడంతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని రైల్వే మంత్రి అష్వని వైష్ణవ దగ్గరకు తీసుకెళ్లి వివరించామని ఎంపీ పురందేశ్వరి గుర్తుచేసారు. జన్మభూమి హాల్ట్ కి కూడా అనుమతి వచ్చిందన్నారు. పొగాకు రైతులు అధిక పంటపై పెనాల్టీ గతంలో రద్దుచేయించామని, అయితే ఇప్పుడు కూడా అధికం గా పంట పండించారని, ఈ విషయాన్నీ కేంద్రమంత్రి పియూష్ గోయల్ దృష్టికి తీసుకెళ్లామని, స్లాబ్ వారీగా తగ్గించే కార్యక్రమం చేయనున్నట్లు ఎంపీ పురందేశ్వరి వివరించారు. పొగాకు పంట మన ప్రాంతానికి ఎక్కువ మోతాదులో తగ్గింపు చేశారన్న విషయాన్ని కూడా పొగాకు బోర్డు చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా, 28,29తేదీల్లో రైతులతో సమావేశం కావడానికి వస్తున్నారని ఆమె తెలిపారు. ప్రతిష్ఠాత్మక శ్రీ గౌతమి ప్రాంతీయ గ్రంథాలయంలో మౌలిక వసతులకు రూ 85లక్షలు మంజూరు అయ్యాయని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. గ్రంథాలయానికి చదువుకోడానికి వచ్చే విద్యార్థులకు మౌలిక వసతులు సరిగ్గా లేవనే విషయం తన దృష్టికి రావడంతో కలకత్తా లో సెంట్రల్ లైబ్రరీకి లేఖలు రాయడం, పలుసార్లు మాట్లాడడం వలన రూ 85లక్షలు మంజూరు చేసారని ఆమె వివరించారు. మున్సిపల్ కమిషనర్, రుడా చైర్మన్ తో మాట్లాడి త్వరలోనే ప్రణాళికతో పనులు కూడా మొదలు పెట్టనున్నట్లు ఆమె సూచించారు. మోరంపూడి ఫ్లై ఓవర్ దగ్గర లైట్లు, సర్వీసు రోడ్ల గురించి కేంద్రమంత్రి గడ్కరీతో మాట్లాడడమే కాకుండా ఇటీవల ఆంధ్రప్రదేశ్ కి వచ్చినపుడు ముఖ్యమంత్రి సమక్షంలోనే మరోసారి ఈ అంశాన్ని ప్రస్తావించానని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. అక్కడ పనులు చేసిన కాంట్రాక్టర్ నాణ్యతగా చేయకపోవడంతో కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని, అలాగే లైట్లు, సర్వీసు రోడ్లు వేయాలని కోరడంతో లైట్లకు టెండర్లు పిలిచారని, సర్వీసు రోడ్లకు కూడా మోక్షం లభిస్తుందని ఆమె వివరించారు. మొంథా తుపాన్ కారణంగా మన్నప్రాంతంలో వరి, మినుము పంటలు నష్టం పోయాయని, ఈ విషయం గురించి కేంద్ర వ్యవసాయ మంత్రి చౌహాన్ తో మాట్లాడానని ఎంపీ పురందేశ్వరి చెప్పారు. అలాగే తడిసిన రంగు మారిన ధాన్యంకి వెసులుబాటు కల్పించాలని ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు ఆమె తెలిపారు. అనకాపల్లి నుంచి దివాన్ చెర్వు వరకు ఎన్ హెచ్ 16 ఆరులైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తున్నారని, ఇందులో 11కిలోమీటర్లు మన జిల్లా నుంచి వెళ్తున్నందున పనులు కూడా త్వరలోనే ప్రారంభం అవుతాయని ఆమె తెలిపారు. తన పరిధిలో రాజమండ్రి అభివృద్ధి కి కృషి చేస్తున్నట్లు ఆమె స్పష్టచేశారు. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ఎప్పటికప్పుడు ఎక్కడెక్కడ ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయో తనదృష్టికి తీసుకువస్తున్నారని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. ఈసందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఎంపీ పురందేశ్వరి స్పందించారు. .గోదావరి పుష్కరాలకు సంబంధించి డిపిఆర్ గురించి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, కొవ్వూరు వరకు అయ్యిందని, అయితే శాఖలవారీగా సమీక్ష చేయాలని కలెక్టర్ కి సూచించనట్లు తెలిపారు. మధురపూడి విమానాశ్రయం నుంచి ఢిల్లీ, తిరుపతి లకు విమాన సర్వీసులు తీసుకొచ్చామని, వారణాసి తదితర ప్రాంతాలకు కూడా సర్వీసులు నడపాలని కోరామని తెలిపారు. గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇంకా అంచనా వెయ్యలేదని, అంచనాను బట్టి కేంద్రం కూడా సహకారం అందించేలా తమవంతు కృషి చేస్తామని ఎంపీ పురందేశ్వరి సూచించారు. దివాన్ చెర్వు ఫ్లై ఓవరు మంజూరు అయిందని ఆమె గుర్తుచేశారు. పనులు కూడా త్వరలోనే మొదలు పెడతారని, ప్రతిపాదించిన ఫ్లై ఓవరు వంతెనలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఉత్తరం, దక్షిణంఅనే బేధ భావం కేంద్ర ప్రభుత్వానికి లేదని, ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ కి కేటాయిస్తున్న నిధులే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర సెక్రటరీ బొమ్మల దత్తు అడబాల రామకృష్ణ ,పరిమి రాధా ఏపీ ఆర్ చౌదరి ,రజిని ,పడాల నాగరాజు, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్ శెట్టిపల్లి శివ నాగరాజు ,వీర వీరాంజనేయులు , నెల ప్రసాద్, కందికొండ రమేష్ రవిశంకర్ ,యానాపు యేసు ,మోదీ సత్తిబాబు ,పై బోయిన సురేంద్ర ,తగరం సురేష్ ,కొల్లాపూ శీను తదితరులు పాల్గొన్నారు

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి “షష్ఠి మహోత్సవం”గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజా భూమి ప్రతినిధి – అనపర్తి



నవంబర్ 25 నుండి డిసెంబర్ 02 వరకు ప్రసిద్ధ బిక్కవోలు శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి “షష్ఠి మహోత్సవ%శీ%” సందర్భంగా గోడ పత్రికలను అనపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వరషష్ఠి మహోత్సవంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి, బిక్కవోలు మండలాల, అనపర్తి టౌన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ద

# పోలవరం హై స్కూల్ క్రీడా మైదానాన్ని పరిశీలించిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి..



గ్రౌండ్ అభివృద్ధికి కృషి చేస్తానన్న శాప్ డైరెక్టర్ జగదీశ్వరీ..

ప్రజాభూమి ప్రతినిధి – పోలవరం

పోలవరం మండలం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఉన్న క్రీడా ప్రాంగణాన్ని శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి శనివారం సందర్శించారు. పోలవరం గ్రామంలో ఉన్న ఏకైక క్రీడా ప్రాంగణం ఇదిఒక్కటేనని ప్రస్తుతం దాని పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని పాఠశాల కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలుశాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి వివరించారు. గతంలో మండలంలో అధికారులు, నాయకులు, పూర్వ విద్యార్థులు,స్థానిక ప్రజలు ఏ విధమైన క్రీడా పోటీలు నిర్వహించిన పోలవరం హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించే వారికి ప్రస్తుతం గ్రౌండ్ పరిస్థితి క్రీడలకు అనుకూలంగా లేదని గ్రౌండ్ అభివృద్ధి చేసేందుకు తమ సహాయ సహకారాలు అందించాలని జగదీశ్వరిని కోరారు. ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ గ్రౌండ్పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని గ్రౌండ్ పరిస్థితిని శాప్ చైర్మన్ రవి నాయుడు దృష్టికి తీసుకువెళ్లి గ్రౌండ్ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందనిహై స్కూల్ విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు అవసరమైన క్రీడా కిట్లు అందజేసే విధంగా కృషి చేస్తానని జగదీశ్వరి తెలిపారు.

# శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్

ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.




రావులపాలెం – ఊబలంక గ్రామంలో ఉన్న చైతన్య స్కూల్లో చిల్డ్రన్స్ డే ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ ఐ నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ ఐ నరేష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, పిల్లల హక్కులు, చదువు, సంక్షేమం గురించి తెలిపారు . ప్రిన్సిపాల్ జగదీష్ మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూకి పిల్లలంటే చాలా ఇష్టమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు బాగా చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూలు విద్యార్థులు అందరి చేత సాంస్కృతిక కార్యక్రమములు చేయించారు. చిల్డ్రన్స్ డే ప్రోగ్రాం ఎంతో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ నాగేంద్ర, సిబ్యాచ్ ఇన్చార్జ్ వైఎస్ఎన్ మూర్తి , ఏవో రాజు, ప్రైమరీ ఇంచార్జ్ కుమారి , ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ రాజేశ్వరి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రా–స్వర్ణ ఆంధ్రా లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం




– సా సా ప్రతిజ్ఞ చేసిన అధికారులు, సిబ్బంది

ఆర్‌డీవో ఆర్. కృష్ణనాయక్

ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం

రాజమండ్రి రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణనాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీస్‌లో స్వచ్ఛ ఆంధ్రా%–%స్వర్ణ ఆంధ్రా కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో కలిసి పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం పెంపొందించారు. పరిశుభ్రత పట్ల బాధ్యతతో వ్యవహరిస్తే సమాజం మరింత ఆరోగ్యవంతంగా ఎదుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డివిజనల్ అధికారి ఆర్. కృష్ణనాయక్ మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్వచ్ఛ ఆంధ్రా%–%స్వర్ణ ఆంధ్రా కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నాయని, 2025 ఏడాది పొడవునా ప్రతి నెల ప్రత్యేక అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. నవంబర్ నెలను హైజీన్, పరిసర పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత మాసంగా నిర్ణయించారని, దీని ద్వారా పరిశు భ్రతను అలవాటు చేసుకునేలా ప్రజలకు ప్రోత్సాహం ఇవ్వడం లక్ష్యమని వివరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడం, వ్యక్తిగత శుభ్రత పాటించడం, ప్రజా ప్రదేశాలలో చెత్త వేయకుండా ఉండడం వంటి మార్పులు కుటుంబం నుంచి సమాజం వరకు సానుకూల ప్రభావం చూపుతాయని ఆర్‌డీవో కృష్ణనాయక్ అన్నారు. పరిశుభ్రతపై ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలకు ప్రజల సహకారం అత్యంత కీలకమని, అందరూ బాధ్యతతో పాల్గొంటే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం సులభంగా చేరుకోగలమని వివరించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్‌కు చెందిన అధికారులు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటే కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుదాం



పర్యావరణాన్ని కాపాడుకుందాం

– కార్తీక వన సమారాధనలో అధికారులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయం

జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్

– సామూహిక వనభోజనాలు పని వత్తిడిని తగ్గిస్తాయి – డి ఎఫ్ వో ప్రభాకర్

ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం

పుష్కరవనంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో శనివారం తూర్పు గోదావరి జిల్లా అధికారుల కార్తీక వనమహోత్సవం ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ,“ఉద్యోగులపై నిత్య వత్తిడిని తగ్గించేందుకు, వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు కార్తీక వన సమారాధన ఎంతో దోహదం చేస్తుంది. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందదాయకం,” అని తెలిపారు. అలాగే, వన సమారాధన వంటి కార్యక్రమాలు సామూహికత, బృందాత్మకత పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. “ఇటువంటి కలయికల వల్ల అందరిలో ఒకటే అనే భావన బలపడుతుంది” అన్నారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ తమ వంతు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా అటవీ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ, “ఈ కార్యక్రమం విజయవంతం కావడం అటవీ శాఖ అధికారులు, సిబ్బంది కృషి ఫలితం” అని తెలిపారు. మొదట ఉసిరి చెట్టు వద్ద పూజలు చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మొక్కని నాటడం జరిగింది. అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులు, ఆర్కెస్ట్రా బృంద సభ్యులను కూడా సత్కరించారు.వన సమారాధన, మొక్కలు నాటడం, వన సంరక్షణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు పేర్కొన్నారు. తొలుత ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సుబ్బరాజు ఆర్డీవో ఆర్. కృష్ణనాయక్, కేఆర్ఆర్‌సీ ఎస్‌డిసి ఎస్. భాస్కర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, అధికారులు ఎస్. సుభాషిణి, వి. శాంతామణి, జెడ్ఎన్. బుజ్జి, కె ఎన్ జ్యోతి, పి. వీణాదేవి, సీపీవో ఎల్. అప్పలకొండ , ఎమ్ వెంకట రమణ, కె గోపినాథ్ జెడ్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్టమూరు లో ఆధార్ కేంద్రం ప్రారంభించిన మండల తహసీల్దార్



**మల్లి నరేష్, ఎంపీడీవో ఉమ మహేశ్వరావు ముఖ్య అతిధి గా పాల్గొన్న మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు**

**ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు**

చిట్టమూరు మండల ప్రజలుకు అవసరమైన సేవలను అందుబాటులోకి తేవడంలో భాగంగా ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నూతన ఆధార్ నమోదు మరియు నవీకరణ కేంద్రం ను చిట్టమూరు సచివాలయం లో ఎమ్మార్వో, ఎంపీడీవో ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు చేతులు మీదుగా ప్రారంభించారు.ఎమ్మార్వో మల్లి నరేష్ మాట్లాడుతూ చిట్టమూరు మండల ప్రజలకు అన్ని ఆధార్ సేవలు అందుబాటులో ఉండే విధంగా ఆధార్ కేంద్రం ను ప్రారంభించడం జరిగింది . ఈ ఆధార్ కేంద్రంలో కొత్తగా ఆధార్, బయోమెట్రిక్ మరియు నవీకరణ,ఆధార్ సంబంధిత మార్పులు ప్రతి ఒక్కరికి వీలైనంత త్వరగా చేసుకునే వెసులుబాటు ఉంటుందని తెలియజేసారు. గణపర్తి కిషోర్ నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో చిట్టమూరు మండలంలోని ప్రజలందరికీ ఆధార్ సంబంధిత సేవలను ఉపయోగించుకోవడం కోసం పక్క ఊర్లకు వెళ్ళవలసి వచ్చేది ఆ పరిస్థితి లేకుండా మన మండలంలోనే ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, చిట్టమూరు మండల ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని , ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందుకోడానికి ఆధార్ తప్పనిసరి అయ్యిందని, అందువల్ల ఈ కేంద్రం ద్వారా గిరిజన ప్రజలకు బర్త్ సర్టిఫికెట్ లేకుండ ఎమ్మార్వో ధ్రువీకరణతో డామిసిల్ సర్టిఫికెట్ ఆధారంగా ఆధార్ తీయబడుతుంది అని సులభంగా సేవలు అందేలా చేయడమె ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ అధ్యక్షులు గుండుబోయిన కస్తూరయ్య,తిరుపతి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,సీనియర్ నాయకులు వేదనపర్తి గోపాల్ రెడ్డి,బసివిరెడ్డి కృష్ణ రెడ్డి,దువ్వురు సుధాకర్ రెడ్డి, మునిబాబు నాయుడు, ఒమాన్ రావు,సచివాలయం సిబ్బంది పాధ్యామి ఐటీ సొల్యూషన్ నుంచి మహేష్ బాబు ఆధార్ సూపర్ వైజర్ మసూద్,ఆపరేటర్ మౌనిక పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి విద్యాసామగ్రి వితరణ



**నారాయణవనం ప్రజాభూమి ప్రతినిధి**

తిరుపతి జిల్లా,మండల కేంద్రమైన నారాయణవనంలోని 1వ వార్డులోని అంగన్వాడి కేంద్రానికి శనివారం చెన్నైకి చెందిన జీవన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 60 వేల రూపాయలు విలువ చేసే విద్యా సామాగ్రిని జేఎంఐ ఎండి మాధవన్, కంపెనీ యాజమాన్యం ద్వారా అంగన్వాడి పిల్లలకు బీరువా, కుక్కర్, టేబుల్ చైర్స్, బ్యాగ్స్, పిల్లలకు ఆట వస్తువులు, అంగన్వాడి పిల్లలకు కావలసిన విద్య సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి భక్తవత్సలం, మాజీ సర్పంచ్ కె ఎస్ రవి, ఏ ఎన్ రామలింగం, చెన్నై జీవన్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ హర్ష మాధవన్, మెంబర్స్ డీసీఎం హెచ్ఆర్ మణికంఠన్, దినకర్, శరవణన్, జగదీష్ న్, అంగన్వాడి టీచర్, అంగన్వాడి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడుల పండుగ... ఉద్యోగాల వెల్లువ

**అంచనాలకు మించి విశాఖకు తరలి వచ్చిన పారిశ్రామిక వేత్తలు**

**3 రోజుల్లో రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు... 16,13,188 ఉద్యోగాలు... 613 ఎంఓయూలు**

**1 గిగా వాట్ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన రిలయెన్స్**

**పెట్టుబడులను రాబట్టడంలో ముందంజలో ఉన్న "పవర్"**

**12 రంగాల్లో భారీగా పెట్టుబడులు**

**విశాఖ సమ్మిట్ ను బిగ్ హిట్ చేసిన పారిశ్రామిక వేత్తలు**

**విశాఖ సాగర తీరాన పెట్టుబడుల సునామీ**

**ఫలించిన చంద్రబాబు కృషి... భారీ పెట్టుబడులతో ప్రభుత్వం ఖుషి**

**సీఎం సమక్షంలో రూ. 7,63,210 కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు**

**మంత్రుల సమక్షంలో రూ. 5,62,506 కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు**


**ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం**



విశాఖ సాగర తీరానికి పెట్టుబడుల సునామీ వచ్చింది. సీఐఐ భాగస్వామ్య సదస్సుకు అంచనాలకు మించిన స్థాయిలో పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. వందల సంఖ్యలో ఎంఓయూలు కుదిరాయి... లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి... అదే స్థాయిలో ఉద్యోగాల కల్పనపై కంపెనీల నుంచి హామీలు వచ్చాయి. రెండు రోజుల పాటు జరిగే 30వ భాగస్వామ్య సదస్సులో ఎంఓయూలు కుదుర్చుకోవాలని భావిస్తే... పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు పెద్ద ఎత్తున ముందుకు రావడంతో మూఙు రోజుల పాటు ఎంఓయూలు కుదుర్చుకోక తప్పని సరైంది ప్రభుత్వానికి. మూడు రోజుల పాటు కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు కాగా వీటి ద్వారా 16,31,188 ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశాలు కన్పిస్తున్నాయి. వాస్తవానికి భాగస్వామ్య సదస్సులో భారీగా పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ముందుగానే అంచనా వేసింది. రెండు రోజుల్లో సుమారుగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తే... పారిశ్రామిక తగ్గేదెలే అన్నట్టుగా విశాఖ నగరానికి పోటెత్తారు. ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరింది. దీంతో ప్రభుత్వ వర్గాల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది.కూటమి ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచే చంద్రబాబు నేతృత్వంలోని సర్కార్... పారిశ్రామికాభివృద్ధి మీద ఫోకస్ పెట్టింది. ప్రతి 15 రోజులకోసారి కెబినెట్ సమావేశాలు పెట్టుకున్న తరహాలో ఎస్ఐపీబీ సమావేశాలు పెట్టుకుంది. వివిధ సంస్థలకు పెద్ద ఎత్తున అనుమతులు ఇచ్చింది. ఈ క్రమంలో విశాఖ భాగస్వామ్య సదస్సు నాటికే సుమారుగా రూ. 10 లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఏపీపై పారిశ్రామిక వర్గాల్లో నమ్మకం కలగడానికి ఇదే నిదర్శనం అని ప్రభుత్వం వివిధ సందర్భాల్లో చెబుతూనే ఉంది. దీన్ని మరింతగా కొనసాగించాలని... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చేలా చూడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విశాఖ తీరాన భాగస్వామ్య సదస్సును చేపట్టాలని ప్లాన్ చేసింది. దీనికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించారు. అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. దీంతో భాగస్వామ్య సదస్సు నిర్వహించిన రెండు రోజుల్లో భారీగా పెట్టుబడులు వచ్చేలా ఉన్నాయని ప్రభుత్వం కూడా అంచనాతో ఉంది. అయితే మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరడంతో అంచనాలను 100 శాతం చేరుకోవడంతోపాటు... అదనంగా మరో 30 శాతం మేర పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేలా మార్గం సుగమం అయింది. మూడు రోజుల పాటు జరిగిన ఒప్పందాల్లో మొత్తంగా రూ. 13,25,716 కోట్ల ఒప్పందాలు జరిగితే... అందులో సగానికి పైగా ఒప్పందాలను ముఖ్యమంత్రి సమక్షంలోనే జరిగాయి. మూడు రోజుల పాటు చంద్రబాబు సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ.7,63,210 పెట్టుబడులు. 123 ఎంఓయూల ద్వారా ఈ పెట్టుబడులు వచ్చాయి. మూడు రోజుల పాటు జరిగిన ఎంఓయూల మేళాలో తొలి రోజున రూ. 3,65,304 కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. రెండో రోజున రూ. 3,49,476 కోట్లు... ఇక చివరి రోజున రూ.48,430 కోట్ల మేర ఎంఓయూలు కుదిరాయి. ఇక ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా వివిధ శాఖలకు చెందిన మంత్రులు కూడా భారీ ఎత్తునే పెట్టుబడులపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. మొత్తంగా మంత్రులందరూ కలిసి 490 ఎంఓయూల ద్వారా రూ. 5,62,506 కోట్ల మేర పెట్టుబడులు కుదుర్చుకున్నారు.12 రంగాలు... రూ. 13 లక్షల కోట్లు మూడు రోజుల పెట్టుబడులపై జరిగిన వరుస సమావేశాలు.. భేటీల్లో అటు ముఖ్యమంత్రి.. ఇటు మంత్రులంతా కలిసి చేసుకున్న ఒప్పందాల ద్వారా 12 రంగాలకు పెట్టుబడులు వచ్చాయి. పెట్టుబడుల్లో టాప్–3లో ఇంధన రంగం, పరిశ్రమలు, మౌళిక వసతుల రంగాలు నిలిచాయి. మొత్తంగా రూ. 13.25 లక్షల కోట్ల మేర పెట్టుబడుల్లో అధిక భాగం ఇంధన రంగానికి వచ్చాయి. ఈ రంగంలో రూ. 5,33,351 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆ తర్వాత పరిశ్రమల రంగానికి రూ. 2,80,384 కోట్లు, మౌళిక వసతుల రంగానికి రూ. 2,01,758 కోట్లు వచ్చాయి. ఇక ఉద్యోగాల కల్పనకు సంబంధించి టాప్–3లో పరిశ్రమలు, మౌళిక వసతులు. ఐటీఈ అండ్ సీ రంగాలున్నాయి.

## రైతులును పలకరించిన వర్మ

**ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం**



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో శనివారం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పిఠాపురం మండలం తిమ్మాపురం గ్రామంలో రైతులు ధాన్యం పట్టుబడి చేస్తుండగా వారికీ పలకరించి, రైతుల పట్ల ఈ కూటమి ప్రభుత్వం యొక్క స్పందనను అడిగి తెలుసుకున్నారు. వర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎం.ఎస్.పి రేటుకు తగ్గకుండా ధాన్యం కొనుగోలు చేస్తుంది అని, ఎవ్వరికి ఎక్కడ ఇబ్బందులు వచ్చిన సరే సంభందిత అధికారులకు తెలియజేస్తే %మీస్రా% రేటుకు తగ్గకుండా కొనుగోలు చేసే భాద్యత ప్రభుత్వం చూసుకుంటుంది అని, అదే విధంగా ధాన్యం డబ్బులు కూడా వారంలో రోజులలో రైతు ఖాతాలో జమ అవుతాయని ఈ సందర్భంగా తెలియజేసారు.గత జగన్ పాలనలో ధాన్యం కొనుగోలు చేసిన డబ్బులు వేయడానికి సుమారుగా 6 లేదా 7 నెలలు సమయం తీసుకునేవారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం రైతులు కోసం ఆలోచించి రైతుల ధాన్యం కొనుగోలు డబ్బులు తొందరగా పడేటట్లు చర్యలు తీసుకుంటుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్, మండల పార్టీ ప్రెసిడెంట్ సకుమళ్ళ గంగధర్ రావు మరియు రైతులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధనస్వామి శాంతి కళ్యాణం

**కుటుంబసమేతంగా కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్.**

**వైభవంగా నారికేళచ్ఛేధన వద్ద జనార్ధనస్వామి, పాదాల విగ్రహాల ప్రతిష్ట.**



**ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.**

ఆలమూరు – నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్ మంగతాయారు దంపతులు, వారి కుమారులు బండారు సచిన్, వేదసాహితి దంపతులు పూజ కార్యక్రమాలు నిరవహించగా, అర్చకులు ఖండవల్లి సూర్యనారాయణా చార్యులు, ఖండవల్లి ప్రభాకరాచార్యులు, అంగర రంగాచార్యులు, అంగర భగవాన్ ఆచార్యులు, కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బండారు శ్రీనివాస్ కుటుంబసభ్యులకు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు పలువురు సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నారికేళచ్ఛేధన వద్ద జనార్ధనస్వామి వారి మూర్తిని నల్లా వెంకన్న అందజేయగా, పాదాల విగ్రహాన్ని ఏపుగంటి రమణయ్య దంపతులు అందజేశారు. వీటిని బండారు శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రతిష్టించారు. అనంతరం వాస్తు హెూమం నిర్వహించారు. నవ జనార్ధన ఆలయాల్లో నాలుగవదయిన జనార్ధన స్వామి వారి ఆలయంలో జరిగిన శాంతి కల్యాణంలో పాల్గొనడం స్వామివారి అనుగ్రహమని బండారు శ్రీనివాస్ అన్నారు. ఆలయం దినదినాభివృద్ధి చెందుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గము నుంచి విచ్చేసిన పలువురు కూటమి నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల అధ్యక్షులు సూరపరెడ్డి సత్య, గారపాటి శ్రీనివాస్ చౌదరి, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, వటిపల్లి సతీష్, ఈదల నల్ల బాబు, ఈదల రాంబాబు, సలాది (జెపి) కేతా రాంబాబు, చల్లా బాబి, బొక్క ఆదినారాయణ, చింతపల్లి సత్తిపండు, కట్టా రాజు, పడాల అమ్మి రాజు, తోట వెంకటేశ్వరరావు, నామాల సుబ్బారావు, చిన్నం సుబ్బలక్ష్మి, బొబ్బా రాంబాబు, డి విజయలక్ష్మి, అయినవిల్లి శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.ద

## ఘనంగా బాలకృష్ణమ నాయుడు జన్మదిన వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్**



తిరుపతి జిల్లా గూడూరు రెండో పట్టణంలోని నరసింగరావు పేట అంగన్వాడీ కేంద్రంలో తిరుపతి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు జన్మదిన వేడుకలను గూడూరు మండల బిజెపి అధ్యక్షులు కే.దయాకర్ ఆధ్వర్యంలో చిన్నారుల నడుమ ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ ని కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి చిన్నారులకు పలకలు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. అనంతరం బాలకృష్ణ నాయుడును అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు దయాకర్, పార్టీ నాయకులు శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీశ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి అర్బన్ మండల పట్టణ అధ్యక్షులు దయాకర్ మాట్లాడుతూ..పార్టీ బలోపేతానికి సూచనలు చేస్తూ మాకు ఆదర్శంగా ఉంటున్న బాలకృష్ణ నాయుడు జన్మదిన వేడుకలను అంగన్వాడీ కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు రవీంద్ర, బాలకృష్ణ గౌడ్, కోశాధికారి నిరంజన్, ఉపాధ్యక్షులు గుమ్మడి.శ్రీనివాస్ యాదవ్, నీలి.ధనంజయ, బల్లి ప్రభాకర్, జీవి.నాయుడు, మహిళా మోర్చా నాయకురాలు బాలమణి, ఎస్సీ మోర్చా నాయకులు మధుసూదన్, ఓబీసీ మూర్తి నాయకులు సురేష్, యువమోర్చా నాయకులు శివకుమార్, దాసరి వెంకటేశ్వర్లు, అన్నమయ్య జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కష్టమనాయుడు తదితరులు పాల్గొన్నారు...

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**మండల టిడిపి అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్**



**నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి**

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శనివారం నాగలాపురం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవలలు, నీతి కథలు, పురాణాలు, తెలుగు, తమిళ, ఇంగ్లీష్, హిందీ పుస్తకాలు, కాంపిటీటివ్ పుస్తకాలు, డిక్షనరీలు ప్రదర్శనలో ఉంచినట్లు గ్రంథాలయ అధికారి ప్రసాద్ తెలిపారు. బాల బాలికలు పుస్తక ప్రదర్శనలో పాల్గొని పుస్తక పఠనం చేశారు. మండల టిడిపి అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం గ్రంథాలయానికి వెళ్లి పుస్తక పఠనం అలవర్చుకోవాలని సూచించారు. టిడిపి నాయకులు శ్రీపల్లి కొండేశ్వరాలయ బోర్డు సభ్యులు నెల్సన్ మండేలా, పార్థిపన్, ఎండి కుమార్, జాన్సన్, డాక్టర్ శేషాద్రి, నాగరాజు, మధు యాదవ్, బిజెపి నాయకులు అయ్యప్ప, విజయన్ నాయకులు, పుస్తక ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ మోడల్ స్కూల్ లో బాలికల దినోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు**



తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలంలోని పెద్ద కనపర్తి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఎంపీపీ మోడల్ స్కూల్ లో బాలికల దినోత్సవంలో భాగంగా ముగిసిన ఆటల పోటీ విజేతలకు మహిళా మండలి అధ్యక్షురాలు రమాదేవి పిల్లలకు బహుమతులు అందజేశారు, ప్రతి విద్యార్థి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై అన్ని రంగాలలో ముందుండి ఉన్నత స్థాయి అందుకోవాలని ఆశించారు. గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి, మహిళా పోలీస్ లావణ్య, బాలికలు మహిళలు దేశ ఉన్నత స్థాయి పదవుల నుండి గ్రామ స్థాయి పదవుల వరకు అన్ని రంగాలలో ముందు ఉన్నారని బాలికలు వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులు చదవాలని అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం. స్కూల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగనవాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిర్సా ముండా 150వ జయంతి

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని "జన్ జాతీయ గౌరవ దివాస్" శనివారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. రత్న మాణిక్యం ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ముందుగా బిర్సా ముండా చిత్రపటానికి ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన ఉద్యమ నాయకుడు చిన్న వయస్సులోనే జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన బిర్సా ముండా సేవలను కొనియాడారు. గిరిజన సమస్యలను తన సమస్యలుగా భావించి వారిని చైతన్యపరచి బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎమ్.శేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో సమర శంఖం పూరించిన ఆదివాసీల ఆరాధ్య నాయకుడు బిర్సా ముండా చరిత్ర ప్రధాన ఘట్టమన్నారు. 25 సంవత్సరాలు నిండకముందే తన జీవితాన్ని గిరిజన ప్రజల కొరకు త్యాగం చేసిన మహనీయుడు, భగవాన్ బిర్సా ముండా అన్నారు. ఈ కార్యక్రమంలో చరిత్ర విభాగాధిపతి, బి.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. సాయికుమార్, డాక్టర్ వై. పద్మ, జి. వెంకటరావు, ఆర్.మౌనిక, ఎన్.ఆనంద్, కేఎల్.ప్రసన్నకుమారి, కె. కీర్తి, కిరణ్మయి, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేతులు పరిశుభ్రతతో వ్యాధులు దూరం



**పరిసరాల పరిశుభ్రత పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలి.**

**ఊబలంకలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

**ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.**

రావులపాలెం – చేతుల పరిశుభ్రత పట్ల అందరూ అవగాహన పెంచుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఊబలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులకు పరిసరాలు, చేతుల పరిశుభ్రత పట్ల ఏఎన్ఎమ్ లతో కలిసి అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి, నీరు, పరిసరాలు ఆరోగ్యానికి అండగా నిలుస్తాయని, వ్యాధులు రాకుండా కాపాడుతాయని తెలిపారు. విద్యార్థులందరూ పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. అలాగే పిల్లలతో స్కూల్ లో పెడతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం గురించి తెలుసుకుని ముచ్చటించారు, అనంతరం పిల్లలతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు

## బిర్సా ముండా స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పని చేయాలి

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



మండలంలోనీ రేకపల్లి కస్తూర్బా గాంధీ గురుకులంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో బిర్సా ముండా150వ జయంతినీ శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బిర్సా ముండా చిత్రపటానికి గిరిజన సంఘం అధ్యక్షులు కారం. సుందరయ్య మండల కార్యదర్శి పూనం. ప్రదీప్ కుమార్, ఎంపీపీ కారం లక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన ఉద్యమ నాయకుడు చిన్న వయస్సులోనే జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన బిర్సా ముండా సేవలను కొనియాడారు. గిరిజన సమస్యలను తన సమస్యలుగా భావించి వారిని చైతన్య పరచి బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో సమర శంఖం పూరించిన ఆదివాసీల ఆరాధ్య నాయకుడు బిర్సా ముండా చరిత్ర ప్రధాన ఘట్టమన్నారు. 25 సంవత్సరాలు నిండకముందే తన జీవితాన్ని గిరిజన ప్రజల కొరకు త్యాగం చేసిన మహనీయుడు, భగవాన్ బిర్సా ముండా స్ఫూర్తితో పనిచేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కారం సత్తిబాబు, పూసం. సత్తిబాబు, పండ వెంకటేశ్వర్లు గొర్రె రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైన గిరిజన బాలిక

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**




మండల పరిధిలోని సోములగూడెం గ్రామంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని మడకం సురేఖ, జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు మడకం భద్రమ్మ మరియు పూరి శివ కుమార్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ నెల 4,5,6 తేదీలలో జిల్లా పరిషత్ పాఠశాల నున్న, విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్–14 33 కేజీల విభాగా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సంపాదించుకుందని అన్నారు. జనవరి మొదటి వారంలో ఢీల్లీ లో జరగనున్న జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైన సురేఖ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత మరియు పాఠశాల సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికను తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, మిత్రులు ఆమెను అభినందించారు.

## ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ చిన్నారులు కార్తీకమాస వన విహారయాత్ర

**ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు**



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు ఆదేశాలతో ప్రీ ప్రైమరీ చిన్నారులు సుమారు 80 మంది మండలంలోని ఆంధ్ర అరుణాచలం రాచపల్లి అరుణాచలేశ్వర స్వామి వారి ఆలయం సందర్శించి ఉసిరి చెట్టు నీడలో భోజనాలు చేసి శ్రీ రమణ మహర్షి వారి ఆలయం శ్రీ అపీత కుచంబ సమేత అరుణాచలేశ్వర స్వామి వారి ఆలయాలు సందర్శించి భజనలు పాటలతో శనివారం ఆనందించారు.శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు మాట్లాడుతూ వనము అన్నము పరం బ్రహ్మ స్వరూపాలని వనభోజనాలు మనుష్యులను మానసిక ఒత్తిడులు నుంచి దూరంగా ఉంచుతాయని బంధు మిత్రులతో ఆత్మీయ సంబంధాలు పెంచుతాయని ఉసిరి చెట్టు మారేడు చెట్టు రెండు ఉన్న చోట వనభోజనాలు చేస్తే మరి మంచిది అని పుణ్యప్రదం అన్నారు. అంతే కాక మంచి ఆరోగ్యమని ఆశ్రమ నిర్వాహకులు శ్రీ రమణానంద స్వామి వారికి చిన్నారుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగేశ్వరరావు ఉపాధ్యాయినీ లు నాగజ్యోతి సుజాత వరలక్ష్మి ఆశారాణి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.